# దైవికమైన వివాహం

*Dr. Vance Hardisty*

డాక్టర్. వాన్స్ హర్డిష్టి

*These notes are copyrighted and may not be reproduced or distributed without permission by the author. If you wish to copy and/or distribute these notes, please contact us at info@vancehardisty.com for permission.*

# సెషన్ 1 - వివాహం ఎందుకు?

## ఇది ఒక అంతర్జాతీయ అవసరత

నేను ఎక్కడికి వెళ్ళినను దైవికమైన వివాహం గురించి మాట్లాడమని నన్ను అడుగుతారు. ఏది ఏమైనా ప్రపంచంలో చాలామంది పాస్టర్లు చెప్తూ ఉంటారు, ఈనాడు సంఘంలో దైవికమైన వివాహమనేది చాలా గొప్ప అవసరతగా కనబడుతుంది. కొంతమంది స్త్రీలు లేక పురుషులు ఒక మంచి ఉదాహరణగా దీనికి కనబడుతున్నారు. పాస్టర్ చర్చికి హాజరయ్యే వారికి, వారి వివాహాలు కష్టపడటం గురించే కాదు గాని, వారికి అందించే బోధ కూడా స్పష్టమైనదిగా ఉండాలి.

ఈ విషయం గురించి బోధించే వారు ప్రపంచంలో ఇంకా ఎవరైనా ఉన్నారా? ఉన్నారు అని నాకు తెలుసు. అయితే వారు బైబిల్ లో ఉన్న సత్యములను, నేను బోధించిన విధంగా బోధించరు. నా కుటుంబంలో లాగా వారి కుటుంబాల్లో విజయం అనేది ఉండదు.

## మీ వివాహ జీవితం ఎలా ఉంది?

నేను అడుగుతాను కానీ మీ చేతులు పైకి చూపించవద్దు.

- మీలో ఎంతమంది మీకు మంచి వివాహము కలిగి ఉన్నారని చెప్పగలరు?
- మీలో ఎంతమంది నా వివాహము దేవునిని గౌరవించేదిగా మరియు ఇతరులకు ఆదర్శంగా ఉందని చెప్పగలరు?
- మీ జీవిత భాగస్వామి మీతో అంగీకరిస్తున్నారా?
- పురుషులరా, మీ భార్యలను క్రీస్తు సంఘమును ప్రేమించినట్లుగా మీరు వారిని ప్రేమిస్తున్నరా? దైవ సేవకులు అని చెప్తున్నారా?
- పురుషులరా, ఏ స్త్రీ కైనా మీలాంటి భర్త ఉంటే చాలు అని మీ భార్యలు మీ గురించి చెప్తున్నారా?
- స్త్రీలరా, మీ భర్తలు మీరు దేవుని ప్రేమించే మరియు గౌరవించే భార్యలు అని మీ గురించి చెప్తున్నారా?


©2020 Dr. Vance Hardisty

- స్త్రీలరా, మీ గురించి ఇతర స్త్రీలు నేర్చుకో గలిగిన విధముగా నీవు ఉన్నావు అని మీ భర్తలు చెప్తున్నారా?

## వివాహము లో దేవుని ఉద్దేశం

దేవుడు మీ జీవితం ద్వారా మరియు మీ వివాహము ద్వారా రక్షకుని యొక్క ప్రేమను ప్రసరింప చేయాలని కోరుకుంటున్నాడు. ఎప్పుడైతే అది జరుగుతుందో, అప్పుడు ప్రజలు ఆత్మీయముగా మీరు చెప్పే దానికి మరియు మీరు జీవించే దానిని మాదిరిగా తీసుకుంటారు. ప్రజలు మీరు బోధించే దానిలో సత్యం ఉందని గ్రహిస్తారు. ఎందుకంటే మీరు చెప్పినట్టుగా జీవిస్తున్నారు కాబట్టి, ఈ మీ నిష్కపటమైన జీవిత శైలి, దేవుని గురించి మీరు చెప్పేదాన్ని వినడానికి వారిని మీ దగ్గరికి నడిపిస్తుంది. ఎందుకంటే మీరు ఏలా జీవిస్తే వారు కూడా అలానే జీవిస్తారు.

ఒకవేళ మీరు ఆత్మఫలమై ఉన్న ప్రేమ, సంతోషము, సమాధానము, మంచితనము, గురించి చెపుతారు గాని, మీ వివాహము మీరు చెప్పినట్లుగా లేకపోతే , ప్రజలు మిమ్ములను తక్కువగా చూస్తారు. మీ వివాహము మాదిరికరంగా ఉండదు. ఎందుకంటే మీరు అలా జీవించకపోతే వారు కూడా అలా జీవించరు కాబట్టి.

ఎప్పుడైతే మీ వివాహము, సంతోషమును ప్రసరిస్తూ ఉంటుందో అప్పుడు మీరు చెప్పినట్టుగా జీవిస్తున్నారని మీరు ఏం చెప్పినా వినవచ్చు అని పూర్తిగా అర్థం అవుతుంది. ఇందును బట్టి యాకోబు 3 :1 "మీరు లెక్క చెప్పవలసిన వారై యున్నారు గనుక మీలో అనేకులు బోధకులు కాకుడి".

- పెద్దవారైనా స్త్రీలు, యవ్వనస్తులు అయిన స్త్రీలకు బోధించాలి.
- పెద్దవారు అయిన పురుషులు, యవ్వనస్తులు అయిన వారికి బోధించాలి ఇది సత్యము.
- భార్యలారా - మీ భర్తలను, దేవుడు మార్చుతాడని విశ్వాసంతో ముందడుగు వేయండి.
- యవ్వనస్తులు అయిన స్త్రీలారా జాగ్రత్తగా వినండి. ఇటువంటి దైవభక్తిగల పురుషుడు కావాలని కోరుకోండి. నేను నా కుమార్తెలకు అదే బోధిస్తున్నాను.

## ప్రభావితం చేయడానికి దేవుని పద్ధతి

దేవుడు దీన్ని స్థిరపరచడానికి 3 విధములుగా దీనిని లోకంలోనికి తీసుకొచ్చాడు. అది ఈ విధంగా తీతూ 1:6 " ఎవడైనను నిందారహితుడును, ఏకపత్నీపురుషుడును, దుర్వ్యాపారవిషయము నేరము మోపబడనివారై అవిధేయులు కాక విశ్వాసులైన పిల్లలుగలవాడునై యున్నయెడల అట్టివానిని పెద్దగా నియమింపవచ్చును" లో పొందుపరచబడింది.

- మొదటిది #1 – వ్యక్తిగత జీవితం
- రెండవది#2 – వైవాహిక జీవితం
- మూడవది#3 – పిల్లలు


©2020 Dr. Vance Hardisty

పాస్టర్ గా, నీ స్థానము మంచిని, చెడుని ప్రభావితం చేయగలిగేదిగా ఉంటుంది. అది మీ వ్యక్తిగత జీవితము, వైవాహిక జీవితము మరియు పిల్లల ద్వారా జరుగుతుంది. ఈ విధంగ మంచి, శక్తివంతమైన ప్రభావాన్ని కలిగిస్తుంది. ఇక్కడ చూపించబడిన వాక్య భాగంలో, పెద్దల యొక్క పిల్లలు క్రీస్తుని అనుసరించాలని చెప్పలేదు అని గ్రహించాలి. మనము మార్గమును చూపించగలము గాని దానిని నమ్మాలి అని ఎవరిని బలవంతము చేయలేము. ఎందుకంటే ఈ విషయంలో ఎవరి ఇష్టం వారిది, కానీ క్రీస్తును అనుసరించి నడుచుచున్న మన జీవితాలు మన పిల్లలకు సరైన ఉదాహరణగా చూపిస్తూ వారిని పెంచగలము. ఆ తర్వాత అది వారి జీవితంలో పరిశుద్ధాత్మ దేవుడు పని చేయులాగా చేసుకోవడం వారి బాధ్యత. ఈ విషయం గురించి రానున్న సదస్సులో దైవ సంబంధమైన పిల్లలను పెంచడం ఎలాగా అని నేను బోధిస్తాను.

ఇదే కచ్చితంగా మన పాస్టర్ తర్ఫీదు సదస్సులో ఈ మూడు విషయాలు ముఖ్యమైనవిగా ఉంటాయి. ఇది మీ యొక్క వ్యక్తిగత జీవితంలో మరియు వైవాహిక జీవితములో అవసరమైనదియు మరియు దేవుడు కోరుకునేదిగా ఉంటుంది. ఎప్పుడైతే మనం తర్ఫీదు పొందుతామో అది దేవుని గురించిన బైబిలు పట్టణము, ఆచారాలు, నాయకత్వాలు, సువార్తీకరణ, లేక ఏదో నేను నేర్చుకున్న 100 విషయాల గురించి కాదు గాని, మనము ఎక్కడైతే దేవుడు మొదలు పెట్టాడో అక్కడ నుండి మొదలు పెడదాము - మీ వ్యక్తిగత జీవితము - మీ వైవాహిక జీవితము- మీ కుటుంబ జీవితము.

## ఈ మూడు విషయాల మీద దేవుడు కేంద్రీకృతం చేయడానికి కారణాలు.

1. **దేవునితో నీ వ్యక్తిగత సంబంధం.**

ఈ మూడు విధానాలు నీ సంబంధం, దేవునితో ప్రభావితం చేస్తుంది. మొదటి పేతురు 3 :7 “పురుషులారా, జీవమను కృపావరములో మీ భార్యలు మీతో పాలివారైయున్నారని ఎరిగి, ఎక్కువ బలహీనమైన ఘటమని భార్యను సన్మానించి, మీ ప్రార్థనలకు అభ్యంతరము కాకుండునట్లు, జ్ఞానము చొప్పున వారితో కాపురము చేయుడి”. ఇంతగా దేవుడు ఒక వివాహ జీవితానికి విలువ ఇస్తున్నాడు. నీకు నీ భాగస్వామికి మధ్య సరియైన సంబంధము లేకపోతే మీ ప్రార్థనలు అభ్యంతరపరచబడతాయి.

2. **మీ పరిచర్య.**

1 పేతురు 3:15-16 “నిర్మలమైన మనస్సాక్షి కలిగినవారై, మీలో ఉన్న నిరీక్షణనుగూర్చి మిమ్మును హేతువు అడుగు ప్రతివానికిని సాత్వికముతోను భయముతోను సమాధానము చెప్పుటకు ఎల్లప్పుడు సిద్ధముగా ఉండి, మీ హృదయములయందు క్రీస్తును ప్రభువుగా ప్రతిష్ఠించుడి; అప్పుడు మీరు దేనివిషయమై దుర్మార్గులని దూషింపబడుదురో దాని విషయమై క్రీస్తునందున్న మీ సత్ప్రవర్తన మీద అపనిందవేయువారు సిగ్గుపడుదురు.” ఎందుకంటే మన జీవితాలు నిందా రహితముగా ఇతరులకు మాదిరి కరముగా ఉండాలి. అప్పుడే మనము మాట్లాడిన సత్యము సంఘమునకు వెలుపల ఉన్నవారికి చేరుతుంది. అప్పుడు వారు మనలని ఇక, తక్కువ


©2020 Dr. Vance Hardisty

అంచనా వేసే అవకాశం ఉండదు. మనకు నిలకడయైన జీవితము లేకపోతే ప్రజలు మీ తప్పులను గుర్తిస్తారు మరియు మీరు చెప్పేది వినరు.

3. ***మీ వారసులు***.

ఆది 22 :18 "మరియు నీవు నా మాట వినినందున భూలోకంలోని జనములను నీ సంతానము వలన ఆశీర్వదింపబడును" . ఈ విధమైన నీతి యుక్తమైన జీవితము దేవుని ద్వారా ఆదిలోనే స్థిర పరచబడింది. మనము దేవునికి లోబడినప్పుడు, మనము ఆశీర్వదించబడటమే కాదు గాని మన చుట్టూ ఉన్నటువంటి దేశాలన్నీ కూడా ఆశీర్వదించబడతాయి. సామెతలు 22: 6 " బాలుడు నడవ వలసిన త్రోవను వానికి నేర్పుము వాడు పెద్దవాడైనప్పుడు దానినుండి తొలగిపోడు". అది ఎక్కడ ప్రారంభించాలి అంటే మీ పిల్లలతోనే. వారు, మీరు ఏది బోధిస్తారో ఆ విధంగా జీవిస్తారు. వారికి బోధించి, మీరు మాదిరి చూపించండి. ఇక్కడ ఈ సూత్రము స్పష్టంగా ఉన్నది. ఎలా మీరు జీవిస్తారో మీ పిల్లలు కూడా అలాగే జీవిస్తారు. వారు ఎలా జీవిస్తారో వారి పిల్లలు కూడా అలాగే జీవిస్తారు. మీ పరిచర్య ఎక్కడ ఉందో, ఈ క్రింది చిత్రంలో చుడండి.




## శత్రువు యొక్క ఉద్దేశం

దేవుని వాక్యము సత్యమై ఉన్నది అని మనకు తెలుసు, దేవుడు రూపు దిద్దిన దానిని చెడగొట్టడంలో సాతాను యొక్క ఉద్దేశం ఏమిటి? 1 పేతురు 5:8 "నిబ్బరమైన బుద్ధి గలవారై మెలకువగా ఉండుడి. మీ విరోధి అయిన అపవాది గర్జించు సింహమువలె ఎవరిని మ్రింగుదునా అని వెదకుతూ తిరుగుతున్నాడు". మ్రింగుదునా అనే మాటకు అర్థం నాశనం చేయడం అని కాదు గాని, క్రిందకు త్రోక్కివేయడం అని అర్థాన్ని ఇస్తుంది. ఆ విధంగా చేయడం వల్ల మీరు వాడి ప్రణాళికలో భాగమై పోతారు. ఇది వాడి యొక్క ఉద్దేశము. వాడు దేవునిని ఓడించ లేడని వాడికి తెలుసు. మరియు మీ రక్షణను కూడా మీ నుండి తీసివేయ లేడు అని కూడా తెలుసు. అయితే వాడు మ్రింగకలిగింది ఒక్కటే, అది మీ పరిచర్య మరియు ప్రపంచం లో మీకు ఉన్న సమర్ధత మాత్రమే.

వాడు ఏదేను తోటలో సర్పము వలె, వాడి ఉద్దేశ్యములను నెరవేర్చగలడు. సర్పము "చాలా యుక్తి గలది" ఆదికాండము 3:1 , ఇతర జంతువుల కంటే వివేకముకలిగినది అని గుర్తుపెట్టుకోవాలి. వాడు ఎంత యుక్తి కలిగిన వాడు అంటే ఆదాము హవ్వలను సహితము మోసం చేశాడు. ఇక్కడ చూసినట్టయితే సాతాను వారిని చంపలేదు లేక నాశనం చేయలేదు గాని, అలాగే మీ జీవితంలో కూడా మిమ్ములను చంపాలని నాశనం

 ©2020 Dr. Vance Hardisty

చేయాలని లేక  మీరు ఉన్న స్థానం నుండి తప్పించాలని మత్రమేనా. కాదు కాదు, అంతకంటే ఎక్కువ అయినటువంటి వినాశనము చేయాలని వాడి ఉద్దేశము. ఎలా అంటే దేవుని రాజ్యములో మిమ్ములను ఫలింపు లేని వారిగా, నీ ఎదుగుదలకు అడ్డుకట్ట వేస్తూ మిమ్ములను చెడగొట్టాలని చూస్తున్నాడు. ఈ విధంగా మీరు వాడి ఉద్దేశ్యములో బాగమైపోతారు దేవునికి మరియు దూరమైపోతారు.

## క్రింది గీత

ఒకవేళ మీరు దేవునితో సరిగా నడుస్తూ ఉంటే, మీ వివాహ జీవితము ఆనందదాయకంగా మరియు మీ పిల్లలు నడువవలసిన విధానములో నడుస్తూ ఉంటూఉంటే మంచిది. ఇంకా ముందుకి ఆ విధంగా పరిచర్య లో కొనసాగండి. ఒకవేళ మూడింటిలో ఒకటి లేదా మరి ఎక్కువ విధానాల్లో మీరు సరిగా లేకపోతే మీరు సాతాను యొక్క యుక్తిగల పన్నాగములో, మీ వ్యక్తిగత, వివాహ మరియు కుటుంబ జీవితంలో ముందుకి కొనసాగలేని విధంగా మీ పరిచర్యని త్రోసివేసే విధానంలో బందించబడతారు, అయితే క్రీస్తు నామానికి అవమానము తెచ్చే విధముగా ఇది ఉంది.

బయిట ఉన్న చాలా మందికి వారి వివాహపు స్థితి మరియు పిల్లలను దైవికముగా పెంచే విధానము వారికి తెలియదు, మరియు కచ్చితంగా వారి యొక్క వ్యక్తిగత జీవితం కూడా దేవునితో ఎలా నడవాలో వారికి తెలియదు.  అయితే దీనిని నమ్మొద్దు! అప్పుడే పెళ్లి అయినటువంటి ఇద్దరు యవ్వనస్తులను మీలో ఎంతమంది చూశారు? వారు ప్రేమగా ఉన్నారని మీరు చెప్పగలరా? అవును. వారు ప్రేమలో ఉన్నట్లు చెప్పాలా? చెప్పనవసరం లేదు గాని వారు, వారి యొక్క ప్రేమను వారి మాటల ద్వారా, స్వరము ద్వారా, వాళ్లిద్దరి మధ్యలో ఉండే చూపుల ద్వారా, శారీరక కదలికల ద్వారా, మనకు తెలుస్తూ ఉంటుంది. వారు వారి మాటల్లో చెప్పకుండానే మనకు వారి గురించి మొత్తం అర్థమైపోతుంది.

ఇలాగే దేవునితో మీ యొక్క వ్యక్తిగత సంబంధం, మీ భాగస్వామితో మరియు మీ పిల్లలతో కూడా ఉంటుంది. ఒకవేళ మీరు ప్రేమలో ఉంటే ఆ విధంగానే మీరు నడుస్తూ ఉంటారు. ఒకవేళ మీకు కోపం గానీ, గొడవ గాని ఉంటే మీరు ఇంకో విధంగా ఉంటారు. కొంత సమయము వరకు మాత్రమే మీరు నటించగలరు కానీ, గట్టి నమ్మకాన్ని కలిగించలేరు. ఎందుకంటే ఇది మీ అసంకల్పిత సంకేతాలను మార్చటం అసాధ్యం కాబట్టి. ఈ విధంగా మనుషులు వారి జీవితాలను చదువుతూ ఉంటారు ఎందుకంటే వారికి తెలుసు వారి ఇంట్లో ఏమి జరుగుతుందో. వారి మాటలను బట్టి మనం అది  చెప్పగలము. ఒకవేళ వారి మాటలు గానీ సువార్త సంబంధితమైన, ప్రేమ, సంతోషము, సమాధానము, అని మీరు బోధించే వాటితో సరితూగుతు ఉంటే ప్రజలు వింటారు. ఇది చాలా సులభం కూడా.


ఇందు నిమిత్తమే పెద్దలు మరియు నాయకులు దేవునితో వారి యొక్క నడవడిక, వారి వివాహ జీవితము మరియ పిల్లలను పెంచే విధానం వాక్య ప్రకారంగా ఉండాలని దేవుడు చెప్తున్నాడు.


©2020 Dr. Vance Hardisty


## నా కుటుంబ వారసత్వం.

అయితే ఇవన్నీ నేను ఎక్కడ నేర్చుకున్నాను? ఈ విషయం మీద నేను ఎందుకు బోధించాలి? నా తల్లిదండ్రులను మీకు పరిచయం చేయాలనుకుంటున్నాను!

### నా తల్లి మరియు నా తండ్రి










నా తల్లి చనిపోకముందు మా తల్లిదండ్రులకు 57 సంవత్సరముల వైవాహిక జీవితం ఉన్నది. వారి యొక్క ప్రేమ అందరికి ఆదర్శ ప్రాయంగా ఉండేది. వారికి కూడ సమస్యలు ఉండేవి అయిన కానీ, నా తండ్రి నా తల్లిని ఒక రాణి లాగా ప్రేమించేవాడు మరియు నా తల్లి కూడా నా తండ్రిని ఎంతో గౌరవించేది.


నా తల్లి వ్రాసిన పుస్తకాలు అన్నీ కూడా తన తోటి స్త్రీలు, వారి వైవాహిక జీవితంలో జరిగిన విషయాలు గురించి వ్రాయబడ్డాయి. ఎపుడైతే నా తండ్రి ఆమెను అంతగా ప్రేమించాడో అది ఇతర స్త్రీల జీవితాలతో సరిపోల్చి చూసినప్పుడు ఆమె ఎంతగా ప్రేమించబడిందో ఆ అనుభవంతో, కన్నీళ్ళతో "ఎప్పటికీ నా ప్రేమ- ప్రతి పురుషుడు తన భార్య గురించి ఏమి తెలుసు కోవాలి" అనే పుస్తకము వ్రాసింది. ఈ పుస్తకము అంతర్జాతీయంగా బాగా 10 లక్షల కాపీలు దాకా ఎనిమిది భాషలలో అమ్ముడుపోయింది. ఆమె ఆ విధంగా వివాహము గురించిన పుస్తకాలు ఎన్నో రాస్తూ ఉంది. నా తల్లి మరియు నా తండ్రి ఈ వివాహం గురించి అమెరికా దేశం అంతటా రేడియో, టీవీలలో ట్రైనింగ్ ఇస్తూ బోధిస్తూ ఉండేవారు.


©2020 Dr. Vance Hardisty

## నా వివాహము






నాకు వివాహం అయి 35 సంవత్సరాలు అయింది. నా తండ్రి నా తల్లిని చూసినట్లుగా నేను నా భార్యని చూడటం సహజము. అయితే నేను అన్ని సమయాల్లో అలా చేశానా? లేదు లేదు ఎప్పటికీ అలా చేయలేదు. మా వివాహంలో కూడా చాలా గొడవలు కుటుంబ కలహాలలో నుంచి ఒకరినొకరు అర్థం చేసుకోవడానికి ప్రేమించు కోవడానికి ఎన్నో సంవత్సరాలు, నెలలు, రోజులు పట్టింది.

ఆ విధంగా ఈ సదస్సు చేయడానికి కారణమైంది. నా తల్లిదండ్రుల వివాహ జీవితం 57, నా వివాహ జీవితం 35 సంవత్సరాలు కలిపి 92 సంవత్సరాల విజయవంతమైన వైవాహిక జీవితంలో నుండి చాలా ముఖ్యమైన విషయాలు సేకరించి ఎలా దైవిక, సంతోషకరమైన, ప్రేమ కలిగిన వైవాహిక జీవితము ఉండాలో అలాగే కోరుకున్నాను.

## ఇదంతా ఎక్కడ మొదలవుతుంది

నేను ఈ సదస్సు నా అనుభవం నుండి మొదలు పెట్టలేదు కానీ నేను వైవాహిక జీవితము గురించి బోధిస్తూ ఉన్నప్పుడు నా తల్లిదండ్రుల వైవాహిక జీవితము నా వైవాహిక జీవితం వాక్య ప్రకారంగా ఉంది కాబట్టి ప్రారంభించాను. ఇది అమెరికా దేశంలోదో, ఆఫ్రికా దేశంలోదో, ఇండియా దేశంలోదో, ఆసియా దేశాలలోదో లేక ఏ ఇతర సంప్రదాయాల సత్యమో కాదు గాని ప్రతి దానికి వాక్యమే మనకు పునాది. మాదిరికరమైన, అద్భుతమైన, ప్రేమకలిగిన, అశా జనకమైన వైవాహిక జీవితము కలిగియుండుటకు దేవుని వాక్యము మనకు దేవుడు ఇచ్చి ఉన్నాడు. ఈ సదస్సులో చెప్పబడే సత్యాలు మీ సంప్రదాయాలకు సరితూగితే మంచిది, అది దేవుని వాక్యానుసారమై యున్నది. ఒకవేళ సరితూగ లేక పోతే అది సరియైనది కాదు. కాబట్టి ప్రతి విషయానికి, మన చుట్టూ ఉండేటువంటి ప్రపంచానికి లేక దేవుని సలహాలను అనుసరించడానికి లేక అనుసరించకపోవడానికి నీకు స్వేచ్ఛ ఇవ్వబడింది.

మీ వైవాహిక జీవితము మంచిగా ఉండడానికి లేక చెడ్డ గా మారడానికి నీవు వాక్యాన్ని అన్వయించుకునే విధానమును బట్టి ఉంటుంది. ఎప్పుడైనా నువ్వు ఇతరులతో మాట్లాడిన, బోధించిన, పంచుకున్న, అది కేవలము దేవుని యొక్క వాక్యానుసారమై ఉండాలి. దేవుని యొక్క వాక్యము మనకు

 ©2020 Dr. Vance Hardisty

ముఖ్యమైన సూచిక. మనం దీనిని గురించి తెలుసుకుంటూ ఉంటున్నప్పుడు ఈ రాత్రి నీవు ఇంటికి వెళ్లి, నీ వివాహ జీవితం ఎప్పటికీ స్థిరమైనదిగా ఉండటం కోసం ఆచరణాత్మకంగా ఏం చేయాలో వాటిని నేర్చుకుంటావు.

## పునాది

గలతీ 2:20 "నేను క్రీస్తుతో కూడా సిలువ వేయబడిఉన్నాను; ఇకను జీవించు వాడను నేను కాను, క్రీస్తే నాయందు జీవించుచులన్నాడు. నేనిప్పుడు శరీరమందు జీవించుచన్నా జీవితము నన్ను ప్రేమించి, నా కొరకు తన్ను తాను అప్పగించుకొన్న దేవుని కుమారుని యెడల విశ్వాసం వలన జీవించుచున్నాను".

మనము ఎవరమైనను గాని వ్యక్తిగతంగా చనిపోయి క్రీస్తులో జీవించుచున్నాము. క్రీస్తే మనలో జీవించాలి. ఈ లోకంలో మన పిలుపు పాస్టర్ గా, బోధకుడిగా, టీచర్ గా, లేక తండ్రిగా, తల్లిగా, అత్తగా, భార్యగా కాదు కానీ క్రీస్తును మనలో లోకానికి చూపించడమే దేవుని పిలుపైయున్నది. ఈ స్థితిగతులన్నియు కేవలము క్రీస్తును మనలో చూపిస్తూ లోకంలో బ్రతకడానికి మాత్రమే. మరలా ఇంకొకసారి చెప్తున్నాను బ్రతుకుతున్నది నీవు కాదు క్రీస్తే నీలో బ్రతుకుతున్నాడు.

"భార్యగా భర్తగా బాధ్యతను పోషించవలసి వచ్చినప్పుడు ఈ లోక సంబంధమైన భాగస్వాములుగానే వ్యవహరిస్తాము. కాబట్టి దేవుని సంతోష పెట్టలేము. మన వివాహ జీవితాలు క్రీస్తుతో మన యొక్క సంబంధాన్ని చూపించేటు వంటిదిగా ఉండాలి : జీవిత భాగస్వాములుగా మన యొక్క సంబంధము భూమి మీద ఎంత ముఖ్యమో అలాగే క్రైస్తవులమైన మన సంబంధము దేవునితో కూడా ప్రతిబింబిస్తుంది"(దైవ విధానములో వివాహము- స్కాట్ ల పైర్).

భర్త భార్యను ప్రేమించవలసింది మరియు పోషించవలసింది, ఆమె సరి అయిన స్త్రీ అని కాదు, ఎందుకంటే ఆమె తన భర్తని తాను కోరుకున్న విధంగా చూస్తుంది అని కాదు కానీ, అతను క్రీస్తును ప్రేమిస్తున్నాడు కాబట్టి. అలాగే భార్య తన భర్తకు లోబడి ఉంటుంది అంటే అద్భుతమైన ఆత్మీయ నాయకుడు అని కాదు గాని లేక ఆమె కోరుకున్న విధంగా అతను ఆమెను ప్రేమిస్తాడు అని కాదు గాని ఆమె క్రీస్తుకు లోబడవలెను కాబట్టి. భార్య భర్తల యొక్క సమర్పణ, ఒకరికి ఒకరు ఎంతగా లోబడుతున్నారో అనే దానికి పరీక్ష కాదు గాని వారు దేవునికి ఎంతగా లోబడుతున్నారు అనేదానికే పరీక్ష.

వివాహ సమస్యలు అనేవి క్రీస్తులో మన సంబంధానికి గుర్తుగా సూచించబడుతున్నాయి. రక్షకుని ఎంత దగ్గరగా మనమూ అనుసరిస్తామో, ఎంత సమయము వాక్యములో గడుపుతామో మరియు ఎంతగా పరిశుద్ధాత్మ యొక్క స్వరము వింటామో అంతగా క్రీస్తు మనకు దగ్గర అవుతాడు. అలాగే మనము కూడా మన భాగస్వాముల విషయంలో చేయాలి. ఇదియే పునాది.

 ©2020 Dr. Vance Hardisty

## దేవుని వాగ్దానములు

మన వివాహ జీవితాలకు అవసరమైన శక్తివంతమైన దేవుని వాగ్దానములు మనకు పునాది సూత్రముగా దేవుడు మన కొరకు పెట్టాడు.

**సూత్రము: దైవ సంబంధమైన భార్యగా భర్తగా ఉండుటకు దేవుడు మిమ్ముంలను అభివృద్ధి పరిచాడు మరియు శక్తితో నింపాడు.**

హెబ్రీ 13:20-21 "గొర్రెల గొప్ప కాపరి అయిన యేసు అను మన ప్రభువును నిత్యమైన నిబంధన సంబంధమగు రక్తమును బట్టి మృతులలోనుండి లేపిన సమాధానకర్తయగు దేవుడు, యేసుక్రీస్తు ద్వారా తన దృష్టికి అనుకూలమైన దానిని మనలో జరిగించుచు , ప్రతి మంచి విషయంలోనూ తన చిత్త ప్రకారము చేయుటకు మిమ్మును సిద్ధపరచును గాక. యేసుక్రీస్తుకు యుగయుగములకు మహిమ కలుగును గాక ఆమెన్."

జీవిత భాగస్వాములుగా వ్యవహరించేటప్పుడు మనకు ఎదురయ్యే కోపతాపాలు కష్టనష్టాలు మధ్య, మనం అనుకుంటాము ఇంకెప్పటికీ సరిగ్గా బ్రతకలేమని. కానీ దేవుడు వాగ్దానం చేశాడు, మన వివాహాలను ఉత్తమమైన వాటిగా చేసుకోవడానికి దైవికమైన స్త్రీలుగా పురుషులుగా ఎలా మనలను మనము మలచుకోవాలో దేవుడు మనకు తన వాక్యములో సూచించాడు.

**సూత్రం : మీ ఇద్దరి విషయాలలో మీ వెనుక ఉండి దేవుడు పని చేస్తూ ఉంటాడు అని వాగ్దానం చేస్తున్నాడు.**

ఫిలిప్పి 2:13 "ఎందుకనగా మీరు ఇచ్ఛయించుటకును కార్యసిద్ధి కలుగ జేసుకొనుటకును. తన దయా సంకల్పము నెరవేరుటకై నీలో కార్యసిద్ధి కలుగజేయువాడు దేవుడే"

ఎప్పుడైతే పరిస్థితులన్నీ నిదానించబడతాయో మరియు ఎందులోనూ అభివృద్ధికరంగా ఉండదో, అప్పుడు దేవుడు మీ యెడల వాటిని మార్చడానికి పని చేస్తాడు అని గుర్తుపెట్టుకోవాలి.


©2020 Dr. Vance Hardisty

**సూత్రం: మీ జీవిత భాగస్వాములలో లోతైన ఉన్నతమైన వారసత్వ లక్షణాలు ఉంటాయి.**

ఎఫేసి 1:19-20 " మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క దేవుడైన మహిమ స్వరూపియగు తండ్రి, తన్ను తెలుసుకొనుట యందు మీకు జ్ఞానమును ప్రత్యక్షతయును గల మనస్సు అనుగ్రహించు నట్లు, నేను నా ప్రార్థనల యందు మిమ్మును గూర్చి విజ్ఞాపన చేయుచున్నాను. ఆయన ఆ బలాతిశయము క్రీస్తును మృతులలోనుండి లేపి, సమస్తమైన ఆధిపత్యము కంటెను అధికారము కంటెను శక్తి కంటెను ప్రభుత్వం కంటెను,ఈ యుగమునందు మాత్రమే.

మనకు ఎవరి దగ్గర నుంచో గొప్ప సంపద వచ్చినట్లు అప్పుడప్పుడు కలలు కంటూ ఉంటాము. నిజముగా అలా ఎవరైనా ఇస్తే తీసుకొండి గాని మీరు వివాహము చేసుకున్న వ్యక్తి లోనే గొప్ప ధనము ఉందని, విస్తారమైన నిధి ఉన్నదని, దేవుడు వాటిని మనకొరకు దాచి ఉంచారు అని పైన వాక్యంలో దేవుడు మనకు చూపించాడు. మనము గాని మన జీవిత భాగస్వామి యొక్క తలాంతులను మరియు వరములను, విస్తారమైన నిధి లాగా మన జీవితంలో చూపించగలిగితే మన వైవాహిక జీవితంలో మార్పు చోటు చేసుకుంటుంది.

**సూత్రము: ఏది విత్తుతావో దాన్నే కోస్తావు.**

> *2* కొరింది *9:6* "కొంచేముగా విత్తువాడు కొంచెముగా పంట కోయును, సమృద్ధిగా విత్తువాడు సమృద్ధిగా పంటకోయును అని ఈ విషయమై చెప్పవచ్చును.

చాలామంది ఈ వాక్య భాగాన్ని ధనం విషయంలో అన్వయించుకుంటారు, కానీ ఇది అన్ని విషయాలకు వర్తిస్తుంది. ముఖ్యముగా సంబంధాల విషయంలో బాగా వర్తిస్తుంది. ఒకవేళ నీ భాగస్వామి విషయములో కొంచెము విత్తితే కొంచెమే తిరిగి పొందుతావు అనే బాధ్యత నీ మీద ఉన్నది.


©2020 Dr. Vance Hardisty

## పరిశుద్ధాత్మ యొక్క సంచారం

మన వివాహ జీవితంలో పరిశుద్ధాత్మ ప్రత్యేకమైన పాత్ర పోషిస్తుంది. ఎందుకంటే మనమందరము క్రీస్తులాగా మారాలి అనే ప్రయాణంలో ఉన్నాము కాబట్టి. అంటే మనకు మనము చనిపోతూ ఉండాలి. మరియు దేవుని యొక్క మాట మరియు పరిశుద్ధాత్ముడు ముఖ్యము. ఇక్కడ మనము చేయవలసిన మరియు మన జీవిత భాగస్వాముల విషయములో చేయవలసిన కొన్ని విషయాలు దేవుడు మనకు వాగ్దానం చేస్తున్నాడు.

> యోహాను 14:26 “ఆదరణ కర్త, (అనగా తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ లేక ఉత్తరవాది).

మన జీవిత విధానంలో క్రీస్తు యొక్క మాటలు మనము నడువలసిన విధానము పరిశుద్ధాత్మ ద్వారా మన హృదయాలలోకి తీసుకురాబడ్డాయి.

> యోహాను 16:13 అయితే ఆయన, అనగా సత్యస్వరుపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వసత్యము లోనికి నడిపించును; ఆయన తనంతట తనే ఏమియు భోధింపక, వేటిని వినునో వాటిని భోధించి సంభవింపబోవు సంగతులను మీకు తెలియజేయును”.

ఏద్దైన ఒక విషయం గురించి ఎలా చేస్తే బాగుంటుంది అని కుటుంబ సభ్యులను స్నేహితులను తరచూ అడుగుతూ ఉంటాము. కానీ మొట్టమొదటిగా మనము అడుగవలసింది మాట్లాడవలసినది తన పరిశుద్ధాత్మ యొక్క నడిపింపు కోసము మన రక్షకుడైన దేవుని మాత్రమే.

> రోమా 8:26 “ అటువలె ఆత్మయు మన బలహీనతను చూచి సహాయము చేయుచున్నాడు. ఎలాయనగ మనము యుక్తముగా ఎలాగూ ప్రార్థన చేయవలెనో మనకు తెలియదు గానీ ఉచ్చరింప శక్యము కానీ మూలుగులతో ఆ ఆత్మ తానే మన పక్షముగా విజ్ఞాపనము చేయు చున్నాడు.

మన ఓపిక నశించిన సమయము లో చూచుటకు అంతా పోగొట్టుకున్నట్టు అనిపిస్తునపుడు పరిశుద్ధాత్మ దేవుడు మన జీవిత భాగస్వామి విషయంలో మరియు మన వైవాహిక జీవితంలో తన పని జరిగిస్తాడు.

 ©2020 Dr. Vance Hardisty

## వివాహము ఎందుకు అంత కష్టమైనది?

వివాహము అంటే సంతోషకరమైన ప్రతి విషయములోను, క్లిష్టమైన పరిస్థితులు, సంతోషముకరమైన పరిస్థితులు ఉండడం సహజం.

లింగము, వ్యక్తిత్వము, పరిగెత్తడం, ప్రోత్సహించడం, అనుభవాలు, విద్య, తలాంతులు, నైపుణ్యాలు, సామర్ధ్యాలు, బహుమతులు ఇవడం, ఇష్టా ఆఇష్టాలు, మాట్లాడే విధానము, స్నేహితులు,కుటుంబము, ఉద్యోగము.

ఈ విషయాలు అన్ని కలిపి మనము ఏంటో అనేది చూపిస్తుంది. వ్యక్తులుగా కొన్నిసార్లు కలిసి ఉండడానికి కష్టముగా అనిపిస్తుంది. కానీ ఈ విషయాలను మీ జీవిత భాగస్వామిలో చూడగలిగితే మీరు వారిని ఆకర్షించగలరు. ఎందుకంటే మీ ఇద్దరు ఈ విషయములో పోలిక కలిగి ఉంటారు. అయితే పోలిక లేని విషయాలు గమనించినట్లైతే అవి నీ జీవితంలో వెలుగును నింపుతాయి, సవాలును ఎదురుకొనేల చేస్తాయి మరియు వివాహ బంధమును పెంచుకునే అవకాశం కలిగి ఉంటారు.

అదే సమయములో ఈ తేడాలే, ఒక్కోసారి అవేశమును పుట్టిస్తాయి. మొట్టమొదట జీవిత భాగస్వామిని ఎంతో ప్రేమిస్తారు కానీ పై విషయాల్లో గాని జాగ్రతగా ఉండక పోతే అది మిమ్ములను, కొన్ని నెలలు సంవత్సరాలు తర్వాత విసుగుకు గురిచేస్తుంది. ఎప్పుడైతే ఇలాంటి పరిస్థితి ఎదురవుతుందో మీరు కొంత సమయాన్ని మీ జీవిత భాగస్వామితో గడపండి. అప్పుడు మీరు మీ జీవిత భాగస్వామిలో తేడాను గమనిస్తారు. వారిని మార్చడానికి వారితో మీ సమయాన్ని గడపడం ఎంతైనా అవసరం. ప్రతిరోజు మీరు గొడవపడవచ్చు, కోపపడవచ్చు, గాని అవి అన్ని కూడా ఎప్పుడో ఒకసారి జరుగుతాయి. అయితే కొన్ని సార్లు పరిస్థితులు దిగజారి పోతుంటాయి. ఎందుకంటే నీ జీవిత భాగస్వామి లో మార్పు అనేది కనబడదు అయినా పర్వాలేదు, దేవునికి వారిని అపగించండి దేవుడు వారిని మారుస్తాడు.

అయితే అతి ముఖ్యముగా నీవు చేయవలసింది ఏమిటి అంటే నీ జీవిత భాగస్వామిని ఎందుకు ప్రేమించావు, ఏ ఉద్దేశ్యముతో ఆ వ్యక్తిని ఇష్టపడ్డావో, అదే విధానంలో ఆ వ్యక్తితో వ్యవహరిస్తూ ఉంటే అప్పుడు ఈ చిన్న చిన్న విషయాలు సమస్యలను కలిగిస్తున్న సందర్భాలన్నీ కూడా తెరవెనుకకు పంపబడతాయి.


©2020 Dr. Vance Hardisty

## వివాహము కొరకు పనిచేయ శక్తి కలిగి యుండుట.

అవును. వివాహము అంటే చాలా కష్టముతో కూడిన పని, అయితే దేవుడు నిన్ను పిలిచిన దానికి అనుగుణముగా పని చేస్తున్నప్పుడు ఏం జరుగుతుంది? నీకు ఉన్న కలలు, మరియు ఆశయాలు పక్కనపెట్టి క్రీస్తు ప్రేమించినట్లుగా ప్రేమించినప్పుడు ఏం జరుగుతుంది? మీ వివాహము మంచిగా ఉన్నప్పుడు ఏం జరుగుతుంది?

**పురుషులరా:** సామెతలు 31:11 " ఆమె పెనిమిటి ఆమె యందు నమ్మిక యుంచును". స్త్రీని పురుషుని నమ్మడంలో ఉన్నంత మహిమకరమైన అనుభవము ఇంకొకటి లేదు. నీవు ఆమె ప్రేమను ఆమె పనిని ఆమె మాటలను నమ్మవలెను. నీవు ఎలా ఉన్నా ఆమెతో ప్రేమగ వ్యవహరించవలెను. నీ బ్రతుకు దినములన్నియు ఆమెను నమ్మవలెను. ఆమె తన గురించి తాను చెప్పుకునే విధంగా మరియు నీ పడిపోయిన స్థితిని పైకి లేపే విధముగా నమ్మవలెను. అనుమానము అనేటువంటిది ఛాయ కూడా లేకుండా అమెను నీ జీవితంలో నీ ప్రక్కన ఉండేలాగా నమ్మవలెను. ఇది వివాహం యొక్క గొప్పతనము.

**స్త్రీలారా:** ఎఫెసి 5:25 "పురుషులరా మీరు మీ భార్యలను ప్రేమించుడి క్రీస్తు కూడా సంఘమును ప్రేమించెను". నీ కోసం చనిపోగలిగిన భర్త కలిగి ఉండడం ఎంత గొప్ప విషయం. మొట్టమొదటిగా నీ గురించి ఆలోచించే పురుషుడు నీ కోసం తనకు తాను త్యాగము చేసేటువంటి భర్త నీకు ఉంటే దేవుడు నిన్ను పిలిచిన పిలుపుకు అర్థం ఉంటుంది. నిన్ను ప్రోత్సహించే పురుషుడు అభివృద్ధిలోకి తీసుకురావాలని భర్త నీ గురించి తన స్నేహితులకు గొప్పలు చెప్పే భర్త, మరియు నాకు అమోఘమైన అద్భుతమైన భార్యను దేవుడు ఇచ్చాడు అని చెప్పుకునే భర్త కలిగిన నీవు ధన్యురాలవు. నీకోసం ఏదైనా చేయగలడు నీ భర్త ఎందుకంటే ఆయన నిన్ను తన కంటే ఎక్కువగా ప్రేమిస్తున్నాడు ఇది వివాహం యొక్క అద్భుతమైన విషయము.

## హెచ్చరిక!

కొంతమంది వివాహం అనేది హెచ్చరికలతో కూడినది అని అనుకుంటారు, కానీ ఈ వాక్య భాగంలో చూసినట్లయితే భార్యకు భర్తకు కలిపి సూచనలు ఇవ్వబడినవి. కానీ భర్తకు మాత్రమే ఇక్కడ హెచ్చరిక ఇవ్వబడినది. కాబట్టి పురుషులారా జాగ్రత్తగా వినండి.

> 1 పేతురు 3:7 "అటువలె పురుషులారా జీవమను కృపావరములో మీ భార్య మీతో పాలివారై యున్నారని ఎరిగి ఎక్కువ బలహీనమైన ఘటమని భార్యను సన్మానించి మీ ప్రార్థనలకు అభ్యంతరం కలుగకుండునట్లు జ్ఞానము చొప్పున వారితో కాపురం చేయుడి".

పురుషులరా హెచ్చరిక మనకు చేయబడింది కాబట్టి ఈ నిమిషము వాక్యభాగం లో నుండి దేవుడు మనతో ఏం మాట్లాడుతున్నాడో చూద్దాం.

"**అర్థం చేసుకొనుట**". మొట్టమొదటిగా నీవు నీ భార్యను అర్థం చేసుకునే విధంగా అమెతో జీవించాలి. ఈ అర్థం చేసుకొనుట అనే మాటకు అర్థం నీ భార్య గురించి నీకు సహజముగా మరియు దగ్గరగా ఆమె గురించిన జ్ఞానము కలిగియుండుట. నీ భార్య నీకు అర్థంకాని మర్మముగా ఉండకూడదు.

"**కలిసి జీవించు**". రెండవదిగా నీవు ఆమెతో కలిసి జీవించవలెను అంటే అమె గురించి అంతా తెలిసి ఉండటం. పాస్టర్ లుగా మీకు దేవుని వాక్యాము బాగా తెలిసి ఉండవలసిన విధానము ఎంతైనా ఉంది. అందుకు మీరు వాక్యాన్ని బాగా అధ్యయనం చేయాలి, చదవాలి, కంఠస్థం చేయాలి మరియు దాని గురించి మాట్లాడాలి అదే విధముగా మీ భార్య విషయంలో కూడా మీరు చేయాలి. నీకంటే ఎక్కువగా నీ భార్య గురించి ఎవరికీ తెలియదు. అంటే ఆమె ఇష్టాలు, అయిష్టాలు కోరికలు, సంగీతము మరియు ఆహారం లాంటివి. ఆమె గురించి ఆమె కంటే నీకే ఎక్కువగా తెలిసి ఉండాలి.

"**గౌరవము**". మూడవదిగా నీవు ఆమెను గౌరవించాలి అంటే విలువ ఇవ్వడం. నీ భార్య విలువను నువ్వు గుర్తించాలి. విలువ అంటే ఆమెను అద్భుతంగా చూపించగలిగిన విషయము. అప్పుడె నీవు ఆమెను గౌరవించినట్లు. అంటే ఆమెను గౌరవించుట కొరకు ఆమె గురించి నీవు తెలుసుకోవాలి.

"**తోటి వ్యక్తి**". నాల్గవదిగా నీవు ఆమెకు జీవిత భాగస్వామిగా ఉండాలి. ఆమె ఒక వస్తువు కాదు లేక బిడ్డ కాదు లేక పని మనిషి కాదు లేక నీ పరిచర్యలో పనిచేసే ఉద్యోగి కాదు, నీ పిల్లలను చూసుకునే ఆయా కాదు నీవు ముఖ్యమైన పనులన్నీ బయట చేస్తా ఉంటే నీ ఇంటి పనులు చూసుకునే వ్యక్తి కాదు లేక ఎవరి తరపున ఉన్న వ్యక్తి కాదు కానీ ఆమె నీకు జీవిత భాగస్వామి నీతో ప్రార్థన చేసే, నీతో మాట్లాడే, ప్రణాళిక చేసే, సిద్ధపడే మరియు దేవుని పిలుపు ను నీతో పాటు అమలుచేసే భూమి మీద అ దేవుని రాజ్య సంబంధమైన పని విషయంలో నీకు తోడుగా ఉండే వ్యక్తి.

"**స్వాస్త్యము**". అయిదవదిగా మీరు ఆమెను క్రీస్తు సింహాసనానికి వారసురాలుగా పరిగణించాలి. దేవుని యొక్క దృష్టిలో నీవు ఆమెను వ్యత్యాసముతో చూడకూడదు.

> రోమా 8:16-17 "మనము దేవుని పిల్లలమని ఆత్మ తానే మన ఆత్మతో కూడా సాక్ష్యం ఇచ్చుచున్నాడు. మనము పిల్లలం అయితే వారసులమే అనగా దేవుని వారసులం క్రీస్తుతో కూడా మహిమ పొందుటకు ఆయనతో శ్రమపడిన యెడల క్రీస్తుతోడి వారసులము" .

 ©2020 Dr. Vance Hardisty

ఆమె కూడా సింహాసనపు యొక్క వారసురాలు కాబట్టి పరలోకంలో నీ వలె ఆమె కూడా పరిపాలిస్తుంది.

2 తిమోతి 2:12 "సహించిన వారమైతే ఆయనతో కూడ ఏలుదము…"

మీ ఇంటిలో ఉన్న స్త్రీ రానున్న కాలంలో రాణిగా చేయబడుతూ, తర్ఫీదు పొందుతూ, పరలోక రాజ్య సంబంధమైన పరిపాలనకు దేవుని యొక్క అజ్ఞను బట్టి తయారు చేయబడుతుంది. నీవు ఆమె ఎడల నిర్దయగా ఉండకూడదు మరియు ఆమెను చెడుగా చూడకూడదు. రానున్న రాజ్య సంబంధమైన పరిపాలన కొరకై నీవు ఆమెను గౌరవించాలి, ఆమెతో పని చేయాలి, ప్రోత్సహించాలి, అభివృద్ధి లోనికి తీసుకొని రావాలి.

*"**బలహీనమైన**"* ఆరవదిగా ఆమె బలహీనురాలు అని నీకు తెలుసు, నైతికంగానా? లేదు తెలివి పరంగానా? ఆత్మీయముగానా? లేక విశ్వాస వీరురాలై ధైర్యం కలిగిన నీ తల్లిన, నీ భార్యయైన, స్త్రీ అంటే ఎవరో మనకు తెలుసు కాబట్టి ఆమెను పై విధముగా అంచనా వేయకూడదు. మరీ వారు ఎలా బలహీనులు? శారీరికంగా కాబట్టి నీకు దేవుడు ఇచ్చిన శక్తిని బట్టి ఆమెను కాపాడ బద్ధుడవై ఉన్నావు.

*"**స్త్రీ**".* ఏడవదిగా "ఆమె స్త్రీ కనుక" అనే మాట ఒక్కసారి మాత్రమే దేవుని వాక్యంలో చూడగలము. అంటే "పరిపూర్ణమైన స్త్రీ" అని అర్థము. ఒక పురుషుడుగా మీరు ఆమెను తన యొక్క పరిపూర్ణతను బట్టి గౌరవించవలసిన ఉన్నది. అది మీ భార్యలో మీరు గుర్తించాలి. "పేతురు జీవించిన కాలంలో ఇది పునాది కలిగిన భోదగా ఉండేది. ఆ రోజులలో ఉన్న ఆచారమును బట్టి భర్తకి భార్య మీద సర్వహక్కులు ఉండేవి కానీ భార్యకి ఎటువంటి హక్కు ఉండేది కాదు. రోమా సామ్రాజ్యంలో ఒకవేళ భర్త వ్యభిచారం చేస్తూ పట్టుబడితే భార్య ఏమీ చేయలేదు కానీ అదే భార్య వ్యభిచారం చేస్తూ పట్టుబడితే అక్కడికక్కడే చంపేస్తారు. ఈ విధంగా వివాహములో ఉండే బాధ్యతలు, విధులు, విధానాలు భార్య మీదకు నెట్ట బడతాయి. కాబట్టి ఇప్పుడు పేతురు యొక్క బోధ ఏమిటి అంటే భర్తకు భార్య విషయంలో దైవసంబంధమైన విధులు విధానాలు కలిగి ఉండాలి అని".

*"**ప్రార్థన.**"* ఎనిమిదవదిగా ఇవన్నీ కూడా దేవుని చేత ఎందుకు ఇవ్వబడినవి అంటే మీ ప్రార్థనలు అభ్యంతరము కలుగకుండు నిమిత్తమే. ఒకసారి మీ పరిచర్యను చూసి ఎంత ఫలవంతంగా ఉంది? అని ఎలా నీవు నీ భార్యను ఎలా చూసుకుంటున్నారు? అని నిన్ను నీవు సరిచేసుకునే అవకాశం నీకు ఇవ్వబడింది.


©2020 Dr. Vance Hardisty

## ఈ మొదటి భాగమును బట్టి సరి చేసుకోవలసిన ముఖ్యమైన విషయాలు

1. నీవు చూసి నేర్చుకోవాలి. చూసి నేర్చుకోవడానికి ఎవరూ లేకపోతే అప్పుడు నిన్ను చూసి నీ పిల్లలు నీవు నీ భార్యను, వారి తల్లిని నీవు ఎలా చూసుకుంటున్నావో.
2. సాతాను యొక్క మొట్టమొదటి పన్నాగం, మీ వ్యక్తిగత జీవితం మీద, వివాహ జీవితము మరియు మీ కుటుంబ జీవితము మీద.
3. నీ పిలుపు ఏమిటి అంటే క్రీస్తుని లోకములో చూపించుట.
4. దేవుడు పిలిచిన పిలుపుకు దేవుడు ఇచ్చిన వాగ్దానములను శక్తివంతము చేసుకొనుటకు పరిశుద్ధాత్మ దేవుడు నడిపిస్తాడు.
5. నీవు ఏ స్థితి నుంచి వచ్చావు అనేటువంటిది లేక మీ అనుభవము ఎటువంటిది అని కాదు కానీ దేవుని యొక్క నడిపింపు తో ఆయన నీలో పని చేసే విధానమును బట్టి దేవునికి మహిమ కరమైన, అద్భుతమైన, సంతోషకరమైన, ఆశా యుక్తమైన వివాహముగా దేవుడు తీర్చిదిద్దుతాడు.

## ముఖ్యమైన వాక్య భాగము:

1 పేతురు 3:7 "అటువలనే పురుషులరా , జీవమను కృపావరములో మీ భార్యలు మీతో పాలివారైయున్నారని యెరిగి, ఎక్కువ బలహీనమైన ఘటమని భార్యను సన్మానించి మీ ప్రార్థనలకు అభ్యంతరము కలుగకుండునట్లు, జ్ఞానము చొప్పున వారితో కాపురము చేయుడి".

## ముఖ్యముగా వేయవలసిన అడుగులు .

***వెళ్ళు.*** వెళ్లి మీ భార్యను కలిసి, మాట్లాడి, ఆమెను అడుగు నేను ఎటువంటి దైవ సేవకునిగా ఉండాలి అని నీవు కోరుకుంటున్నావు? క్రీస్తు సంఘమును ప్రేమించినట్లు నేను నిన్ను ప్రేమిస్తున్నానని అనుకుంటున్నావా?

***అడుగు.*** భర్తగా నేను నీతో ఎలా వ్యవహరిస్తున్నాను, ఏ విషయంలో నేను సరిచేసుకోవాలి?

***రాసుకోండి***. ఆమె చెప్పిన విషయాలన్నీ రాసుకోండి, వాటిని గురించి ప్రార్థన చేయండి, ఆ విధముగా చేయడానికి ప్రయత్నించండి.


©2020 Dr. Vance Hardisty

# సెషన్ -2 గౌరవము మరియు ప్రేమ.

## ఉపోద్ఘాతం

భార్యాభర్తలు ఇద్దరికీ సంబంధించిన విషయాలు స్పష్టమైన రీతిలో ఈ సెషన్లో ఉన్నాయి. అయితే దయ చేసి ఇంటికి వెళ్లి ఇవన్నీ మీ జీవిత భాగస్వామితో ఇలా చేయాలి అలా చేయాలి అని చెప్పకుండా మొదట మీరు ఒక నెల పాటు ఇవన్నీ పాటిస్తామని అప్పుడు నా జీవిత భాగస్వామికి చెప్తాను అని నాతో వాగ్దానం చేయండి.

పురుషులరా, మీ ఈ నూతన ప్రవర్తన ద్వారా మీ భార్యలు క్రీస్తు ప్రేమను మీలో చూడగలిగేలా ప్రవర్తించండి. ఒకవేళ మీరు నేను బోధిస్తున్న విషయాలు ఇప్పటికే పాటిస్తూ ఉంటే వాటిని ఇంకా రెట్టింపు చేస్తూ పాటించండి. ఈ ఒక నెల గడిచే లోపల మీ జీవిత భాగస్వామి ప్రపంచంలో నీకేమైంది అని మీ భాగస్వామి మీ గురించి ఖచ్చితంగా ఆశ్చర్య పోతుంది , దానికి ఫలితముగా మీ మార్పును బట్టి మీకు అనుకూలముగా వారిలో మార్చుకోవలసింది ఏమైనా ఉందేమో అని తెలుసుకోవాలని ఆశతో నీవు కలిగి ఉన్న ఈ ఆశీర్వాదములో పాలు పంపులు పొందాలని ముందుకు వస్తారు.

స్త్రీలారా, మీ జీవితంలో దేవుడు నిర్ణయించిన మీ పురుషులను మీరు గౌరవిస్తున్నారని వారికి తెలిసేలా చూచుకొనుడి. ఒకవేళ మీరు ఇప్పటికే గౌరవిస్తూ ఉంటే ఇంకా గౌరవించడానికి ఇంకా మీ భర్త నిన్ను బట్టి ఉప్పొంగుచూ, క్రీస్తు ప్రేమను నీకు కనబరచేలా చూచుకొనుము.

పురుషులరా, మీ వివాహములో సంతోషానికి ముఖ్యమైన కారణం మీరే అని తరతరాలుగా చెప్పబడుతూ ఉంది. ఇది నా తల్లిగారికి కూడా అలాగే బోధించబడినది. తన పుస్తకాలలో కూడా వాక్యాధారముతో రచించింది. దేవుడు నిన్ను నీ కుటుంబానికి అధినేతగా నిర్ణయించాడు, ఇది నిజం, అంటే దీనికి అర్థము మీ వివాహానికి మీరు కంఠస్వరము వంటివారు. అది మీ ప్రవర్తన ద్వారా మీ నమ్మిక ద్వారా భార్యను మీరు చూసుకునే విధానము ద్వారా మరియు సంతోషముగా నీ దుఃఖము కానీ, ఆసక్తి కానీ, అనాశక్తి కానీ, ప్రేమ లేక ఉదాసీనత, స్వార్థము, ఇవన్నీ కూడా మీ వివాహములో గమ్యంగా కనబడుతున్నాయి. నీ సంతోషకరమైన వివాహ జీవితానికి నీ భార్యకు భాగం ఉన్నది. ఎటువంటి ప్రశ్న అనేది లేకుండా నీవు కుటుంబ


©2020 Dr. Vance Hardisty

నాయకునివి కాబట్టి నీకు నీవే నా కుటుంబము సంతోషముగా, ఆనందముగా మరియు నా చుట్టూ ఉన్నటువంటి వారికి మాదిరిగా ఉండేలా చేసుకుంటాను అని నీకు నీవే వాగ్దానము చేసుకొనుము.

## దేవుని యొక్క సలహా

ఎఫెసీ 5:23 "మెట్టుకు మీలో ప్రతి పురుషుడు తనను వలె తన భార్యను ప్రేమింపవలెను, భార్య అయితే తన భర్త యందు భయము కలిగి ఉన్నట్లు చూచుకొనవలెను".

**పురుషులు:** ఈ వచనములో వాడబడిన ప్రేమ అగాపే ప్రేమ. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే స్త్రీలకు తన భర్తను ప్రేమించమని వాక్య భాగములలో చెప్పబడలేదు. అవును పురుషులు ప్రేమించాలి మరియు స్త్రీలు గౌరవించాలి. అయితే దేవుడు వివాహములో ఇద్దరు వ్యక్తులు యొక్క ప్రాముఖ్యతను పునాదిగా చూపిస్తున్నాడు. పురుషునికి, స్త్రీకి, ప్రేమ అవసరమై ఉన్నది.

ఈ మాట గురించి మనము చాలా సార్లు విని ఉంటాము ముఖ్యముగా పాస్టర్లు ఈ మాట మీద బోధించి కూడా ఉంటారు. అయితే వ్యక్తిగతముగా దీనిని తీసుకుందాము. నీవు చూపించే ప్రేమ నీ జీవితాన్ని త్యాగం చేసేదిగా, సమస్తమును భరించేదిగా, అన్నిటినీ నమ్మేటువంటి ప్రేమగా ఉండాలి. యేసు క్రీస్తు పరిచర్య కాలములో కూడా చాలామందికి ఈ ప్రేమ అనేటువంటిది ఒకరినొకరు ప్రేమించడం అసాధ్యంగా ఉండేది. కానీ ఇక్కడ దేవుడు భర్తలను తమ భార్యలను ప్రేమించమని, అగాపే ప్రేమ కలిగి ఉండమని, దేవుడు ఆజ్ఞాపిస్తూ ఉన్నాడు. కాబట్టి మనము ఇది మన కుటుంబము, మన పిల్లలు, మన సమాజం, మన చుట్టూ ఉన్నటువంటి వారికి దేవుని ప్రత్యక్షతను, ప్రేమను మన ఆలోచనల ద్వారా మన ప్రవర్తన విధానం ద్వారా కనబరచాలి.

**స్త్రీలు***:* గౌరవము అనేటువంటి మాట అపోహ లాంటిది. సాధారణంగా దీనిని భయంగా తర్జుమా చేశారు లేక దేవునికి అంటే క్రీస్తుకు మరియు భర్తలకు భయంతో కూడిన గౌరవార్థమైన విధేయత. ఈ గౌరవము మితిమీరిన అపార్ధాలు మరియు అంచనాలతో కూడిన రకము. ఈ గౌరవం అనేది మరియు కోరికలు, గౌరవాలు మరియు బాధలకు మించినది గా ఉంటుంది. ఈ గౌరవము మాటలు మరియు అన్ని పనులను అనుమతిస్తుంది.

స్త్రీ పురుషులారా ఈ నా మొత్తము సదస్సులో మీరు ఏదైనా నేర్చుకొని ఉంటే దాని ప్రకారము నడుచుకోండి. మీ జీవితాలను మీ వివాహమునకు సవాలుగా తీసుకోండి.


©2020 Dr. Vance Hardisty

## ఇది మినహాయింపు కాదు.

1 పేతురు 3:1-2 “అటువలె స్త్రీలరా మీరు మీ స్వ పురుషులకు లోబడి ఉండుడి, అందు వలన వారిలో ఎవరైనను వాక్యమునకు అవిధేయులు అయితే, వారు భయంతో కూడిన మీ పవిత్ర ప్రవర్తన చూచి, వాక్యము లేకుండానే తమ భార్యల నడవడి వలన రాబట్టబడ వచ్చును”

అవిశ్వాసులైన భర్తలు కలిగిన స్త్రీలు మీ భర్తలను గౌరవించడం దేవుని యొక్క పిలుపుగా చెప్పబడింది. నిజానికి ఇది చాలా కష్టము కానీ పేతురు మీ భర్తలను రక్షించుకునేందుకు ఇది ఒక మార్గముగా చెప్తున్నాడు.

## మార్చు కొనుటకు మార్గము

వ్యక్తిగతముగా, ఒకరి నుండి ఒకరు లేక ఒకరి నుండి ఒకరుకు మన వ్యక్తిత్వాలు, కోరికలు, ఇష్టాఇష్టాలు, అలవాటులను బట్టి తప్పిపోతూ ఉంటాము. కానీ మీ వివాహము సరిగా ఉండాలి అంటే నీ జీవిత భాగస్వామి నీకు ఏమి ఇవ్వాలో, భిన్నంగా నీవు ఏమి ఇవ్వాలో నేర్చుకోవాలి. అందుకే భాగస్వామి గురించి నీవు దగ్గరగా తెలుసుకోవడము ముఖ్యము. అలాగా చేసినప్పుడు, వారికి అవసరమైనది, కావలసినది, ఇవ్వగలవు. కానీ నీవు ఇవ్వాలనుకున్నది కావాలి అనుకున్నది కాదు.

## ఫలితము

సహజముగా మానవ నైజం ప్రకారము, ప్రేమించిన వారిని ప్రేమించడం, గౌరవించిన వారిని గౌరవించడం ఆనవాయితీగా వస్తుంది. కానీ దేవుడు మనకు అర్హత లేకపోయినా మనము అడిగినవన్నీ ఇస్తూ మన కొరకు అన్నీ చేస్తూ ఉంటాడు. తన భార్యను ప్రేమించే పురుషుడు ప్రేమించబడతాడు, తన భర్తను గౌరవించే స్త్రీ గౌరవింప బడుతుంది. ఇలా చేసినప్పుడు మాత్రమే అద్భుతం అనేటువంటిది జరుగుతుంది. మన జీవిత భాగస్వాములు కానీ, పిల్లలు కానీ మరియు మన చుట్టూ ఉండే ప్రజలు కానీ, మనము వారిని ఎలా చూస్తామో అలాగే వారు కూడా మనలను చూస్తారు.

ఎదుటి వ్యక్తి మారాలని ఆమె నన్ను గౌరవిస్తే నేను ఆమెను ప్రేమిస్తాను. నా ప్రేమను ఆమెకు పంచుతాను లేక ఆయన నన్ను ప్రేమిస్తే నేను ఆయనను గౌరవిస్తాను అన్నట్టుగా వ్యక్తులు ఉంటారు . మరలా ఇక్కడ మార్పు నీలోనే రావాల్సి ఉంది నీతోనే మొదలవ్వాల్సి ఉంది కాబట్టి పురుషులారా మీరు మాత్రము “నేను నా భార్యను క్రీస్తు సంఘమును ప్రేమించినట్లు ప్రేమిస్తాను”. “స్త్రీలు కూడా ఏది ఏమైనా నేను నా భర్తను క్రీస్తును గౌరవించినట్లుగా గౌరవిస్తాను అనే విధానంలో నడుచుకోవాలి”.


©2020 Dr. Vance Hardisty

## కారణము

మనందరికీ చెట్లకు నీళ్లు పోయడం తెలుసు ఎందుకంటే వాటికి నీళ్లు అవసరం కాబట్టి అలాగే, పురుషులు కూడా తమ భార్యలను ప్రేమించడం వారికి అవసరమై ఉన్నది మరియు స్త్రీలు తమ భర్తలను గౌరవించవలెను ఎందుకంటే అది వారికి అవసరం. ఇంత సులభమైన పద్ధతిలో వివాహమును కలిగియుండవచ్చు అని పౌలు భార్య భర్తలకు సలహ ఇచ్చాడు.

## శాస్త్రీయమైన పరిశోధన

జాన్ గొట్టమన్ పి.హెచ.డీ ఆయన వివాహము ఎందుకు విఫలం అవుతుంది లేక విజయవంతం అవుతుంది అనే తన పుస్తకంలో 20 సంవత్సరాలులొ 2000 దంపతులతో సమయం వెచ్చించి పరిశోధన చేశాడు. పరిశోధనలో ముఖ్యముగా 20 మరియు 40 సంవత్సరాలుగా వివాహ జీవితాన్ని గడుపుతున్న వారితో చేశాడు. ఇటువంటి వివాహాల లోనే ఎక్కువ కాల వ్యవధితో వైవాహిక జీవితానికి సంబంధించిన విషయాలు స్పష్టంగా కనబడతాయి. ఆయన భార్య భర్త తో మాట్లాడి నటువంటి ప్రశ్నలు కానీ జవాబులు కానీ ఎక్కువగా దంపతులు ఇద్దరి మధ్య ప్రేమ మరియు గౌరవంతో కూడినదై ఉన్నట్లు. గౌరవానికి ప్రేమకి వ్యతిరేకముగా వుండే ద్వేష స్వభావము కూడా ఈయన గుర్తించాడు. ఈ ద్వేషభావము భార్యాభర్తలు ఇద్దరి మధ్య ఒకరిని ఒకరు మ్రింగి వేసే లాంటి స్వభావముగా గుర్తించాడు.

డాక్టర్ ఎమర్సన్ ఎగ్గరిచ్చ "ప్రేమ మరియు గౌరవము" తన పుస్తకములో స్త్రీని ప్రేమ ప్రోత్సహిస్తుంది మరియు గౌరవము పురుషునికి మరింత శక్తివంతముగా ప్రోత్సహన్నిస్తుంది అని నమ్మాడు. తన పరిశోధనలో భర్త గౌరవాన్ని కోరుకునేటప్పుడు మరియు భార్య ప్రేమను కోరుకునేటప్పుడు గౌరవమును కనపరచదు అని తెలియజేశాడు. "మీ వివాహములో కష్టం అనేది వచ్చినప్పుడు అగౌరవంగా ప్రేమ లేనట్టుగా అనుకుంటారా?" అని ఏడు వేల మందికి పైగా ఈ ప్రశ్న అడిగినప్పుడు 83 శాతము మంది పురుషులు చెప్పారు అగౌరవము అని, 72 శాతం మంది స్త్రీలు చెప్పారు ప్రేమ లేదు అని. మనందరికీ ప్రేమ మరియు గౌరవం సమానంగా అవసరము కాబట్టి కష్ట సమయంలో కూడా ప్రేమను గౌరవమును పంచుకోవాలని తన పుస్తకంలో రాశాడు.

## చుట్టుట

నేను నా భార్య ఇచ్చుట గురించి ఒక విషయం కనుగొన్నాము ఏమిటి అంటే ప్రేమతో మరియు గౌరవంతో పైకి కిందికి చుట్టుట. కాబట్టి పురుషులరా ఎంత ఎక్కువగా మీరు ప్రేమిస్తే అంత ఎక్కువగా మీ భార్యలు మిమ్మలను గౌరవిస్తారు. అటువలె స్త్రీలరా ఎంత ఎక్కువగా మీ భర్తలను మీరు గౌరవిస్తే అంత ఎక్కువగా మీ భర్తలు మిమ్మును ప్రేమిస్తారు. ఆ విధంగా చేయడం ద్వారా మీ వైవాహిక జీవితములో విడాకులు కానీ భయంకరమైన వివాహ జీవితము కాని ఉండదు. కాబట్టి నేను మరల మీకు చెప్తున్నాను ఇది మీ ఇష్టం.


©2020 Dr. Vance Hardisty

## రక్షణ కవచము

భర్తకు లోబడే విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్త్రీలకు మీ భర్తలను మీరు గౌరవించడానికి ఆజ్ఞ ఏమిటి అంటే, మీ భర్తలు మిమ్మును ప్రేమించవలెను అను ఆజ్ఞయే. భార్యలు లోబడాలి అన్నది నిజమే అయినా భర్తలు మాత్రం ఎప్పుడూ వారి మీద పెత్తనం చెలాయించ కూడదు. వివాహము అనేది ఇద్దరి మధ్య సంబంధాన్ని సమానంగా చూసుకోవలసిందిగా చెప్పబడింది. ఏది ఏమైనా, భార్యాభర్తలు ఇద్దరూ కూడా వారి వివాహ సంబంధ లోపాల్లో పట్టు బడకూడదు. ఎందుకంటే భర్త భార్యను ప్రేమించే విషయంలో గాని భార్య భర్తను గౌరవించే విషయంలో గానీ వారు ఇరువురు కలిసి దేవుని పిలుపు తగినట్లుగా నడుచుకోనటువంటి విధానమును దేవుడు ఎప్పుడూ కూడా క్షమించడు. అయితే మనము ప్రేమించలేని గౌరవించలేని పరిస్థితులను దేవునికి అప్పగిస్తూ దేవుని మీద నమ్మకాన్ని పెంచుకుంటూ వివాహమును సరి చేసుకొనుటకు పని చేయవలెను.

# పురుషుడు

## దైవిక సూత్రములు

> ఎఫీసి 5:25-33 "పురుషులారా మీరును మీ భార్యలను ప్రేమించుడి. అటువలె క్రీస్తు కూడ సంఘమును ప్రేమించి, అది కళంకమైనను ముడతయైనను అట్టిది ఇది మరి ఏదైనను లేక, పరిశుద్ధమైనది గాను, నిర్దోషమైనదిగాను మహిమగల సంఘము గాను ఆయన తన ఎదుట దానిని నిలబెట్టుకొనవలెనని, వాక్యముతో ఉదక స్నానము చేత దానిని పవిత్రపరచి, పరిశుద్ధ పరచుటకై దానికొరకు తన్నుతాను అప్పగించి కొనెను. అటువలె పురుషులు కూడా తమ సొంత శరీరములను వలె తమ భార్యలను ప్రేమింప బద్ధులైయున్నారు. తన భార్యను ప్రేమించు వాడు తన్ను ప్రేమించు కొను చున్నాడు. తన శరీరమును ద్వేషించిన వాడెవడు ను లేడు గాని ప్రతి వాడు దానిని పోషించి సంరక్షించు కొనును. మనము క్రీస్తు శరీరమునకు అవయవములమై ఉన్నాము గనుక అలాగే క్రీస్తు కూడా సంఘమును పోషించి సంరక్షించుచున్నాడు. ఈ హేతువు చేత పురుషుడు తన తండ్రిని తల్లిని విడిచి తన భార్యను హత్తుకొను వారిద్దరు ఏక శరీరం అగుదురు. ఈ మర్మము గొప్పది అయితే నేను క్రీస్తును గూర్చియు సంఘమును గూర్చి చెప్పుచున్నాను. మెట్టుకు మీలో ప్రతి పురుషుడు తనను వలే తన భార్యను ప్రేమింపవలెను, భార్య అయితే తన భర్తయందు భయం కలిగి ఉండునట్లు చూసుకొనవలెను.


©2020 Dr. Vance Hardisty

***25 వచనము*** "భర్తలారా మీ భార్యలను ప్రేమించుడి…"

ప్రేమ అనే పదానికి గ్రీకు భాషలో నాలుగు విధములైన అర్థాలనిచ్చే పేర్లు ఉన్నాయి మొదటిది ఈరోస్, అందమైన ప్రేమ ఇది భూసంబంధమైన ప్రేమ శారీరిక ప్రేమ లాంటిది. స్టోర్జ్, ఇది కుటుంబ సభ్యుల మధ్య ఉండే ప్రేమ. ఫిలియో, ఇద్దరు స్నేహితుల మధ్య పంచుకునే ప్రేమ లాంటిది. అగాపే, ఇది పరలోక సంబంధమైన దైవిక ప్రేమ.

ఆగాపే. ఇంతకు ముందు చెప్పుకున్నట్లు గానే ఈ ప్రేమ నిస్వార్ధమైనది యాధ్రుచ్చికముగ జరిగేది. ఇది ఒకరి కోసం చేసే త్యాగం లాంటిది. ఇది ఏమీ ఆశించకుండా ఇచ్చేది. ఇది పూర్తిగా ప్రేమిస్తుంది ఎదుటి వారి అర్హత చూడకుండా ప్రేమను పంచుతుంది.

కాబట్టి భర్తల బాధ్యత ఏమిటి? భర్తలు తమ భార్యలను ఎంతో ఓపికతో నిస్వార్ధంతో ప్రేమిస్తూ ఉండవలెను. ఈ వచనములో ఇలా వ్రాయబడి ఉంది. అవును ఇది చాలా కఠినమైనది. ఎంత మంది భర్తలు తమ భార్యలకు సేవ చేయాలని చూస్తారు, వారి అవసరాలు తీరుస్తారు. చూస్తుంటే దేవుడు మనకు ఇచ్చిన సలహాను ఎప్పుడూ చదివినట్టు లేదు. భర్తలు వారి భార్యల కోసము త్యాగముతో కూడిన ప్రేమ పంచడానికి ప్రయత్నం చేస్తూ ఉండాలి. ఇది క్రీస్తు మనకోసం చేసిన త్యాగములాగా ఉంది కదా! అవును అది మనలను ఇంకొక భాగంలోని నడిపిస్తుంది.

***25 వచనము*** "క్రీస్తు సంఘమును ప్రేమించినట్లు"

"ఆమె ప్రేమించ తగినదికాదు, ఆమె పనికిరానిది మొదలగునవి……" ఇలాంటి సాకులు చెప్పవచ్చు కానీ ఆ సాకు పనిచేయదు. ఎందుకంటే మనము మన భార్యలను క్రీస్తు మనలను ప్రేమించినట్లు మనము ప్రేమించాలి. కాబట్టి క్రీస్తు మనలను మనము పనికిరాని వారి వలె, కఠినమైన వారి వలె, కోపస్తుల వలె, పాపుల వలె, నరకమునకు పోవు దుర్మార్గులు వలే మరియు శాపగ్రస్తులైన యున్నప్పుడు ఆయన మనలను ప్రేమించాడు . ఆయన నిన్ను ప్రేమించాడు అంటే నువ్వు ప్రేమింప బద్ధుడవైయున్నావు అని కాదు కానీ నిన్ను ప్రేమగల వాడిగా చేయడం కోసమే ఆయన ప్రేమించాడు.

***25 వ వచనము*** "ఆమె కోసం తనను తాను సమర్పించుకున్నాడు"

వివాహ సంబంధం గురించి లోకము పాపపు విధానములో స్వార్థానికి ఈ లోక సంబంధమైన ఆచారాలను జోడిస్తూ ప్రేమ మరియు జీవిత విధానానికి అర్థం చెప్తూ ఉంటుంది. పురుషులు తమ భార్యలను ఎలా చూడ కూడదో ఎలా చూడాలో వారు చెప్తుంటారు. ఈ లోక సంబంధమైన సలహా ద్వారా చేయడం వలన ఫలితం  అసంతోషము, వివాహములో సమస్యలు మరియు విడిపోయే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తూ ఉంటాయి. ఏది ఏమైనా దేవుడు ఈ లోక సంబంధమైన జ్ఞానమును అధికారమును త్రిప్పి వేస్తూ ప్రేమ మరియు వివాహ సంబంధాలలో అర్థాని,  దేవునికి మహిమ కరముగా మారుస్తూ వారి సంబంధాన్ని పెంచుకునేలా చేస్తాడు.


©2020 Dr. Vance Hardisty

***28 29 వ వచనము*** “నీ సొంత శరీరము వలే నీ భార్యను ప్రేమించుము”

“అదే విధముగా” ఇక్కడ చెప్పబడిన మాట నీ సొంత శరీరమును ప్రేమించినట్లు అని చెప్పబడ లేదు కానీ దేవుడు ఈ మాటను “వలె” వాడినప్పుడు ఎంతో ప్రాముఖ్యమైన దగ్గర తనాన్ని సూచిస్తున్నాడు.

1. ఆదాము భార్య అవ్వ నిజానికి తన శరీరంలోని భాగము. ఆ విధముగా నీ భార్య నీ శరీరములోని భాగమని నీవు గుర్తించాలి.
2. నీ భార్య నీలో భాగమైనప్పుడు నీవు నీ భార్య నుండి బావోద్వేగంగా, మానసికంగా మరియు శారీరకంగా ఆమె నుండి దూరం అవ్వకూడదు.
3. భర్తగా కొన్నిసార్లు నీకు అనిపించకపోయినా నీవు, నీ భార్య ఇద్దరు కాదు ఒకరని నీవు తెలుసుకోవాలి.
4. ఈ లోకంలో చెప్పినట్లు వివాహ వ్యవస్థలో భార్య విషయంలో పని చేసేటప్పుడు, నీ భార్య నీతో వచ్చినా రాకపోయినా ఇది నీకు సంబంధించినది నీ మనసును దృఢము చేసుకొని నీ భార్యను నీవు ఎదుర్కొనే విధానములో ఆమెతో మాట్లాడుట ప్రతిదినము ఆమెను సంరక్షించుట నిన్ను ఎలా నీవు చూసుకుంటావో అలాగే నీ భార్యను కూడా చూసుకొనుట ప్రాముఖ్యము.

***వచనము 28 29*** “తన భార్యను ప్రేమించు వాడు తనను ప్రేమించుకుంటారు”

నీ భార్య నీలో భాగం కాబట్టి నేను ఆమెను ప్రేమిస్తున్నాను అంటే నిన్ను నీవు కూడా ప్రేమించుకుంటున్నావు అని అర్థము. దీనిని వ్యతిరేకంగా కూడా చెప్పవచ్చు అంటే నీ భార్యను పట్టించుకోకపోవడం, అభ్యంతర పెట్టటం, సరిగా చూడకపోవడం చేస్తే నీ విషయంలో కూడా నీకు అలాగే చేసుకుంటావు మరియు అది మీ ఇద్దరికీ బాధాకరంగా ఉంటుంది.

***28 29 వచనము*** “పోషించుట”

ఎప్పుడైతే నీవు దైవిక ఐక్యత గురించి అర్థం చేసుకుంటావో అప్పుడు నీ మేలు కోసం దేవుడు నిన్ను నీ భార్యను ప్రేమించుట కొరకు పిలిచిన విధానమును కూడా అర్థం చేసుకుంటావు. అంటే నీవు నీ భార్యను పోషించి మరియు సంరక్షించి నీవు ఆమెను ఒక ముఖ్యమైన ప్రశస్తమైన వ్యక్తిగా నీ జీవితములో ఆమెను చూస్తావు ఎందుకంటే ఆమె నీలో భాగము గనుక.

వివాహ వ్యవస్థలో లోకము ఇచ్చే సలహాలకు దేవుడు ఇచ్చే సమాధానాలు

**వివాహం యొక్క కేంద్రీకృతం**

పురుషులకు లోకం చెప్తుంది “ఇది అంతా కూడా నా పెత్తనము నీ సమర్పణ” (హాస్యాస్పదంగా, లోకంలో ఉన్న మగ వాళ్ళు అందరూ చెప్పేది ఇదే ఇక్కడ స్త్రీ వాదం ఒక దేశం నుండి వచ్చింది. కచ్చితంగా ఇదే విషయాన్ని స్త్రీ కూడా బయలు పరుస్తుంది)

 ©2020 Dr. Vance Hardisty

దేవుడు పురుషునికి చెప్పాడు, నా భార్య మేలుకోసం ఇది అంతా త్యాగం చేయటం నా జీవితాన్ని ఫణంగా పెట్టడం మరియు నన్ను నేను తగ్గించుకోవడమే అని.

**వివాహములో నాయకత్వం.**

పురుషులకు లోకం చెప్తుంది "నేను నీకు నాయకుడిని కాబట్టి నీవు నేను చెప్పిందంతా చేయాలి."

పురుషులకు దేవుడు చెప్పాడు "నేను దేవునికి లెక్క చెప్పాలి కాబట్టి నీవు నాకు సమర్పించుకోవాలి నేను నిన్ను సంరక్షించాలి నీ కొరకు పని చేయాలి"

## మీ జీవిత భాగస్వామిని ప్రేమించడం

> ప్రేమ దీర్ఘకాలము సహించును, దయ చూపించును. ప్రేమ మత్సరపడదు; ప్రేమ డంబముగా ప్రవర్తింపదు; అది ఉప్పొంగదు; అమర్యాదగా నడువదు; స్వప్రయో జనమును విచారించుకొనదు; త్వరగా కోపపడదు; అపకారమును మనస్సులో ఉంచుకొనదు. దుర్నీతివిషయమై సంతోషపడక సత్యమునందు సంతోషించును. అన్నిటికి తాళుకొనును, అన్నిటిని నమ్మును; అన్నిటిని నిరీక్షించును; అన్నిటిని ఓర్చును. (1 కోరింది 13:4-7)

వాక్య భాగములో ఈ వచనములు నిస్సందేహముగా ఎంతో శక్తివంతమైన మాటలుగా కనబడుతున్నాయి. జీవితంలో నువ్వు ఏది చేసినా కానీ ప్రేమ లేకపోతే వ్యర్థమే. నీవు ఒకవేళ డజన్లసార్లు బైబిలు చదవచ్చు కొన్నిసార్లు వందలకొద్దీ వచనములను చదివి ఉండవచ్చు, అయితే ఇంకొక్క సారి మీరు దీన్ని చదవాలని అని నేను కోరుకుంటున్నాను. ఈ వాక్య భాగం గురించి మీరు ఎంతగా బోధించగలరు వివరించగలరు లేక ఇతరులకు సలహాలు ఇవ్వగలరు అని ఆలోచించకండి కానీ నీ మనసులో ఉన్నటువంటి నీ భార్య ఊహాచిత్రము లో మార్పు తేవాలని నేను కోరుకుంటున్నాను కాబట్టి ఎప్పుడైతే "ప్రేమ దీర్ఘకాలము సహించను" అని చదివినప్పుడు ప్రేమ నీ పేరు నీ భార్య పేరు పెట్టి ఈ వచనము చదవాలని కోరుకుంటున్నాను. అది ప్రేమ (నీ పేరు) దీర్ఘకాలము సహించను (నీ భార్య పేరు).ఈ విధంగా నీవు చదువుతున్నప్పుడు చదువుతున్న ప్రతి సారి ఆగి నిన్ను నీవు "నేను నా భార్యను ప్రేమించే విధానమ సరియైనదేనా? లేక ఇంకా ఏమైనా మార్చుకోవాల్సి ఉందా?" అని ప్రశ్నించుకోవాలి.

ప్రేమ గురించినటువంటి విధానంలో నీవు పని చేయవలసి వస్తే ఒకసారి దానిని గుర్తించుము.

 ©2020 Dr. Vance Hardisty

***"ఓర్పు"***

అర్థము - అంటే ఇతరులు నీకు చేసేటువంటి గాయములకు తిరిగి ఏ హాని చేయకుండా ఓర్చుకుంటూ ధైర్యముగా వారిని ఎదుర్కొనుట.

అన్వయింపు – నీ భార్య తాను చేయవలసింది చేయకపోయినా ఆమెను నీవు ఇంకా ప్రేమిస్తూ ఉండాలి. ఆమె తాను పరివర్తన చెందవలసిన విధంగా మరియు నీవు అనుకున్న రీతిలో ఎదగ లేకపోయినా కూడా నీవు ఆమెను ప్రేమించాలి. పరిస్థితులు సరిగా లేనప్పుడు నీవు అనుకున్న విధంగా ఆమె నిన్ను చూడలేకపోయినప్పుడు కూడా నీవు ఆమెను ప్రేమించాలి.

***"దయ"***

అర్థము – నీవు నెమ్మదిగా ఉండాలి. అంటే నీ భార్యతో నీవు వ్యవహరించినప్పుడు దయను వాడాలి.

అన్వయింపు - పరిస్థితులు ఎలా ఉన్నా కానీ నీవు మాత్రం కఠినముగా ఆమెతో వ్యవహరించకూడదు. నీ మాటలు మృదువైనవిగా నీ పనులు మంచివిగా దయగా ఆమె యెడల ఉండాలి. నీవు చేసే ఏ పని అయినా ఏ మాట అయినా ఆమెకు భయాన్ని కలిగించకూడదు.

***"అసూయ పడదు"***

అర్థం - నీకు అసూయ ఉండకూడదు. నీవు అసూయ చేతగాని ద్వేషము చేతకాని లేక కోపము చేతకాని నిండి ఉండకూడదు. నీ హక్కులు లేక నీ ఆస్తి వ్యవహారాలలో నిన్ను నీవు ఆమెనుండి బలవంతముగా కాపాడుకొని లేక జాగ్రత్తగా చూచు కొనకూడదు.

అన్వయింపు - ఎప్పుడూ కూడా ఎదుటి వ్యక్తి కోసం మంచి జరగాలని కోరుకోవాలి. ఎదుటి వ్యక్తికి ఏదైనా మంచి జరిగిన మరియు ఇతరుల చేత గౌరవించబడిన, అంటే నీకు అక్కడ గుర్తింపు లేకపోయినా నీవు అది చూసి సంతోషించాలి. ఇక్కడ ముఖ్యమైన విషయం ఏంటి అంటే నీ భార్య నీ ముందు పొగడబడుతుంది.

***"అది ఉప్పొంగదు."***

అర్థం - నిన్ను నీవు మొదట చూపించు కొనకొండుట.

అన్వయింపు - నీ గురించి నీవు చెప్పుకోకుండా నీలోని ప్రేమతో నీ భార్య జీవితం కట్ట బడాలి. ఎందుకంటే నీవు నీ భార్యను ప్రేమిస్తున్నావు మరియు నీవు చేసే పనులను గురించి నీవు చెప్పు కొనలేవు గాని నీవు చేసే పనులు ఇతరులు గుర్తించి వారు నిన్ను పొగిడే విధముగా చేసుకుంటావు.


©2020 Dr. Vance Hardisty

***"గర్వముగా ప్రవర్తింపదు"***

అర్థం - గర్వంతో నీవు ఉప్పొంగవు.

అన్వయింపు - నీవు నీ భార్యను ప్రేమిస్తూ ఉన్నావు కాబట్టి నీ గురించి నీకు ఒక నిజాయితీ గల అంచన ఉంది. దీనికి అర్థం ఏమిటి అంటే నీ లోటుపాట్లను గుర్తించి క్రీస్తు నీ కొరకు చనిపోయి నిన్ను నరకమునకు వెళ్లకుండా చేసిన ఆ విధానమును నీవు తెలుసు కుంటావు. కాబట్టి నీ బలహీనతలో గర్వముగా ప్రవర్తింపక విధేయత కలిగి దేవుడు నీకు ఇచ్చిన వరములు మరియు సామర్థ్యాల విషయంలో దేవునికి మహిమ చెల్లిస్తూ ఉంటావు.

***"ఇతరులను అ గౌరపరచదు"***

అర్థం - నీవు చేయు పనులన్నీ గౌరవంతో కూడి ఉంటాయి.

అన్వయింపు - నీలో ఉన్నటువంటి ప్రేమను బట్టి మరియు నీ అంతరంగ స్వభావాన్ని బట్టి ఎల్లప్పుడూ ఇతరుల యొక్క మంచిని వారి కీర్తిని కాపాడుతావు. నీవు ఇలా ప్రవర్తిస్తావు కాబట్టి నీ భార్య నిన్ను బట్టి గర్వముగా ఉంటుంది.

***"స్వార్థమును చూచుకొనదు."***

అర్థం - నీ గురించి నీవు బయటకి చూపించుకోవాలి అనుకోవు.

అన్వయింపు – నీవు నీ భార్యను ప్రేమిస్తున్నావు కాబట్టి నీ భార్య యొక్క అవసరాల గురించి నీవు చూస్తావు. నీవు ఆమె గురించి ఆమెకు నేను ఎలా సహాయం చేయాలి? నేను ఏమి ఇవ్వాలి? అని ఎప్పుడూ ఆలోచిస్తూ ఉంటావు.

***"త్వరగా కోపపడదు"***

అర్థం – నీకు కోపం తెప్పించడం లేక నిన్ను విసిగించడం కష్టం.

అన్వయింపు - నీకు ఉన్న ఆటు పోటులు, దైనందిన పనులు నీ కొరకు చెప్పబడే మాటలు మరియు సమస్యలు ఎదురైనప్పుడు నీవు కోపము తెచ్చుకోవు గాని నీవు ప్రేమతో నిండి ఉంటావు. కాబట్టి వాటన్నిటినీ సరిచేసుకుంటూ నీ గురించి నీవు ఆలోచించుకుంటూ నీతో ఉన్న వ్యక్తిని కూడా బాధపెట్టకుండా చూసుకుంటావు ఎందుకంటే నీకు తెలుసు వీటన్నిటికంటే పైన దేవుడు ఉన్నాడు ఆయన అన్ని తన ఆధీనములో ఉంచుకుంటాడు అని. కోపము అనేది ఇతరులకు భయాన్ని పుట్టిస్తుంది లేక మీ ఇద్దరి మధ్య సంబంధాన్ని పాడు చేసేదిగా ఉంటుంది మరియు క్రీస్తు ప్రేమ నీ జీవితంలో కనబరచలేవు అని నీవు తెలుసుకుంటావు.

***"అపకారమును మనస్సులో ఉంచుకొనదు"***

అర్థం - చెడు విషయాలను నీవు గుర్తు పెట్టుకొనవు


©2020 Dr. Vance Hardisty

అన్వయింపు - గతంలో నిన్ను బాధ పెట్టిన చెడు సన్నివేశాలు నీవు లెక్కలో పెట్టుకొనవు చెడుకు సంబంధించి నీకు మతిమరుపు ఎక్కువ. పగను నీవు ఉంచుకోనవు గాని ఊరకనే క్షమించి మర్చిపోతావు. నీకు నీ భార్యకు జరిగిన తప్పిధముల మధ్య ప్రేమ వాటన్నిటిని నిరాకరిస్తుంది.

***"దుర్నీతి యందు సంతోషించక సత్యమునందు ఆనందించును"***

అర్థం - సరిగ్గా ఇలాగే చెప్తుంది.

అన్వయింపు - నీ ప్రేమ నీలో సత్యమునందు సంతోషించే మరియు మంచితనము అనే ప్రవర్తనను పుట్టిస్తుంది. అనేకమంది నీతో పోటీ పడి నిన్ను గమనించే వారికి ఒక ఉదాహరణగా ఉంటావు.

***"ఎల్లప్పుడూ భద్రపరుస్తుంది"***

అర్థము - మీ భార్య యొక్క లోటుపాట్లను దాచిపెట్టడం.

అన్వయింపు - ఎవరూ కూడా సంపూర్ణులు కాదు కాబట్టి ప్రేమ అనేది ఒకరి లోటుపాట్లను ఇతరులకు తెలియకుండా కాపాడుతుంది. అంటే వ్యభిచారము లాంటి తప్పులను చేయొచ్చు అని కాదు కానీ భార్య భర్తలుగా మీ ఇరువురి మధ్యలో ఉండేటువంటి గొడవలు గురించి ఇతరులకు అంటే మీ స్నేహితులకు తెలిసేలా చేయకుండుట. అటువంటి సందర్భాలు కేవలము నీకు నీ భార్యకు మధ్యలోనే ఉండాలి. ఎందుకంటే నీవు ఆమెను ప్రేమిస్తున్నావు.

***"ఎల్లప్పుడూ నమ్ముతుంది"***

అర్థం - నీవు ఎల్లప్పుడూ నీ భార్య గురించి మేలైనది చేయ ఆలోచిస్తావు మరియు ఆమె యందు నీవు నమ్మిక ఉంచుతావు.

అన్వయింపు - నీ భార్య ఎల్లప్పుడూ సరియైనదే చేస్తుంది అని నీకు ఆమె మీద ఉన్న ప్రేమ ద్వారా తెలుసుకుంటావు. ఒక్కోసారి అపనమ్మిక కలిగించే పరిస్థితి ఎదురైనా కూడా దాన్ని తిరిగి పునరుద్ధరించు కుంటావు.

***"ఎల్లప్పుడూ నిరీక్షిస్తుంది"***

అర్థం - పరిస్థితులు ఎలా ఉన్నా కానీ నీవు నీ భార్య యందు నమ్మిక ఉంచుతూ సంతోషంతో మరియు నిశ్చయతతో ఆమె యందు విశ్వాసముంచుతావు.

అన్వయింపు - నీవు అనుకున్నవన్నీ జరగనప్పుడు కూడా నీ భార్య జీవితంలో దేవుడు తన పని మొదలు పెడతాడు అని తన కుమారుని స్వరూపంలోనికి ఆమెను మారుస్తాడు అని నీవు నిరీక్షించుట.


©2020 Dr. Vance Hardisty

***"ఎల్లప్పుడూ భద్రపరుస్తుంది"***

అర్థం - నీ భార్య తన నమ్మకాన్ని ఉంచే ఒక దృఢమైన వ్యక్తివి నీవు. ఆమె కొరకు నీవు ఎల్లప్పుడూ నిలబడతావు.

అన్వయింపు – ఎన్నో ఆటుపోట్లు సమస్యలు ఇరుకులలో ఇబ్బందుల మధ్య నీ భార్య కొరకు నీకున్న ప్రేమను బట్టి "నా భార్య కొరకు ఎల్లప్పుడూ నేను ఉన్నాను అనే నమ్మకం కలిగించే వ్యక్తిగా ఏదో ఒకరోజు ఉంటాను" అని చెప్పడం.

ఇప్పుడు ఒక చార్టు తీసుకొని తర్వాత పేజీలో రెండు విషయాలు మీరు చేయాలి.

***మొదటిది*** - దేవుని సన్నిధిలోకి వెళ్ళి కూర్చొని ప్రేమ గురించి చెప్పబడిన వీటన్నిటి విషయంలో నీ పరిస్థితి ఎలా ఉందో నిన్ను నీవు సరిచూసుకో.

***రెండవది*** – నీవు నీ భార్యతో కూర్చొని మీ ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసి నీకు అభ్యంతరం కలిగించే వాటిని పక్కనపెట్టి, నీ భార్యను ఈ ప్రేమకు సంబంధించిన విషయాలలో నీవు ఎలా ఉన్నావో ఆమెను చెప్పమని అడగండి మరియు ఆమె చెప్పే ప్రతి దానినీ వినండి రాసుకోండి గాని మిమ్మల్ని మీరు నిరూపించుకోవడానికి ప్రయత్నం చేయొద్దు. ఆమె చెప్పడం ముగించిన తర్వాత ఆమెకు వందనాలు చెప్పండి. ఆమెను ప్రేమిస్తున్నానని చెప్పండి. తర్వాత దేవుని సన్నిధిలోకి వెళ్లి దేవుని కూడా నీవు సరి చేసుకోవలసిన విషయాలలో నిన్ను సరిచేయమని నీ భార్యను ఇంకా ఎక్కువగా ప్రేమించడానికి సహాయము చెయమని దేవుని అడగండి.


©2020 Dr. Vance Hardisty

| 1 కోరింథి 13 | దాని అర్థం | 1 – అసలు బాగలేదు<br>10 – బాగా ఉంది | 1 – అసలు బాగలేదు<br>10 – బాగా ఉంది |
|---|---|---|---|
| ఓర్పు | దీర్ఘశాంతము కలిగి తప్పులను భరిస్తుంది | | |
| దయ | కఠినముగా కాకుండా దయ కలిగిన మాటలు | | |
| అసూయ పడదు | ఎదుటి వ్యక్తి యొక్క మేలును కోరుతుంది | | |
| అది ఉప్పొంగదు | నిన్ను నీవు ముందు చుపించుకొనక, నీ భార్యను చూపించుట | | |
| గర్వముగా ప్రవర్తింపదు | అహంకారివి కాకుండ నీ భార్య యెడల నిజమైన ఉద్దేశ్యము కలిగియుండుట | | |
| ఇతరులను అగౌరపరచదు | నీ భార్యను నువ్వు గౌరవించి తన పేరుని కాపాడటం | | |
| స్వార్థమును చూచుకొనదు | తన గురించి అలోచించు కొనక ఇతరుల మీద కేంద్రీకృతం చేయట. | | |
| త్వరగా కోపపడదు | విషయాలన్నిటినీ నీవు వెనుకకు సెట్టి దేని గురించి పెద్దగా బాధ పడకుండా ఉండటం. | | |
| అపకారమును మనస్సులో ఉంచుకొనదు | నీవు త్వరగా క్షమించి మర్చిపోతావు | | |
| దుర్నీతి యందు సంతోషించక సత్యమునందు ఆనందించును | మీ భాగస్వామి యొక్క తప్పులను క్షమించి మంచి కొరకు ఎదురు చుచుట | | |
| ఎల్లప్పుడూ భద్రపరుస్తుంది | ఇతరుల పొరపాట్లను రహస్యంగా ఉంచుట. | | |
| ఎల్లప్పుడూ నమ్ముతుంది | ఎదుటివారు చేసేది నీవు చూచి సరైనది అని నమ్ముట | | |
| ఎల్లప్పుడూ నిరీక్షిస్తుంది | భవిష్యత్తును నీవు నిజముగా చూస్తావు. | | |
| ఎల్లప్పుడూ భద్రపరుస్తుంది | అటు పోటుల లో కూడా నిలుస్తావు. | | |


©2020 Dr. Vance Hardisty

## షరతులు లేకుండా ప్రేమించుట


షరతులు లేకుండా ప్రేమించుట అనేది చాలా చాలా కష్టమైన పని. ఇది సులభమే అని చెప్పాలని ఉంది కానీ చెప్పలేను. నీవు యేసు క్రీస్తు ప్రభువునకు నీ జీవితాన్ని సమర్పించి ఆయనను అనుసరిస్తూ ఆయన ప్రేమించిన విధముగా నీ భార్యను నీవు ప్రేమించడానికి చూస్తున్నా గాని కొన్ని కొన్ని సార్లు మనలో ఉన్నటువంటి చెడ్డపైనా పాపపు అలవాటు దాని యొక్క పంజాను మనమీద విసురుతూ ఉంటుంది. కాబట్టి మనం అనుకున్నట్టుగా చేయలేక పోతున్నాము మరియు దేవుడు మనలను పిలిచిన పిలుపుకు తగినట్లుగా జీవించలేక పోతున్నాము.

ఏది ఏమైనా కానీ నీవు చేయవలసిన కొన్ని విషయాలలో సులభముగా చేసుకోగలగడానికి క్రీస్తు మీకు ఇచ్చినటువంటి జ్ఞానము చొప్పున నీ మనసును మీరు తర్ఫీదు చేసుకోవచ్చు.



## నీవు ఏమి ఆలోచిస్తూన్నావు

ఒక మూడు నెలలు ఒక్కొక్క వారం చొపున ఇప్పటివరకు మీరు నేర్చుకుంటున్న విషయాలు గురించి దేవుని యొక్క వాక్య సత్యాలను నీ హృదయములోనికి చొచ్చుకొనులాగున అధ్యయనం చేయడం ప్రారంభించాలి. ఆ నేర్చుకున్న సత్యాలు నీవు నీ భోధ విషయంలో ఉండవలసిన బాధ్యతకు చిహ్నాలుగా సూచించాలి.



## నీవు ఏమి చెప్పాలి

### *1. నీ హృదయాన్ని పంచుకో*

వాక్యము: ఇప్పుడు నా ప్రియుడు నాతో మాట్లాడు చున్నాడు, లెమ్ము నా ప్రియురాలా నా సుందరవతి నాతో కూడా రమ్ము – పరమగీతం 2:10


©2020 Dr. Vance Hardisty

ఇది నీ ఆంతర్యమును గూర్చినది. ఎందుకంటే నీవు కఠినమైన వాడావుగా ఉండకూడదు. అంటే నీవు నీ భార్యకి నాయకుడుగా, అధికారిగా, పాలకుడిగా ఉండకూడదు, ఎందుకంటే ఇది ఆమెకు హాని కలిగించేదిగా ఉంటుంది.

అయితే నీ భార్యతో నీవు అసలు చెప్పవలసింది ఏమిటి? నీ భార్యతో నీవు చెప్పవలసింది నీ దినములో ఏమి జరిగింది, నీవు ఏమి అనుకుంటున్నావు, నీ భయాలు, మీ ఆనందములు, మీ భావోద్వేగాలు, మరియు నీ హృదయం అంతా ఆమెకు చెప్పవలెను. తర్వాత నీవు చేసే పని గురించి నీకు అంతా తెలీదు నీ భార్య నీ కంటే జ్ఞానము కలిగి ఉన్నది. కాబట్టి ఆమె యొక్క ఉద్దేశం కొరకు సలహా అడగవలెను. ఎందుకంటే నీకు తెలిసిన విషయం గురించి ఆమెకి ఇంకోలాగా ఉద్దేశం కలిగి ఉండవచ్చు. కాబట్టి ఆమె చెప్పే ఉద్దేశ్యం కొరకు నీవు వినవలెను. అప్పుడు నీ దినము గురించి ఆమెకు చెప్పి, ఆమె దినం ఎలా గడిచిందో ఆమె చెప్పే విషయాలన్నిటిని ఓపికగా వినవలెను గానీ మధ్యలో మాట్లాడి ఆమెను భయ పెట్టవద్దు.

ఇక్కడ ఒక విషయం గుర్తు పెట్టుకోవాలి ఏంటి అంటే నీవు ఏం చెప్తావు అనేదానికంటే ఎలా చెప్తావు అనేది ప్రాముఖ్యమైన విషయం. నీ భార్యతో నీవు సంభాషించినప్పుడు పరమగీతములలో చెప్పబడినట్లుగా, నీ మాటలు సుతిమెత్తనివిగా, తీయనివిగా, కృపతో కూడినవిగా ఉండాలి.

ఇలా చేయడం నీకు సమస్యగా అనిపిస్తే, నిన్ను నీవు ఎందుకు నిజాయితీగా హృదయపూర్వకముగా ఆమె దగ్గర ఉండలేకపోతున్నాను అని ప్రశ్నించుకో, ఎందుకంటే ఆమె నీ భార్య నీ భాగస్వామి కాబట్టి. ఇంకా ఒకవేళ నీకు బాధ కలిగిందా? నీకు కోపం కలిగిందా? ఒకవేళ నమ్మలేని పరిస్థితి ఉందా? అలా అయితే ఈ విషయాల గురించి ఒకసారి మీ ఇద్దరి సంబంధము సరి చేసుకొని, దాని నిమిత్తము పని చేయవలెను.

మొత్తానికి నీవు నీ భార్యను ప్రపంచంలో చాలా ప్రత్యేకమైన స్త్రీగా ప్రతిరోజు చూడాలి.

## 2. తరచూ క్షమాపణ చెప్పుట

వాక్యము: నా అతిక్రమములు నాకు తెలిసేయున్నవి నా పాపం ఎల్లప్పుడూ నా యెదుట నున్నది. కీర్తనలు 51:3

కావున నీవు బలిపీఠము నొద్ద అర్పణము నర్పించుచుండగ నీ మీద నీ సహోదరునికి విరోధం ఏమైనను కలదని అక్కడ నీకు జ్ఞాపకము వచ్చిన యెడల. (మత్తయి 5:23)

 ©2020 Dr. Vance Hardisty

> మీ పాపములను ఒకరితోనొకరు ఒప్పుకొనుడి, మీరు స్వస్థత పొందినట్లు ఒకని కొరకు ఒకరు ప్రార్థన చేయుడి. నీతిమంతుని విజ్ఞాపన మనఃపూర్వకమైనదై బహు బలము గలదై యుండును. (యాకోబు 5:16)

ప్రతి సమస్యకు ఇద్దరు వ్యక్తులు ఉంటారు, అది చిన్న సమస్య అయినా గాని పెద్ద సమస్య అయినా కానీ. అయితే కుటుంబం అనగానే పిల్లలు కూడా ఉంటారు. కాబట్టి మీకు వచ్చే సమస్యలలో మీరు చేసుకునే వాధములలో మీ పిల్లలు మిమ్ములను గమనిస్తూ ఉంటారు. మీ కోపాలు, మీ ఆవేశాలు వారి జీవితాల మీద ప్రభావం చూపిస్తాయి. మరియు వారు మిమ్మలను గమనిస్తూ ఉండటమే కాకుండా మీరు చేసిన తప్పిదములను బట్టి క్షమాపణ అడగడం కూడా గమనిస్తూ ఉంటారు. ఆ విధముగా వారు పెరిగి పెద్దవారై వారికి కుటుంబాలు ఏర్పడినప్పుడు ఈ పరిస్థితి వారికి ఎదురైనప్పుడు మాదిరి చూపించినట్లుగా మీరు అవుతారు.

నీవు ఒక వేళ క్షమాపణ అడుగవలసిన అవసరం ఉన్నప్పుడు, ఈ క్రింది విధముగా అడగాలి

- "నేను తప్పు చేశాను, దయచేసి నన్ను క్షమించు"
- "ఇది నా తప్పే….."
- "అలా ఎందుకు చేశాను అంటే……" (ఇలా చెప్పినప్పుడు ఎలాంటి సాకులు చెప్పకుండా లేక నీ భార్య మీద అభియోగాలు మోపకుండా చూసుకోడానికి దోహదపడుతుంది)

నీవు ఏది చెప్పినా, ఎలా చెప్తున్నావు అనేది చాలా ముఖ్యమైన విషయమని గుర్తు పెట్టుకోవాలి అని, మరల మీకు చెప్తున్నాను. "మృదువైన మాట కోపమును చల్లార్చును (సామెతలు 15:1)". మీరు చెప్పేటువంటి క్షమాపణలతో కూడినటువంటి నీ మాటలు నీ భార్య నమ్మాలి అంటే మూడు విషయాలు ఇక్కడ ఉన్నాయి.

- *మృదువైన స్వరం*. అంటే ఏంటో నీకు తెలుసు ఇది దయ కలిగి, మంచి పనులతో కూడిన కరుణించ తగిన విధముగా ఉంటుంది.
- *ప్రేమతో కూడిన చూపు*. నీ భార్య కొరకు నీ ముఖము మరియు మీ కండ్లు ప్రేమను కనబరచాలి.
- *అనుకూలమైన శరీర స్థితి*. నీ చేతులను లేక కాళ్లను ఆమెకు చూపించకూడదు.

క్షమాపణ కోరే ప్రతి సారి నీ భార్య కూడా నీకు క్షమాపణ చెప్పాలని కోరుకోవద్దు. ఆ విషయాన్ని పరిశుద్ధాత్మ దేవునికి అప్పగించి తానే ఆమె జీవితంలో పని చేయు లాగున పరిశుద్ధాత్మకు విడిచిపెట్టండి.

ఒకవేళ ఇలా చేయడం కష్టంగా అనిపిస్తే క్రింద చెప్పే వాటిలో ఏదో ఒక దానిలో మీ జవాబులు కనుగొనవచ్చు:.


©2020 Dr. Vance Hardisty

***తప్పిదము*** **-** ఒకవేళ నీ భార్య తప్పు చేసింది అని నువ్వు నమ్మితే అప్పుడు క్షమాపణ చెప్పడం నీకు కష్టంగా ఉంటుంది. ఎటువంటి వాదన ఒక వ్యక్తి యొక్క తప్పిదము కాదు. కాబట్టి ఇద్దరి బాధ్యత లోనే ఈ తప్పిదం జరుగుతుంది. ఇందులో మీ పాత్ర ఏమిటి?

***గర్వము*** **-** ఒకవేళ నువ్వు క్షమాపణ కోర లేకపోవడానికి నీ గర్వము నీకు అడ్డు వస్తుందేమో? నీవు అన్ని రకాలైన సాకులు చెప్పవచ్చు నీ భార్య నిన్ను నొప్పించే లాగా ఇలా చేసింది అలా చేసింది అని మరియు నా తప్పేమీ లేదు అంతా ఆమె వైపే ఉంది అని చెప్పవచ్చు. వాళ్ళు ఏం చేశారు అనేది కాదు, నీవు స్పందించేలాగా నీకు ఏం చేశారని అనేది కూడ విషయం కాదు గాని, ఆ వ్యక్తిని మార్చాలి అంటే నీవు చేసిన తప్పు మీద నీ మనసు ఉంచి, దానిని ఒప్పుకోడానికి సిద్ధపడు.

***గౌరవము*** **-** నీవు క్షమాపణ చెబితే నీ భార్య నిన్ను గౌరవించదు ఏమో అని భయపడుతున్నావా? అలా వ్యతిరేకముగా ఆలోచించడం నిజమే అయితే నీవు నాయకత్వములో ఉన్నావు కాబట్టి నీవు తప్పు చేశానని కానీ మరియు క్షమాపణ కాని చెప్తే నీ భార్య యొక్క మరియు నీకు తెలిసిన వారందరి యొక్క గౌరవాన్ని నీవు పోగొట్టుకుంటావని అనుకోవచ్చు. కానీ నీవు నాయకత్వములో ఉన్నావు కాబట్టి ఇలా చేయడం వలన మాదిరి చూపించిన వాడవు అవుతావు.

***దేవునితో సంబంధము*** **-** ఏదైనా ఒక విషయంలో నీవు క్షమాపణ చెప్పలేని పరిస్థితిలో క్షమాపణ చెప్పగలిగితే మీ ఇద్దరి మధ్య ఉన్నటువంటి సంబంధానికి మెరుగు దిద్దుకునే అవకాశం వస్తుంది. ఇది ఒక విధముగా దేవునితో నీ సంబంధానికి ఎలాంటి అవాంతరం కలగకుండా సరిచేసుకునే విధముగా ఉంటుంది.

***స్వస్థత*** **-** నీవు చెప్పే క్షమాపణ కానీ ఒప్పుకొనే తప్పిదము కానీ అది ఎంత కష్టమైనా సరే నీకు నీ భార్యకు మధ్య ఉన్న సంబంధానికి స్వస్థత చేకూరుతుంది. ఇక్కడ ప్రశ్న ఏంటి అంటే, దేవుడు నిన్ను పిలిచిన పిలుపుకు తగిన విధముగా పరిపక్వత కలిగిన వాడవై నిన్ను నీవు తగ్గించుకోవడానికి సిద్ధముగా నున్నావా.

చివరిగా ఈ క్షమాపణ కోరడం అనేటువంటిది మీ వివాహములో గౌరవాన్ని పెంపొందిస్తుంది. వివాహం యొక్క విలువ పెరుగుతుంది, మీ పిల్లలకు మాదిరి కలిగిస్తుంది మరియు ఇంట్లో సమాధానాన్ని అభివృద్ధి పరుస్తుంది. కాబట్టి క్షమాపణ అనేటువంటిది ఎటువంటి సమస్యలైనా శక్తివంతముగా ఎదుర్కోవడానికి సహాయం చేస్తుంది.


©2020 Dr. Vance Hardisty

**3. ‘‘నేను నిన్ను ప్రేమిస్తున్నాను” అని చెప్పండి.**

వాక్యము – 1 కొరింధి 13

ప్రతి ఒక్కరి కార్యాచరణ వారి మాటల మీద ఆధారపడి ఉంటుంది. అవును, మీరు చేసే పనులు మాటల కన్నా గట్టిగా మాట్లాడుతాయి, అయితే మీరు చేసే పనులు మీ హృదయములో నుండి వస్తువుంటే మీ మాటలు కూడా అంతే ఉంటాయి.

చాలాసార్లు మీరు ఊరికే అలా “నేను నిన్ను ప్రేమిస్తున్నాను” అని చెప్పవచ్చు. అలా చెప్పడం చాలా మధురంగా ఉంటుంది, సులభముగా ఉంటుంది, మరియు చెప్పాల్సిన దానికి సరిగ్గా ఉంటుంది. ఏది ఏమైనా నేను నిన్ను ప్రేమిస్తున్నాను అని చెప్పడానికి కొన్ని ఇతర మార్గాలు కూడా ఉన్నాయి కాబట్టి మిరు ఈ మాటలు రోజువారీగా చెప్పె మాటలుగా చెప్పకుండ ఇలా చెప్పండి.....

- “నేను నిన్ను ప్రేమిస్తున్నాను *ఎందుకుంటే......*” ఆమెలో నీకు నచ్చిన సంగతి గురించి చెప్పండి.
- “నేను ఆమెను ప్రేమిస్తున్నాను” ఇలా మీ పిల్లలకు లేదా మీ స్నేహితులకు మీ భార్య వింటుండగ చెప్పాలి. అలా చెప్పడం ఇతరులకు చాలా అర్థాన్ని ఇస్తుంది.
- “నేను ఆమెని ప్రేమిస్తున్నాను *ఎందుకంటే.......*” ఆమె మరియు ఆమె గురించి నీకు నచ్చిన అద్భుతమైన సంగతి గురించి మాట్లాడాలి. మరల ఇది మీ భార్య వింటుండగా మీ స్నేహితులకు మరియు మీ పిల్లలకు చెప్పాలి.

“నీవు నన్ను ఎందుకు ప్రేమిస్తున్నావు?” అని నీ భార్య నిన్ను అడిగితే ఆమెకు ఎందుకు ప్రేమిస్తున్నావు అది అంతా చెప్పాలి.

“నేను ఆమెను *ఎందుకు* ప్రేమిస్తున్నాను?” అని నిన్ను ఎవరైనా అడిగితే నీ భార్యను గురించిన అన్ని విషయాలు ఇతరులకు చెప్పులాగున మీకు తెలిసి ఉండాలి.

ఈ విషయాలన్నీ చెప్పులాగున నీకు తెలిసి ఉండాలి. ఇవి అన్నీ కూడా ప్రేమతో చెప్పాలి మరియు నిజాయితీగా మాట్లాడాలి. సంతోషంగా, మృదువుగా, పెద్దగా, తీయగా అయితే ఎల్లపుడూ ప్రేమతో చెప్పవలెను.

నీవు నీ భార్యను ప్రేమిస్తున్నావు అని చెప్పడానికి నీకు సమస్యగా ఉందా? అయితే ఈ క్రిందివి నిన్ను ఆపవచ్చు....

- *హానికరుడవుగా నీవు ఉండకూడదు.* ఒకే నాకు అర్థం అవుతుంది కాబట్టి, హానికరం అనేది గొప్ప మరియు ఆశీర్వాద కరమైన వివాహానికి తాళం లాంటిది.
- *నీ భార్యకి నీవు ఎక్కువగా చెప్పక పోవుట.* సరే, అయితే ఈ విషయం చెప్పడానికి ఇది సరియైన మరియు తరచు చెప్పడానికి సమయం.

మీ భార్య గురించి నీకు ఇష్టం లేని విషయాలు ఏమైనా ఉన్నాయా అయితే అదే నీవు నీ భార్యను ప్రేమిస్తున్నానని చెప్పడానికి సమస్యగా ఉందా? నీ భార్యలో నీకు నచ్చిన విషయాల మీద మనసు పెట్టి వాటి గురించి ఆమెతో మాట్లాడుతూ ఉండండి.

చాలా మంది పురుషులకు వలె మీరు కూడా మాదిరి లేనివారుగా ఉన్నరా? అయితే మీ భార్య మరియు పిల్లల కోసం మీలో మార్చుకోవాల్సిన విషయాలకు ఇదే సరియైన సమయము. మీరు సరిచేసుకొని ఇలాంటి సులభమైన మాటలను మీ భార్యకు పిల్లలకు చెప్తూ మీ సంబంధాలను బాగు చేసుకోవడానికి మొదలుపెట్టండి.



## నీవు ఏమి చేయాలి?

వాక్యము: 1 కోరింధి 13

నీవు ఎవరినైనా ప్రేమిస్తే నీవు ప్రేమతో కూడిన విషయాలు ప్రేమకు సంబంధించిన విధంగా ప్రేమతో చేస్తావు. అలా చేయవలసిన పనులు ఏంటి?

### 1. నీ హృదయము ఆమె కోసం మాత్రమే

కొన్నిసార్లు శారీరకముగా వివాహ జీవితంలో నమ్మకముగా ఉండటం సులభంగా ఉంటుంది కానీ నీ హృదయం మాత్రం నీ భార్య కొరకే అన్నట్టు నీ ప్రేమ అంతా ఆమె మీద ఉండదు. ఏ పురుషుని కైతే తన భార్య మీద ప్రేమ ఉంటుందో తాను ఈ పనులు చేస్తాడు:

- నీవు నీ పిల్లలు ఎదుట ఇతరుల యెదుట నిజాయితీగా నీ భార్యతో ఉంటావు. నీ పనులు నీ మాటలు ఇతరులకు నీవు పెండ్లి చేసుకున్న నీ భార్య, ఆమె ఒక అద్భుతమైన వ్యక్తి అని ఇతరులకు చెప్తూ ఉంటాయి. ఇంతకు ముందు నీ మాటలు ఎలా ఉండాలి, ఎలా మాట్లాడాలి అని మనము చూసాము. అయితే ఎటువంటి పనులు చేయాలి అనేది ఈ ప్రేమ చూపిస్తుంది.

 ©2020 Dr. Vance Hardisty

ఎప్పుడైతే నీవు ఒక పెద్ద సమూహంలో మాట్లాడుతూ ఉన్నపుడు నీ భార్య అక్కడికి వచ్చినపుడు, ఆమె వైపు తిరిగి ఆమెను పలకరిస్తారు. ఆమె అక్కడ నుండి వెళ్ళిపోతునప్పుడు నీ కండ్లుతో ఆమెతో మాట్లాడుతావు. నీవు ఏదైనా పని చేస్తున్నపుడు నీ భార్య అక్కడికి వస్తే నీవు చేస్తున్న పనిని పక్కన పెట్టు ఆమె భుజము మీద చేయి వేసి ఆమెను పలకరించాలి. ఆమె చేయి పట్టుకొని ఆమె ప్రకన కూర్చున్నపుడు నీవు ఆమె వైపు ప్రేమ చూపించాలి. ఇవి అని కూడా చిన చిన్నవిగా అంతగా గుర్తించతగిన వంటివిగా అనిపిస్తాయి కానీ అవే నీ పిల్లలు నీ స్నేహితులు నీ కుటుంబ సభ్యులు, మీ ఇద్దరి మధ్య ఉన్న ప్రేమ భాషను చదివేలా కనబరుస్తాయి.

- ఎప్పుడైతే నీవు ఇతరులతో ఉంటావో, మీరు ఉన్న గదిలోకి ఒక అందమైన స్త్రీ నడుచుకుంటు లోపలికి వచ్చినప్పుడు, నీవు ఆమెను చూసిన విధము లేక నీవు నీ భార్యను చూసిన విధము వారు గమనిస్తూ ఉంటారు, అంటే ఇతర స్త్రీని మరియు నీ భార్యను నీవు ఎలా చూస్తున్నావు అని వారు గమనిస్తారు. నీవు చూసే ప్రేమతో కూడిన చూపులోని మెరుపు కేవలము నీ భార్య కోసము మాత్రమే ఉండాలి.

పురుషులారా, ఒక అందమైన స్త్రీని చూడకుండా ఉండడము కష్టతరం, దేవుడు మనలను అందమైన వాటికి ఆకర్షించబడేలాగ చేశాడు. అయితే దేవుడు కొన్ని షరతులు కూడా పెట్టాడు. మన అందరికీ తెలుసు మన వివాహానికి మించి ఎటువంటి శారిరక సంబంధం కలిగి ఉండకూడదు అని... అయితే యోబు 31:1 “నేను నా కన్నులతో నిబంధన చేసికొంటిని కన్యకను నేనీలాగుచు చుచుధును?”. మరియు దీనిని అనుసరిస్తూ యేసు ప్రభువు కూడా మత్తయి 5:28 లో కూడా ఇలా చెప్పాడు “నేను మీతో చెప్పునదేమనగా ఒక స్త్రీని మోహపు చూపుతో చూచు ప్రతివాడు అప్పుడే తన హృదయమందు ఆమెతో వ్యభిచారము చేసినవాడగును”.

కండ్లు హృదయానికి గొప్ప మార్గముగా కనబడుతోంది. అది సాతానుకి బాగా తెలుసు. పురుషుడు స్త్రీని మోహపు చూపుతో చూడడానికి ఇష్టపడతారు అని శత్రువుకు తెలుసు. అది వ్యక్తిగతంగా లేక ఇంటర్నెట్ ద్వారా అమెరికా, గ్రేట్ బ్రిటన్ మరియు భారత దేశాలలో మూడు శృంగారానికి సంబంధించినవి చూసే దేశములలో ప్రపంచంలో ఈ మూడు ముందంజలో ఉన్నాయి. ఇతర దేశాలు కూడా వీటికి సంబంధించిన సమాచారము మరియు నీలి చిత్రాలుచూసేవిగా ఉన్నాయి. అందులో పాస్టర్లు కూడా అధికముగా ఉన్నారు. అయితే మిమ్ములను దేవుని వాక్యము నుండి ప్రక్కకు తీసుకువెళ్ళడానికి సాతాను ప్రయత్నం చేయదుగాని దేవునిని ప్రధమంగా లేకుండా చేయడానికి ప్రయత్నం చేస్తుంది అని గుర్తుపెట్టుకోవాలి.

ఈ అశ్లీల చిత్రాలు చూడటం అనేది అలవాటుగా మారవచ్చు, మీ మెదడుకు కొంత సమయం ఆనందాన్ని కలిగించే గొప్ప భావోద్వేగాని కలిగించేదిగా ఉంటుంది. కానీ ఇక్కడ సమస్య ఎమిటి అంటే పరిశుద్ధాత్ముడు మన జీవితంలో నివసిస్తూ ఉన్నాడు కాబట్టి మనము చెడు అలవాట్లతో పడిపోకుండా తన మాటలతో, దేవునితొ మన యొక్క సంబంధమునకు హని కలుగకుండా చూస్తాడు.

 ©2020 Dr. Vance Hardisty

చాలా మంది పురుషులు ఈ అశ్లీల చిత్రాలను చూడటం అనేటువంటి అలవాటును మార్చుకోవడం చాలా కష్టం అయినా సరే ఒకపేళ మీరు మార్చుకోవడానికి సమస్య ఎదుర్కుంటూ ఉంటే దానిని అధిగమించడానికి మొట్ట మొదటిగా నీకు ఒక సమస్య ఉంది అని నీవు తెలుసుకోవాలి. రెండవదిగా దేవుని యొద్ద క్షమాపణ అడగాలి. మూడవదిగా నీకు నమ్మకమైన, నిన్ను ఆత్మీయంగా నడిపించే వ్యక్తిని కనుగొనాలి. నాల్గోవదిగా డాక్టర్ కారోలిన్ లేవర ప్రోగ్రాం వ్యాధి వలన కలుగు పరియావసనమును తెలియజేయు 21 రోజుల కార్యక్రమమును నమోదు చేసుకోవాలి. వాక్యపు పునాది కలిగిన శక్తివంతమైన కార్యక్రమం మరియు ఇది మీకు దేవుడు ఇచ్చేటి వంటి సత్యములతో మీమ్ములను మీరు కీడులో పడకుండా దేవునితో తిరిగి సంబంధాన్ని పెంచుకునే గొప్ప అవకాశమును మీకు కలిగిస్తుంది.

**2. ఆమెకు శుభాలు తెలియజేయండి.**

ఇది వేళాకోళంగానో చిన్న విషయంగానో పురుషులు భావిస్తుంటారు గాని, ఇలా చేయడం వలన చాలా తేడాను గమనించవచ్చు. ఇద్దరి మధ్య సంబంధాలను పెంచుకోవడం కోసం మొట్ట మొదటిగా చేయవలసిన విషయముగాను, ఇద్దరి సంభాషణలకు ఇది అనుకులంగాను ఉంటుంది. ఒకవేళ మీకు వివాహం అయ్యి ఆరు రోజులు కావచ్చు లేక అరవై సంవత్సరాలు కావచ్చు కానీ ఇలా చేయడము అలవాటుగా చేసుకోవాలి.

ఎప్పుడు *నీ భార్యకు నీవు శుభములు తెలియచేయాలి?* నీవు లేచినప్పుడు, నీవు నీ పనికి వెళ్ళునప్పుడు, నీవు ఒకడిపే బయటకు పెళ్లినప్పుడు, సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చినప్పుడు, ఒకపేళ నీవు చర్చి దగ్గర ఉంటే ఆమె అక్కడడకి వచ్చినప్పుడు ఆమెకు శుభములు తెలియజేయాలి.

*ఆమెకు శుభములు తెలియచేసేటప్పుడు ఏమని చేప్పాలి?* నీవు ఆమె కళ్ళలోకి చూస్తూ "నేను నిన్ను ప్రేమిస్తున్నాను" ఇంకా "నేను నిన్ను ఎంతగానో మిస్ అయ్యాను" , "నిను చూడడం నాకు చాలా సంతోషంగా ఉంది" , "హేయ్ నువ్వు తిరిగి ఇంటికి వచ్చావు", "ఇంటికి వచ్చి నిన్ను చూడడము ఎంత మంచి అవకాశము". ఇవి అన్ని కూడా సరిగా చెపినట్లైతే మీ వివాహ జీవితం ఎల్లపుడూ క్రొత్తదిగా ఉంటుంది.

పురుషులు ఇలా అనవచ్చు, ఎంటి ఎప్పుడు ఆమెని చూస్తూ ఉంటాను కదా? నేను ఆమెను ప్రేమిస్తున్నాను అని ఆమెకు తెలుసు కదా? ఎందుకు ఆమెకు ఎప్పుడు ప్రేమిస్తున్నాను అని చెప్పాలి?. ఎందుకు ఇలా చెప్పాలి అంటే నీ వివాహనికి నీవు ఎంతగానో విలువని ఇస్తున్నావు కాబట్టి మరియు నీకు ఎంత అద్భుతమైన వివాహ జీవితం ఉందో నీ పిల్లలకు తెలియజేయాలి అని కోరుకుంటున్నావు కాబట్టి మరియు నీ వివాహము ఎప్పుడు ఉత్సాహ భరితంగా, క్రొత్తదిగా ఉండాలి అని కోరుకుంటావు కాబట్టి ఇలా నీవు ప్రతిసారి చేప్పాలి.


©2020 Dr. Vance Hardisty

ఇంకా ఏదైనా చేయడానికి ఉందా? అవును ఉంది నీవు బయటకు వెళ్లినప్పుడు లేక తిరిగి వచ్చినప్పుడు శుభము తెలియజేసే భాగములో నీవు నీ భార్యకు ముద్దు ఇవ్వొచ్చు మరియు హత్తుకొవచ్చు. కొన్ని సంప్రదాయాలలో బహిరంగముగా ముద్దు పెట్టుకోవడం, హత్తుకోవడం చేయరు అని నేను తెలుసుకున్నాను కాబట్టి మీ ఇంట్లోనో లేక ఒక ప్రత్యేకమైన రహస్య స్థలములో మీరు మీ భార్యకు శుభములు తెలియ చేయులాగున చూసుకోండి. అయితే బహిరంగ స్థలములో ఉన్నపుడు నీ భార్య చేతిని పట్టుకొని ఆమె భుజము మీద చేయి వేసి ప్రేమగా దగరికి తీసుకోవాలి. పురుషులు ఇది మీరు కచ్చితంగా చేయాలి ఎందుకు అంటే మీ పిల్లలు మరియు వారి పిల్లలు కొరకు మీరు ఇది చేయాలి.

ఉదయమున ఆమెకు మాటల ద్వారా, హత్తుకొనుట ద్వారా శుభములు తెలియజేసేటప్పుడు కొన్ని నిముషాలు ఆమెతో గడపాలి. ఆ సమయములో దినములో ఆమె ఏమి చేయబోతుందో దాని గురించి ఆమెతో మాట్లాడాలి మరియు ఆమె చేప్పే దానిని జాగ్రత్తగా విని గుర్తుపెట్టుకోవాలి.

సాయంత్రం ఆమెకు మరల శుభములు తెలియజేసేటపుడు ఆమెతో పది పదిహేను నిమిషాలు కూర్చొని ఆమె దినము ఎలా గడిచిందో అడగాలి. నీవు ఆ రోజు ఎంత అలసిపోయావు అనేది విషయంగా ఉండకూడదు గాని ఆమెతో కూర్చొని మీ ఫోను మీ టీవి ఆపివేసి ఆమె వైపు చూస్తూ, ఆమె పంచుకునే విషయాలకు చెవియొగ్గాలి మరియు ఆమె చెప్పే విషయము గురించి ప్రశ్నలు అడుగుతూ, జాలి చూపుతూ, తల ఊపుతూ, నవ్వుతూ, ఆమెతో మాట్లాడాలి ఆ తరువాత కలసి మీరు మీ రాత్రి భోజనం చేయవచ్చు.

ఇవి అన్ని కూడా మీ భార్యకు నీవు శుభములు తెలియచేసే విధానంలో భాగంగా ప్రతి రోజు చేస్తూ మీరు దేవుని పిలుపును బట్టి ఆయన యొద్దకు వెళ్లే వరకు ఇప్పటి నుండి పాటించాలి.

### 3. వినండి

వినడం అనేటు వంటిది ఒక కళ. అవును దానిని సరిగ్గా చెయండి. అలా చేయడం ద్వారా నీ భార్య నిన్ను ఎంతగానో ప్రేమిస్తుంది. అలా గాని నీవు చేయకపోతే ఆమె చేపేది నీవు ఎంత విన్నా నీ సమయము అంతా నీవు వృధా చేసినట్టే. మీ భార్య భావోద్వేగంతో కూడిన స్పందనను ఆమె మాట్లాడేటప్పుడు నీ నుండి కోరుకుంటుంది. నీవు అలా చేయ కలిగినప్పుడు ఆమె నీ ప్రేమను పొందుకుంటుంది. అయితే ఎప్పుడైతే పురుషుడు తన భార్య చేప్పేదానిని వినడానికి నిరాకరిస్తాడో అది తన భర్త తనను ప్రేమించటం లేదు అనే దానికి గుర్తుగా ఆమె భావిస్తుంది.

ఇది వినడానికి పిచ్చిగా అనిపించవచ్చు మీ యొక్క పురుష స్నేహితులు అందరూ కూడా దీనిని కొట్టి వేయవచ్చు మరియు ఆ విషయాన్ని గురించి అంతగా మాట్లాడక పోవచ్చు కానీ అలా మాట్లాడటం ద్వారా అలసిపోతారు కానీ చాలా మంది స్త్రీలు అలా కాదు. మీ భార్యలకు అడ

స్నేహితులు ఉండటము చాలా అవసరము. ఇది కూడా ఆమె వారి గురించి మాట్లాడినప్పుడు నీవు ఓపికగా ఆమె చేప్పేదానిని వినాలి. అయితే ఎలా వింటావు?

***ఆనుకోను*** - నీ భార్య శరీరమును ఆనుకోని ఆమెతో కూర్చొని నీ మొత్తం శరీరపు ధ్యాసను ఆమె వైపు త్రిప్పి వినాలి. ఈ శరీరపు భాష "నీవు చెప్పేదానికి నేను ఆసక్తిని చూపిస్తున్నాను" . అని చెప్తుంది. చాలా మంది వ్యాపారం చేసే వాళ్ళు, వారు అమ్మేదాని గురించి ఎక్కువగా మాట్లాడుతారు. అయితే చాలా మంది పురుషులు వారి భార్యలను కూడా ఇలా వ్యాపారస్తులకు పోలుస్తారు. వారిలో ఒకరిగా మీరు ఉండవద్దు.

***ఇష్టంగా*** - నీవు అనుకోవచ్చు నీవు వినాలి అనుకున్నది ఆమె చెప్పాలి అని అయితే ఆమె నీ భార్య , దేవుడు తన రాజ్య సంభందపు పనిలో ఆయన నీకు ఇచ్చిన భాగస్వామి, స్త్రీ తన జీవితాన్ని నీతో పంచుకునే మరియు నీ పిల్లలను పెంచే నీ సహాయకురాలు. కాబట్టి ఆమె నీతో పిల్లల గురించి, ఉతక వలసిన నీ బట్టలు గురించి, ఒకవేళ ఇంటి ప్రక్క వారితో సమస్య ఉంటే వారి యొక్క విషయాలు, ఆమె నీతో చేప్పినప్పుడు, ఆమె చెప్పే ప్రతి చిన్న మాటను వినాలి అని మరచిపోవద్దు.

***ఆమె మాట విను*** - ఆమె చెప్పేది వినేటప్పుడు కేవలము ఆమె చేప్పే మాటల మీదనే ఆసక్తి చూపకుండా అమె నిజంగా ఎమి చెప్తుంది వాటి అర్ధం ఏమిటి , అమె భావోద్వేగం ఏంటి అనే దానిని కూడా ఆలోచించు. ఆసక్తి చూపుట ద్వారా అమె కంఠ స్వరము, శరీరపు భాష, ఒక విషయముపై అమె మాట్లాడే సమయము ఎంత అనేది నీకు అర్ధం అవుతుంది. అప్పుడు అది ఎంత ఆమెకు ప్రాముఖ్యమైన విషయమో అది కూడా నీకు ప్రాముఖ్యముగా ఉండాలి.

***ప్రశ్నించు*** - ప్రేమ చెప్తుంది ఈ సంభాషణ అంతా కూడా ఆమె గురించే కాబట్టి ఆమెను ప్రశ్నించాలి అని, ఆమె దేని గురించి మాట్లాడుతుంది అనే దానిని తెలుసుకోవడానికి ప్రయత్నం చేయు. మధ్యలో ఆపకుండ లేక సమాధానాలు అక్కడికి అక్కడే చెప్పకుండ, ఆమె చేప్పేది వింటూ ప్రశ్నలు అడుగుతూ ఉండాలి.

***ఆమెను చూస్తూ*** – ఆమె మాట్లాడేటప్పుడు ఆమె కళ్ళలోకి చూస్తూ నీ కళ్ళు అమే చెప్పేది నిజంగా వింటునట్టు ఆమెను చూస్తూ వినాలి. చాలా మంది పురుషులు మాట్లాడేటప్పుడు వారు ఒకరి వైపు ఒకరు చూసి మాట్లాడు కోరు. నిజానికి చాలా మంది పురుషులకు నడుస్తూ మాట్లాడటం ఇష్టం. ఎందుకు అంటే వారు కళ్ళలోకి చూసి మాట్లాడ వలసిన అవసరం ఉండదు కాబట్టి. కానీ అలా నీ భార్య దగ్గర చేయకూడదు.

***దృష్టి పెట్టు*** - నీవు వినేటప్పుడు వేరే ఏ ఇతర పని చేయకూడదు. మరియు ఎవరు లేక ఎది కూడా మధ్యలో రాకుండా చూసుకోవాలి. నీ ఫోన్ పక్కన పెట్టి , టివి అపి, పిల్లలను కూడా మధ్యలో రాకుండా చూసుకోవాలి. ఇది మీ అమ్మ నాన్నల సమయము అని వారికి చెప్పాలి.


©2020 Dr. Vance Hardisty

ఈ విధంగా నీ భార్యతో నీవు మాట్లాడేటప్పుడు గాని చేసినట్లైతే ఆమె నిన్ను ప్రేమించడం కాకుండా ఇంకా ఎక్కువగా ప్రేమిస్తుంది. మరియు ఆమె నీ గురించి తన స్నేహితులకు కూడా నీవు ఎంత అద్భుమైన వ్యక్తివో చెప్తుంది, కాబట్టి పురుషులారా ఈ అవకాశమును జార విడుచుకోకండి.

**4. ఒక రోజు ఆమెకు కేటయించూ.**

ప్రతి వారములో ఒకరోజు అంతా నీవు నీ భార్య కలసి మాట్లాడుకోవడానికి సమయము గడపడానికి ప్రపంచంలో అతి ముఖ్యమైన వ్యక్తిగా నీ భార్యకు నీవు ప్రాముఖ్యత ఇవ్వాలి.

విజయవంతముగా ఒక రోజు ఆమె కొరకు కేటాయించడం ఎలా:

***ప్రణాళిక చేయుట*** - నీ భార్య గురించి నీవు ఆమె కంటే ఎక్కువగా ఆలోచించడం, అది ఎంతో పెద్దగా ఉండనవసరం లేదు కానీ ప్రతి రోజూ నీవు ఆమెను "అయితే నీవు ఏమి చేయాలి అని అనుకుంటున్నావు?" లాంటి ప్రశ్నలు అడగటం. వారములో మీరు నియమించుకున్న ఆ రోజును ఎలా గడపాలి అని అనుకుంటున్నారో ముందుగానే దాని గురించి ఆలోచించడం కొన్ని సార్లు అటువంటి దినమును ఎలా గడిపారో మరియు ఇంకా సరికొత్తగా ఎలా ఆ దినమును మీరు గడపబోతున్నారో లాంటి వాటిని గురించి ప్రతి రోజు నీ భార్యతో చర్చించడం.

***ఆ దినము*** - ఆ రోజు మీ ఇద్దరి ఫోన్లు అత్యవసరం అయితే తప్ప ఇద్దరి ఫోన్లను పక్కన పెట్టాలి.

***ఆమెను రాణి లాగా చూడాలి*** - రాణి లాగా చూడడం అంటే ప్రతి ఒక పురుషుడు చేయవలసినవి కొన్ని విషయాలు ఉంటాయి మీరు ఏ దేశానికి సంబంధించినవారైన సరే.

- *అమెను నీకంటే ముందు ఉంచాలి* - ఆమె కొరకు నీవు తలుపు తెరిచి ఉంచాలి. మీరు ఏదైనా హోటల్ కు వెళ్ళిన ఏదైనా అవరణములోకి వెళ్ళిన, ఒకవేళ మీకు కారు ఉంటే బైటకు వెళ్ళినపుడు నీవు వెళ్లి ఆమె కొరకు నీవు తలుపు తెరిచి ఉంచాలి. మరల ఇంటికి వచ్చినప్పుడు కూడా అలాగే చేయాలి. ఎప్పుడు ఈ విధంగా చేయకూడదు అంటే ఆమె ముందు ఏదైనా ప్రమాదం పొంచి ఉంటే ఆమెను కాపాడుట కొరకు మాత్రమే ఆమె ముందు మీరు ఉండాలి.
- *నీ కళ్ళు అమే కోసం మాత్రమే* - నీవు ఎక్కడైనా మనుష్యుల మధ్యలో ఉన్నప్పుడు అక్కడ నీకు కనపడే ఏ స్త్రీని నీవు చూడకూడదు. ఆ విధంగా నీ కళ్ళు నీ భార్యను చూడడం కోసమే కేటాయించాలి.
- *అమె కూర్చిని పట్టుకోండి.* ఆమె బోజనపు బల్ల ఎదుట కూర్చోబోతునప్పుడు ఆమె కుర్చీ మీరు లాగి ఆమెను కూర్చో పెట్టండి. ఆమె కూర్చున్నాక నీవు కూర్చోవాలి గాని అమేకై అమే తన కుర్చీ లాగి కూర్చో కూడదు.

 ©2020 Dr. Vance Hardisty

- *అమె భుజము మీద నీ చెయ్యి వేయాలి.* మీరు ఎక్కడైనా నడుచుకుంటూ వెళ్తుంటే నీ చెయ్యి ఆమె భుజము మీద వేసి ఇద్దరు కలిసి నడవాలి.
- *అమె కూర్చొని లేచేటప్పుడు నీ చెయ్యి అందించాలి* - ఆమె ఒకవేళ కింద కూర్చొని పైకి లేస్తూ ఉన్నపుడు ఆమెకు నీ చెయ్యి అందించాలి అప్పుడు నీ చేయుతతో తనకు తాను పైకి లేస్తుంది.

ప్రపంచంలో అతి ముఖ్యమైన స్త్రీగా ఆమెను మీరు నీ ప్రేమలో ముంచి ఎత్తడమే మీ లక్ష్యంగా ఉండాలి. ఆమె పైకి లేచినప్పుడు నీ చెయ్యి అందించడం? లేక నడుస్తున్నప్పుడు నీ చెయ్యి ఆమె భుజము మీద వేయడము?, ఆమెకు కుర్చీ వేయడం అవసరమా? నిజంగా నీ సహాయము అవసరము లేదు గాని ఈ విదంగా చేయడము ఆమె బలహీనురాలు అని కాదు గానీ అమే బలవతురాలైన దేవుని బిడ్డ, అయితే ఇవి అన్ని ఆమె కోసం మీరు చేసినప్పుడు నాకై "నేను బయటకు వెళ్లగలను నన్ను నేను ప్రత్యేకంగా చూసుకోగలను అని వారు అనవచ్చు" ఈ విషయాలు అన్ని మీ దేశములో మీకు వర్తించక పోవచ్చు గాని మీ దేశ సంప్రదాయం ప్రకారం మీరు చేయవలసిన విషయాలు కొన్ని ఉంటాయి. కాబట్టి ఆమెను ప్రత్యేకమైన వ్యక్తిగా చూడడం కోసం అవకాశాలను వెతుక్కోడమే నీ పని.

***అమె చెప్పునది వినండి*** - మీరు ప్రత్యేకముగా గడపడానికి కేటాయించినా రోజున మీకు చాలా సమయము ఉంటుంది కాబట్టి ఇప్పటి వరకు నేను చెప్పిన అన్ని విషయాలు నీ జీవితానికి అన్వయించుకొని భర్తగా నీ భార్య చెప్పే దానిని ఓపికగా ఆ ప్రత్యేకమైన దినమున వినండి.

***కలిసి ప్రార్థించండి*** - ఆ దినమున మీరు మీ పిల్లల కొరకు, స్నేహితుల కొరకు, పొరుగు వారి కొరకు, మీ పనుల కొరకు లేక ఇంకా ఏదైనా మీ మనసులో ఉంచినదాని కొరకు మీరు కలిసి ప్రార్థించండి. మీ ప్రార్థన ఎంతసేపు అయిన చేయవచ్చు అయితే ఈ ప్రార్థన ద్వారా నీవు దేవుని మరియు మీ ఇద్దరి సంబంధంలో ప్రాముఖ్యతను మరచిపోలేదు అని నీ భార్యకు తెలుస్తుంది.

పురుషులారా, మీరు చెప్పవచ్చు మాకు ప్రతి వారము ఒకరోజు కేటాయించడం కష్టము. ఎందుకు అంటే మాకు మా పనులు మా సంఘ కార్యక్రమాలు, పథకాలు, ఇంకా చేయవలసినవి ఎన్నో ఉంటాయి అంటారు. కానీ ఇవి అన్ని కూడా మీరు కేటాయించిన దినములో ఉండకూడదు అని ఈ సెక్షన్స్ లో నేర్చుకున్నాము. ఎందుకు అంటే? దేవుని తర్వాత నీ జీవితంలో అతి ముఖ్యమైన వ్యక్తి ఈ స్త్రీ. నీ సంఘములో ప్రజలు వస్తూ పోతు ఉంటారు. నీ పిల్లలు పెద్దవారైనప్పుడు ఇంటి నుండి బయటకు వెళ్లిపోతారు. నీ స్నేహితులు కూడా నీ జీవితంలో నుండి వెళ్ళిపోతారు కానీ, నీ భార్య నీ మరణము వరకు నీతోనే ఉంటుంది. కాబట్టి అమె కొరకు సమయము వెచ్చించండి. ఈ భూమి గుండ్రంగా తిరగటం ఆగదు మరియు ఒకవేళ నీవు నీ ఫోను ఒక మూడు గంటలు నీ భార్య కోసము ప్రకన పెడితే నీ జీవితంలో నుండి ప్రజలు వారి పైఖరిని మార్చుకోరు కాబట్టి ప్రతివారము ఒకరోజున డేట్ కోసం కేటాయించి ఎం చేయాలి అని నేను సలహా ఇచ్చనో ఆ విధంగా చేయండి. అలా చేయడం

 ©2020 Dr. Vance Hardisty

ద్వారా నీ వివాహ జీవితము ప్రతి సంవత్సరము ఆనంద దాయకంగా ఉంటుంది అభివృధి కరంగాను ఉంటుంది.

నేను ఇది వ్రాస్తునప్పటికి నాకు వివాహము అయ్యి 35 సంవత్సరాలు. అయినా కూడా ఇప్పటికి నాకు వివాహము అయినప్పటి కంటే రాన్నున సంవత్సరాలు క్రొత్తగా కనబడుతున్నట్లు చూస్తున్నాను. మరియు నా భార్యతో ఇంకా ప్రత్యేకముగా గడిపే సమయము కొరకు ఎదురు చూస్తూ ఉంటాను. అమె నాకు మంచి స్నేహితురాలు నమ్మదగిన జీవిత భాగస్వామి మరియు ఇంత అద్భుతమైన స్త్రీతో నా జీవితము ఇంకో 35 సంవత్సరాలు ఉంటాయి అని అనుకుంటున్నాను.

**ప్రభావితం**

డేటింగ్ అనగానే భార్య భర్తకు ఇరువురు శారీరక సంబంధం కోసము రాత్రులు గడపడం అనుకుంటారు గాని అది నిజము కాదు. డేటింగ్ రాత్రులు అంటే:

***నీ పిల్లలు*** - మీ పిల్లలు? అవును మమ్మీ డాడీ ప్రత్యేకమైన సమయమును వారి కొరకు కేటాయించిన నప్పుడు పిల్లలు వారి మధ్యలో ఉండకూడదు. మమ్మీ డాడీ బయటకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చినప్పుడు వారు సంతోషముగా నవ్వుతూ ఇంతకు ముందు కంటే ఇప్పుడు ఎక్కువగా ప్రేమగా ఉండటం చూసి మీ పిల్లలు ఎంతగానో ఇష్టపడతారు. వివాహము అయిన మొదటి రోజులలో ఒకవేళ మీ వివాహ జీవితము అంత సంతోషముగా లేక పోయిన ఒకవేళ విడాకుల వరకు దారి తీసిన ఈ విధంగా ఒకరోజు కేటాయించిన రోజు వలన వారి అమ్మ నాన్నలు సంతోషంగా వారి వివాహము భద్రంగా ఉండడం చూసి పిల్లలు పండుగ జరుపుకునే వారిల ఉంటారు. అంతే కాకుండా వారికి పెళ్లి అయినపుడు వారు కూడా ఈ విధంగా వారి భాగస్వాములతో ఒకరోజున కేటాయిస్తూ వారి వివాహము కూడా సంతోషముగా కొనసాగించు కుంటారు.

***మీ సమాజము*** - ఒకవేళ డేటింగ్ అనేది ప్రైవేట్ అని అనుకుంటే అది సరి కాదు. నీ స్నేహితులు, నీ కుటుంబము, నీ ఇరుగు పొరుగు వారు మీ సంఘములో ప్రజలు మీరు కేటాయిస్తున్న దినము గూర్చి తెలుసుకుంటారు. ఈ దినము కేటాయించడం అనేటు వంటిది కేవలము శారీరిక సంబంధము కాదు గాని భార్య భర్తలు ఇరువురు వారి సంతోషాలను కలిసి పంచుకోవడానికి ప్రత్యేక పరచుకున్న దినము అని వారు అందరూ మీ నుండి ఉదహరణగా తీసుకొని తెలుసుకుంటారు. డేటింగ్ అనేది ఒక సమర్పణ మరియు భవిష్యత్తు విషయాల కొరకు అయిన దర్శనమును ప్రభావితం చేసేదిగా మిమ్ములను గమనిస్తున్న వారు, మీ ఇద్దరి మధ్య ఉన్న ఒప్పందాన్ని గౌరవించేవారుగా ఉంటారు.

 ©2020 Dr. Vance Hardisty

## 5. ఆమెతో శృంగారం.

పురుషులరా, నేను శారీరిక సంబంధం గురించి మాట్లాడడం లేదు. శారీరిక సంబంధం అనేది వివాహములోని శృంగారంలోని ఒక భాగము. అంతే గాని శృంగారం అనేది కేవలము శారీరిక సంబంధమే కాదు. శృంగారము అనేది ప్రతిరోజు చేయవలసిన ఒక విషయం. ప్రతిరోజు మనము చేసే చిన్న చిన్న విషయాలు ఇందులో కేంద్రీకృతం అయి ఉంటాయి. ఇది శారీరిక సంబంధం కావాలి అనుకునేటప్పుడో లేదా మీ కొరకు మీరు కేటాయించుకున్న రోజులలో లేదా ప్రత్యేకమైన సమయాలలో చేసేది కాదు. శృంగారం అనేది ప్రతి స్త్రీకి అవసరమైనది మరియు జీవిత విధానంగా ఉండేది. ఇక్కడ గమనించ వలసిన విషయము ఎమిటి అంటే వారము అంతటిలో నీవు ఎంతగా నీ భార్యతో శృంగారం చేస్తావో అంతా ఎక్కువగా నీవు అమె ప్రేమను పొందుకుంటవు.

### శృంగారం అంటే ఏమిటి?

శృంగారం అంటే ఇప్పటి వరకు మనము ఈ సదస్సులో ఇప్పటివరకు మనము మాట్లాడుకున్న ప్రతి ఒకటి కూడా. శృంగారం అనేది నీ హృదయమును పంచుకోవడం, క్షమాపణ చెప్పుకోవడం “నేను నిన్ను ప్రేమిస్తున్నాను” అని చేప్పడం. మీ కొరకు వారములో ప్రత్యేకించిన దినము కూడా శృంగారమే. కలిసి ప్రార్థించడం, వినడము, ప్రతి రోజు ఆమెకు శుభములు తెలియజేయటం, ఇవి అన్ని కూడా శృంగారములో భాగాలే.

### శృంగారము యొక్క ఫలితము.

భార్యను శృంగారం చేయడం అనేది అద్భుతమైన లాభాలను జీవితంలో వివాహము మరియు కుటుంబములో చూపిస్తుంది.

***దగ్గరగా ఉండడం*** - సాధారణంగా భార్య భర్తలు ఇద్దరు ఒకరికి ఒకరు దగ్గరగా ఉండడం వలన సంబంధం బాగా పెరుగుతుంది.

***నిజాయితీ*** - ఎప్పుడైతే ఇద్దరు వ్యక్తులు నిజముగా ప్రేమలో ఉంటారో, వారి ఇద్దరి మధ్య మోసానికి తావు అనేది ఉండదు. ఎందుకంటే? ఎవరు తన మంచి స్నేహితుని మోసం చేయరు కాబట్టి.

***నమ్మకం*** - అతి శక్తివంతమైన విషయమేమిటంటే నమ్మకం ఇంకా పెరుగుతుంది. సంబంధం అంతటిలో నమ్మకం పెరుగుతుంది. ప్రతి దానిలో భద్రతను ఇస్తుంది ఎందుకు అంటే ఇద్దరు మంచి స్నేహితులుగా ప్రతి ఒక్క విషయమును ఒకరితో ఒకరు పంచుకుంటూ అమితంగా వారి యొక్క అవసరాలను పెంచుకుంటూ వారు

ఎలా ఉన్నారో అలాగే ఉంటు వారి యొక్క నమ్మకపు స్థితిని మరి ఎవరికి లేనంతగా చూపిస్తుంటారు.

***ఆశ*** - నీవు నీ భార్యను శృంగారం చేస్తున్నావు కాబట్టి అమె నీ ప్రేమను పొందుతుంది నీతో శారిరక సంబందానికి అశపడుతుంది. నీవు సంవత్సరాల తరబడి నీ భార్యను శృంగారము చేయకుండా ఉంటే అప్పుడు ఆమె నీతో తిరిగి శారీరిక సంబంధముకు కొంత సమయము పడుతుంది అయితే అది జరిగి తీరుతుంది.

**ఆచరణాత్మకంగా చేయవలసిన పని**

శృంగారము అనేది ఇప్పటీ వరకు చెప్పుకున్నవి అయిన కూడా కొన్ని అంతర్జాతీయంగా చెప్పబడినవి కాబట్టి మీ సాంప్రదాయమును బట్టి మీ భార్యకు నచ్చిన విధముగా ఏమి చేయాలో ఆలోచించండి. మీ భార్యకు నచ్చిన వాటి అనిట్టిని ఒక పట్టికగా వ్రాసుకొని క్రమ పద్దతిలో అమె కొరకు చేయండి. ఆ పట్టికలోని అన్నిటిని రెండు భాగాలుగా చేసి మొదటి భాగము ఇంట్లో ఆమెకు నచ్చిన విధముగా మీరు ఏమి చేయగలరొ, ఏమి చేస్తే ఆమెకు నచ్చుతుందొ? అని ఆలోచించి మరి చేయండి. ఎందుకు అంటే కొన్నిసార్లు ఆ విషయాలు ఆమె మీకు చెప్పి ఉండవచ్చు బహుశా మీకు సమయము లేక అవి చెసి ఉండక పోవచ్చు ఉదాహరణకి ఇంట్లో తలుపుల కర్టెన్స్ వెయడం, అరమర సర్డటం, కిటికీ దుమ్ము దులపడం. తీసివేయవలసిన పనికి రాని చెత్త, గోడకు పెయింట్ వేయడం, తోటా పని చేయడం మొదలగునవి.....

ఒకవేళ అమె మీకు ఏది చెప్పి ఉండకపోతే, ఏమి చేయాలి అని ఆమెను అడగవచ్చు. ప్రేమగా ఇంట్లో చేయవలసిన పని ఏమైనా ఉందా అని అడుగ వచ్చు. ఏదైనా పని ఉంది అని అమె చెప్పినప్పుడు వాటి అన్నిటిని ఒక పట్టికగ వ్రాసుకొని వారానికి ఒక పని చొప్పున పూర్తి చేయండి. ఏదైనా కొత్త పని చేయవలసి వస్తే కను గుడ్లు తిప్పకుండా నవ్వుతూ మీ పనుల పట్టికకు చేర్చుకొని, నేను నీ కోసం చేయడం నాకు ఎంతో సంతోషంగా ఉంది అని చెప్పండి.

ఇప్పుడు రెండవ పనుల పట్టికలో నీవు నీ భార్యను ప్రేమిస్తున్నాను అని తెలియజేయడానికి పది పనులను ఎంచుకో, ఉదాహరణగా, ఉదయమున ఆమెకు టీ పెట్టి ఇవ్వటం, అప్పుడప్పుడు ఆమె కొరకు వంట చేయడం లాంటివి చేయండి. టీ పెట్టడం అనేది సులభమైన పని, దానికి అంతా సమయము పట్టదు కానీ, ఆ విధంగా చేసినప్పుడు ఆమె సంతోషిస్తుంది. నేను కూడా నా భార్య కొరకు టీ తీసుకువెళ్ళి ఇచ్చినప్పుడు నా భార్య ఎంతగానో సంతోషిస్తుంది, ఆమె కోరుకున్న విధముగా నేను ఆమెపై ప్రేమ చూపించినట్లు ఆమె నవ్వు నాకు చెపుతుంది. కొన్నిసార్లు నా భార్య తన పని ముగించుకొని ఇంటికి అలస్యముగా వచ్చినప్పుడు,నేను ఆమెకంటే ముందుగా ఇంటికి వస్తె నాకు సంబంధించిన పనులు చేసుకోకుండా, నేను ఆమె కొరకు డిన్నర్ తయారు చేస్తాను. ఆమె ఇంటి లోపలికి వచ్చినప్పుడు టేబుల్ మీద ఆహారము వేడి వేడిగా ఒడించబడి ఉన్నప్పుడు, ఆమె కళ్ళలో

కనబడే మెరుపు మరియు ఆమె నా దగ్గరకు వచ్చి నన్ను హత్తుకొని ముద్దు పెట్టు ఇంత కంటే నాకు ఇంకా ఏమి కావాలి అని చెప్తుంది.

చాలా సంప్రదాయాలలో పురుషులు వంటచేయడం అనేది సాదారణముగా ఉండదు, కానీ ఎప్పుడైనా ఒకసారి వంట చేస్తే ఒకవేళ నీ భార్యకు అది నచ్చదు అంటే, ఇంకా ఆమెకు నచ్చిన విషయాలు ఎన్నో మీరు చేయవచ్చు. అటువంటి విషయాలు ఎంటో కనుగొని అవి పెద్దవైన గాని వాటిని మీరు చేయవలసిన పట్టికలో చేర్చుకొని ప్రతివారం ఆమె కొరకు చేస్తూ ఉండండి.

నీ భార్యకు ఇదియే ---- శృంగార

 ©2020 Dr. Vance Hardisty

# స్త్రీలు

## పురుషులకు గౌరవము కావాలి

> వాక్యము: “మెట్టుకు మీలో ప్రతి పురుషుడును తననువలే తన భార్యను ప్రేమింపవలేను, భార్య అయితే తన భర్తయందు భయము కలిగి యుండునట్లు చుచుకొనవలెను” (ఎఫేసి 5:33)

“*గౌరవము*” అనే మాటకు బైబిల్ ప్రకారం అర్ధం ఏమిటి? ఈ మాటను “*భయం*” *గా* లేక దేవునితో అని తర్జుమా చేసారు. క్రీస్తుకి మరియు భర్తకి అత్యంత గౌరవము ఇవ్వాలి అని కూడా అంటారు. 1 పేతురు 3:7 ప్రకారము కొంతమంది భర్తలు భార్యలను గౌరవించాలని చెప్తారు గాని అది సరియైనది కాదు. అయితే ఈ “*గౌరవము*” , “*విభేదం*” లేక “*అత్యంత గౌరవము*” అనేది మొత్తానికి అర్ధాన్ని మార్చేదిగా ఏదో ఒక గొప్ప విలువైన వ్యక్తికి మరియు భాగస్వామికి ఇచ్చే విలువగ చూపిస్తుంది.

కాబట్టి భర్తలు భార్యలను గౌరవించాల్సిన విషయానికి వస్తే భర్త దేవుని చేత భార్యలను గౌరవించాలని ఆజ్ఞ పొందలేదు గాని భార్యలు తమ భర్తల కొరకు “అత్యంత గౌరవము” కలిగి ఉండాలి అని దేవుని చేత ఆజ్ఞపించబడ్డారు.

దేవుడు భర్తలకు తమ భార్యలను ప్రేమించాలి అని మరియు ఆ ప్రేమను ఎట్టువంటి అరమరికలు లేకుండా ప్రేమించాలి అని ఆజ్ఞాపించాడు. అదే విధముగా భార్యలరా మీరు కూడా భార్యగా మీ భర్తలు, అయన గౌరవానికి తగిన వాడు కాకపోయినా గౌరవించాలని దేవుడు ఆజ్ఞాపించాడు. చాలా మందికి ఇది వారి సంప్రదాయాలలో విరోధముగా అనిపించవచ్చు మనము ఎదుగుతూ, పరిపక్వత చెందుతూ ఉన్నప్పుడు, గౌరవము అనేది సంపాందించుకోవలసింది అని నేర్పించబడ్డాము. గౌరవము అనేది ఇతరుల దగ్గర నుండి మనము దండించి తీసుకునేది కాదు కానీ, అర్హతతో పొందుకునేది. అయిన భార్యగా నీకు దేవుడు నీ భర్తను గౌరవించాలి అని చెప్తున్నాడు ఎందుకు అంటే, అన్నిటిలో నీకు ఆయనే ముఖ్యము మరియు ఆయన నీకు భర్త.

చాలా మంది భర్తలు గౌరవానికి తగిన వారు కారు అని నేను పూర్తిగా తెలుసుకున్నాను మరియు కొంత మంది భర్తలకు గౌరవము అసలే లేదు అని తెలుసుకున్నాను. కానీ దేవుడు తక్కువ చేయడు లేక తక్కువ చేయడానికి సాకులు చెప్పడు అని స్పష్టంగా తెలుస్తుంది. అన్ని సమయాలలో భర్త గౌరవించబడాల్సి వస్తే ఏ భర్త కూడా వారి తప్పిదాలను బట్టి వారు ఎప్పటికీ కూడా గౌరవం పొందదగిన వారు కారు.

కాబట్టి, తత్ ఫలితంగా నీవు నీ భర్తను గౌరవించాలి అని క్రీస్తు అజ్ఞాపిస్తున్నాడు.

 ©2020 Dr. Vance Hardisty

కొంతమందికి ఈ కారణాలు సరిపోతాయి, మరి కొంతమందికి ఇది అవగాహన లేని అర్థంకాని విసుగింపుగా ఉంటుంది. కానీ సత్యము ఏమిటి అంటే దేవుని యొక్క ఆజ్ఞలు ఎప్పటికీ భారముగా ఉండవు. (1 యోహాను 5:3) అయన ఆజ్ఞలు అన్ని మన మంచికే, మన ఆశీర్వాదములకే, కానీ అవి అన్నీ మనము అర్దము చేసుకుంటున్నామా? లేదు కానీ దేవుడు వాగ్దానము చేసింది ఆయనకు లోబడిన వారి మంచి కోసమే.

మీలో ఎంత మంది మీ భర్తలను గౌరవిస్తున్నారు? సోమవారము మొదలుకొని ఆ వారము అంతా భార్య మీ భర్తను గౌరవించడం అంటే ఏమిటి? భార్య తన భర్త గౌరవించబడుతున్నాడు అని చూపగల ఇతర మార్గాలు ఏవి? అంటే నిజంగా దిన దినము “లోతైన అత్యంత గౌరవం” ఇవ్వడం అంటే ఏమిటి?



## నీవు ఏమి అనుకుంటున్నావు?

***అంగీకరించుట***

నీకు భర్తగా ఉండటానికి దేవుడు సృష్టించిన పురుషుని నీవు అంగీకరించుట అంటే, ఆ వ్యక్తి యొక్క లోపాలతో సహా అతనిని అంగీకరించుట. ఇలా చేయడం అంటే మీరు ఏదో పోగోటుకున్నట్టే అని నాకు తెలుసు, కాని ఇది వాస్తవము కాదు. దీనికి అర్దం ఏమిటి అంటే ప్రస్తుతానికి నీ భర్తను అన్ని విధాలుగా గౌరవించ లేకపోవచ్చు గాని దేవుడు ఆయనను ఎందు కోసము సృజించాడో క్రీస్తులో తన వ్యక్తిత్వాన్ని పొందుకునే వాడిగా నీవు దేవుని యందు నమ్మిక ఉంచవచ్చు. దేవుడు తన మాటకు నమ్మదగిన వాడు అని నీవు విశ్వసించాలి. ఫిలిప్పి 1:6 ప్రకారము అయన నీ ప్రార్థనలకు జవాబు ఇస్తాడు అని నమ్మాలి. నమ్మిక యొక్క శక్తి ఏమిటి అంటే నీవు నమ్మినది జరగడం. నీ భర్త తన మనసులో తెలుసుకో గలుగుతాడు. ఈ భావోద్వేగ పూరితమైన అంగికరణ అయనకు స్పష్టము చేయబడుతుంది. ఇది తనకోసం ప్రార్థన చేస్తున్న, దేవుడు తనకు ఇచ్చిన భర్త విషయములో అమె చూపుతున్న ప్రేమ తన యొక్క లోపాలను బట్టి తనలో తనకు పశ్చాతాపం చెందిస్తు మార్పును చేకూరుస్తుంది.

**అభిమానము**

మీరు మీ భర్త వైపు ఉన్నారా లేదా దూరంగా ఉన్నారా . నేను ఏమి అంటున్నానో మీకు తెలుసు. మీరు ఎప్పుడు అయితే ప్రేమలో ఉంటారో, అప్పుడు మీరు ఆ వ్యక్తిని నిజముగా ఇష్టపడుతారు. వారు మీకు దగ్గరగా ఉన్నపుడు వారి మీద ఆనుకుంటారు. ఆ విధంగా ఆనుకున్నప్పుడు నీవు ఇష్టపడతున్నావు అని అయనకు తెలుసు. నీవు ఆయనతో ఉండాలి అని


©2020 Dr. Vance Hardisty


కోరుకుంటున్నావు అని కూడా తెలుసుకుంటాడు. ఈ అభిమానము యొక్క ప్రాముఖ్యత అంగీకారం లాంటిదే. ఒక మాట కూడా చెప్పకుండ మనసుతో మాట్లాడేది అంగీకరణ. ఇది చూపులతో చిన్న చిన్న తాకిడితో మృదుత్వంతో అయన చేతిని తీసుకోవడం మరియు ప్రేమతో అయన కళ్ళలోకి చూడడం. ఇవి అన్ని కూడా అయన నీతో ఉండాలి అని కోరుకుంటున్నట్లు చెప్తాయి.

**ఇష్టం**

మీరు ఒకవేళ ప్రేమ వివాహము గాని, తల్లిదండ్రులు చూసి చేసిన వివాహము గాని, ఏదైనా సరే నీవు అతనిని పెండ్లి చేసుకున్నావు. అయితే అయన గురించి నీకు నచ్చిన విషయాలు కొన్ని ఉంటాయి. ఏది ఏమైనా మీ ప్రయాణములో కొన్ని నచ్చనివి కూడా ఉన్నట్టు నీవు కనుగొంటావు. అయితే నీవు అయనలో ప్రేమించేవి, ఇష్టపడేవి కూడా ఉన్నాయా? కచితంగా ఉంటాయి. అయితే ఇప్పుడు నీవు చేయవలసిన పని ఏమిటి అంటే నీకు నచ్చని వాటిని విడిచి పెట్టడమే.

**మెచ్చుకొనుట**

దేవుడు ఇచ్చిన భర్తను బట్టి నీవు దేవునికి వందనము చెప్పాలి. అయన యొక్క బలము బలహీనతల ద్వారా ఆయనను అంగీకరించి, ప్రేమించి ఇష్టపడ్డావు కాబట్టి అయన జీవితాంతము నీతో జీవించడానికి నిన్ను ఎంచుకున్నాడు కాబట్టి దానిని ప్రశంసించాలి. అయన ద్వారా నీకు పిల్లలు ఉన్నారు అని, మరియు ప్రతి దినము మీరు ఒకరిని ఒకరు క్రీస్తు స్వరూపము లోనికి మారడానికి నీ భర్తను మెచ్చుకొనవలేను.



## నీవు ఏమి చెప్పాలి

వాక్యము : జీవ మరణములు నాలుక వశము, దానియందు ప్రీతిపడువారు దాని ఫలము తిందురు. (సామెతలు 18:21)

నీవు ఏమి చెప్తావో ఆ విధంగా నీ భర్త మారుతాడు. ఇది అత్యద్భుత శక్తి వలె వినబడుతుంది కదా. అవును, నీవు ఇది గమనించిన గమనించక పోయిన నీ మాటలు నీ భర్తను ప్రపంచంలో కల్ల అద్భుతమైన వ్యక్తిగా అనుకునేలా చేయబడతాయి. నీ మాటలు మొసళ్ళు ఉండే చెరువులోకి వెళ్లి నీ కోసం చల్లని పానీయాలు అయిన తేవడానికి సిద్ధపడేల చేస్తాయి. నీ మాటలు కేవలము నిన్ను సంతోష పరచడానికి సముద్రానికి ఎదురీద కలిగేలా చేస్తాయి.


©2020 Dr. Vance Hardisty

దయచేసి మీకు ఉన్న శక్తి ఎంటో అర్ధం చేసుకోండి. మీ పురుషుడు నిన్ను సంతోష పరచాలి అని అనుకుంటున్నారు. అయన నిన్ను ప్రభావితం చేయాలి, కాపాడాలి, నీవు పైకి చూడకలిగేల చేయాలి అని అనుకుంటాడు. నిన్ను ఆనందంతో, సంతోషంతో నింపాలి అని అనుకుంటున్నాడు. నీ గురించి గొప్పలు చెప్పాలి అని అనుకుంటాడు. ఇందుకోసమే నీ మాటలు చాలా ముఖ్యమైనవి. చాలా మంది పురుషులు మీ మనసును చదివే వారు కాదు కానీ, వారు మీరు ఏది చెప్తే ఆ విధముగా చేసే వారీగా ఉంటారు. ఎప్పుడైతే నీవు అలా చెప్తావో అయన గొప్పగా అనుకుంటాడు. అలా అనుకోవడమే కాదు ఇంకా నీకోసం చాలా చేసి ఇంకా గొప్పవాడు అవ్వాలని అనుకుంటాడు. నీవు అయన ఇంట్లో ఎంతగా చేస్తున్నాడో చెప్పి మెచ్చుకునప్పుడు, ఇంకా ఎక్కువ సహాయము చేయాలి అని అనుకుంటాడు. నిన్ను సంతోష పరచేవి ఎంటి అని ఆయనకు చెప్పినప్పుడు వాటిని నీ కోసము చేయడానికి చూస్తాడు. ఈ విధంగా పురుషులు వారి జీవితాలు కట్టబడతాయి.

అదే సమయములో దీనికి వ్యతిరేకమైనది కూడా నిజమే. నీ మాటలు గాయం చేస్తాయి , నొప్పిస్తాయి, నాశనం చేస్తాయి మరియు జీవితంలో దేని కన్నా కూడా నీ మాటలు పురుషుడిని ఎక్కువగా కృంగదీస్తాయి. విమర్శ చేయడం అనేది పురుషుని ప్రోత్సహించదు కానీ ఇంకా కృరుంగదీస్తుంది. కటినమైన మాటలు పురుషునిలో మార్పు తీసుకొని రాదు కానీ, వారు అక్కడే ఆగిపోయేలా చేస్తాయి.విమర్శ అనేది పురుషుని యొక్క జీవితాన్ని గాయాలకు గురిచేసి కత్తి పొట్లు వంటి మాటలు చేత రక్తము కారునంత విధముగా చేస్తుంది. కత్తి కలిగించే గాయము కొన్ని వారాలలో మానిపోతుంది కానీ నీ మాటల వలన అయ్యే గాయము జీవితకాలం ఉంటుంది.

నీ నోటి మటలే కాదు నీ కంఠస్వరం మరియు శరీర భాష ద్వారా కూడా అద్భుతమైన మంచి మాటలు చెప్పవచ్చు అయితే అవి కరచినట్టు వికారమైన గొంతుతో చెప్తే నీ భర్తను అవి పాడు చేస్తాయి . అలాగే "నేను నిన్ను ప్రేమిస్తున్నానని" అని నీ చేతులతో కోపంగా దగ్గరకు తీసుకొని చెప్పడం లేక "నేను నిను ప్రేమిస్తున్నాను" అని ప్రేమగా చెప్పడం వేరే ఆర్ధాని ఇస్తుంది.

నీ భర్తను నీవు గౌరవిస్తున్నావు అని ఆయనకు తెలియాలి అంటే నీ మాటలు, నీ కంఠస్వరం, నీ శరీరపు భాష అన్ని ఒకే విధముగా ఉండేలా చూసుకోవాలి.

గౌరవము చూపడానికి ఏమి చెప్పాలి?

***కృతజ్ఞతలు చెప్పండి* - .** మీ భర్త సాధించిన వాటి కొరకు నీ కోసం చేసే పనుల కొరకు, నీ పిల్లలు కోసం చేసే పనుల కొరకు, నీ కుటుంబ భద్రతను కాపాడుతున్నందుకు మీకు కావలసినవి అన్ని తీసుకొస్తున్నందుకు, ఈ వారము కొరకు కృతజ్ఞతలు చెప్పండి. ఇంకా కొన్ని నిముషాలు తీసుకొని ఆలోచించినట్లయితే మీ భర్త నీ కొరకు చేసే అన్ని మంచి పనులు మీకు కనిపిస్తాయి. వాటిని మీరు గుర్తించి కృతజ్ఞతలు చెప్పండి.

***తెలియ చెప్పండి* -.** మీ భర్తను మీరు ఎంతగా నమ్ముతున్నారో, ఎంతగా ఆయనపై అయన చేసే పనుల పై, అయన చేసిన పనులకై మీరు చూపే విశ్వాసమును ఆయనకు తెలిజేయండి. మీ ఇష్టమును, మీరు

 ©2020 Dr. Vance Hardisty

మీ పిల్లలు ఎంతగా గౌరవిస్తూ ఉన్నారో, ప్రేమిస్తున్నారో, ముఖ్యముగా ఆయనకు భార్యవు అయినందుకు నీ అనుభూతిని తెలియజేయండి.

పైన చెప్పిన విధముగా చేసినట్లయితే నీ భర్త ఎంతగానో సంతోషిస్తాడు. మరియు అయన నిన్ను తన ఆలోచనలో మరియు తన మనసులోని భావములలో, నిన్ను ఎక్కువగా నమ్మి ప్రేమించేలా చేస్తుంది. ఎప్పుడైన అయన నీతో మాట్లాడటానికి వచ్చినప్పుడు నీ పనులను పక్కన పెట్టి, ఆయనతో పాటు కూర్చొని, కళ్ళలోకి కళ్ళు పెట్టి అయన చెప్పేది అంతా జాగ్రత్తగా వినవలెను. అయన తన పనుల విషయము, అయన సాధించిన విషయాలు, అయన ఫిర్యాదులను, అయన ఏది చెప్పినా, అయన తన హృదయములో నుండి పంచుకుంటాడు కాబట్టి అయన చెప్పినది వినవలెను. నీ భర్తకు నీ పైన ఉన్న నమ్మకమును తన హృదయ ఆలోచనలో పెంచుకుంటాడు కాబట్టి, వాటికి విలువని ఇచ్చి నీ హృదయములో వాటిని భద్రపరచి ఉంచాలి.

ఒక విషయములో మాత్రము నీవు చాలా జాగ్రత్తగా ఉండాలి, అది ఏమిటి అంటే.. అయన తన భవిష్యత్తు కల, కల అంటే రాత్రి వచ్చిన కల కాదు గాని అయన చేయాలి అనుకునే పనులు, సాధించాలి అనుకునే విషయాలు లాంటివి. అవి నీతో పంచుకున్నపుడు, తన హృదయములోని సంగతులను నీకు తేట పరుచుచున్నాడు. కాబట్టి అయన చెప్పి దానిని విని నవ్వకుండా, ఆయనను తన ప్రణాళికలను తక్కువగా చూడకుండా లేక నీవు ఇవి అన్ని చేయలేవులే అని అనకుండా వాటినన్నిటిని నీ హృదయములో జాగ్రత్తగా భద్రపరచుకోవాలి.

*నీవు ఎప్పుడు కృతజ్ఞతలు చెప్పాలి మరియు నీ నమ్మకం నీ భర్తకు వ్యక్త పరచాలి?*

ఉదయమున లేవగానే అయన పని కొరకు, ఇంటిని విడచి వెళ్ళినపుడు, ఫోన్లో మాట్లాడినప్పుడు, రాత్రి పని నుండి ఇంటికి వచ్చినప్పుడు, పడుకునేటప్పుడు, మా మమ్మీ మా డాడీ గురించి బాగా ఆలోచిస్తుంది అని పిల్లల ముందు, మీ స్నేహితుల ముందు అయన వింటూ ఉండగా తన స్నేహితుల ముందు కృతజ్ఞతలు చెపుతూ మీ నమ్మకం వ్యక్త పరచాలి.

*ఈ విధంగా చెప్పడము యొక్క ప్రాముఖ్యత ఏమిటి?*

ఈ విధముగా చెప్పడము వలన నీ భర్త ఎంతగానో ప్రోత్సహించబడుతూ దేవుడు తనను సృజించిన దానికి అనుగుణంగా తనను తాను మలుచుకోవడానికి దోహద పడుతుంది. నీవు అయన అహమును తృప్తి పరచడం కాదు గాని, నీవు అయన చేయలేని కష్టమైన వాటిని కూడా చేయగలిగేల తన మీద తనకు నమ్మకం కలిగేలా చేస్తున్నావు. మీ పిల్లలు దేవుడు తమ తండ్రిని ఎలా వాడుకుంటూన్నాడో చూసేలా నీ పిల్లలకు కూడా నీవు సహాయము చేస్తున్నావు. మీ పిల్లలను తమ తండ్రిని బట్టి గౌరవించేలా తద్వారా వారు బలమైన స్త్రీ పురుషులుగా ఎదిగేలా నీవు వారికి సహాయము చేస్తున్నావు.

 ©2020 Dr. Vance Hardisty

*నీ మాటల యొక్క ఫలితము ఎంటి?*

మాటలు మార్పును తీసుకొని వస్తాయి. మీ పిల్లలు, మీతో కలిసి పనిచేసేవారు, మీ స్నేహితులు మరియు నీ భర్త, నీ మాటలను బట్టి ప్రేరేపించబడి మంచిని వారి జీవితంలో నేర్చుకుంటారు. కొన్ని కొన్ని సార్లు ఇది నిజంగా జరిగిందా అని మీకు మీరే ఆశ్చర్య పోయేలా మీ పరిస్థితులు మీ మాటలను బట్టి మారుతాయి. నీవు చెప్పే మాట ఏదైనా కానీ మార్పును చేకూరుస్తుంది. అయితే దేవుని యొక్క పునాది మీద పరిశోధకులు చేసిన పరిశోధనలో కూడా మనము చెప్పే మాటల ద్వారా కూడా తరతరాలకు మార్పు చేకూరుస్తాయి అని చెప్పారు. కాబట్టి మీ మాటలు అభివృధికి దారి తీసేలా ప్రోత్సహించ బడేలా చూసుకోవాలి.

***హెచ్చరిక***

ఆలాగుననే నాలుక కూడా చిన్న అవయవమైనను బహుగా అదిరి పడును. ఎంత కొంచెము నిప్పు ఎంత విస్తారమైన అడవిని తగుల బెట్టును! (యాకోబు 3:5). ఈ వాక్య భాగము నిజముగా శక్తివంతమైన హెచ్చరికగా మనకు సూచించబడింది.

మీ భర్తతో ఎప్పుడు కూడా రెండు విధాలుగా మాట్లాడకూడదు. ఆ విధంగా మాట్లాడితే కొన్నిసార్లు నీ మాటలు నొప్పిని మరియు చెడు దృష్టిని కలుగ జేస్తాయి. అంతే కాకుండా ఎగతాళి చేసినట్టు తక్కువ చేసినట్టు ఉంటుంది, రెండు అంగుళాలు తక్కువ చేయబడిన విధానములో ఆలోచిస్తూ బయటకి నడుస్తాడు. నీవు నీ భర్త ఎంత బలవంతుడు అని అనుకున్నా ఆ విధంగా మాట్లాడటం ఆయనను ఎంతగానో నొప్పిస్తుంది. అయన హృదయమును చింపి రక్తము కారునంతగా ప్రపంచంలో ఇంకెవరు చేయనంత గాయము నీవు 10 సెకన్లలో చేసినదానవు అవుతావు.

స్త్రీలరా, ఈ ఒక్క విషయము మీతో సూటిగా మాట్లాడుతున్నాను. మీరు పడగొట్ట కలిగిన, తిరిగి కట్టకలిగిన శక్తి కలిగి ఉన్నారు. ఏ పురుషుడు అయిన కానీ నిజాయితీగా బలముగా పైకి కనిపిస్తాడు అయితే దానికి బలమైన తాళము నీ దగ్గర ఉంది. కాబట్టి దేవుడు నీకు ఇచ్చిన శక్తిని జ్ఞానముగా వాడుకుంటూ నీ భర్తకు ప్రోత్సాహకరముగా క్రీస్తు మీకు ఇచ్చిన పనిలో నూతనమైన సృష్టిగా నీ భర్తను నీవు మలచుకోవడానికి ప్రయత్నించు.

 ©2020 Dr. Vance Hardisty



## నీవు ఏమి చేయాలి?

వాక్యము : స్త్రీలరా, ప్రభువునకు వలె మీ సొంత పురుషులకు లోబడియుండుడి. క్రీస్తు సంఘమునకు శిరస్సై యున్నలాగున పురుషుడు భార్యకు శిరస్సై యున్నాడు. క్రీస్తు శరీరమునకు రక్షకుడై యున్నాడు. సంఘము క్రీస్తునకు లోబడినట్టుగా భార్యలు కూడా ప్రతి విషయములోను తమ పురుషులకు లోబవడవలెను. (ఎఫెసి 5:22-24)

కొంతమందికి లోబడటం అనే విధానం సులభంగా అంగీకరిస్తారు. మరి కొంతమంది భార్య భర్తకు లోబడాలి అనే విధానం చాలా కష్టంగా ఉంటుంది. నేను లోబడుట అనే దానిని చాలా లోతుగా ఈ సదస్సులలో చెప్పలేదు గాని దీని గురించి కొంచము ఇక్కడ నేర్చుకుందాం. నీవు చేయవలసిన పనులను బోధించే దైవిక పద్దతుల యొక్క సూచికగా ఉంది.

ప్రతి రోజు నీ భర్తను గౌరవించదానికి నీవు ఏమీ చేయాలి?

1. **ఆయనను పురుషుడుగా చూడండి.**

దేవుడు నీ భర్తకు కుటుంబమును నడిపించే అధికారము ఇచ్చాడు. అయితే దీనికి నీవు ఎలా సహకరించాలి? దేవుడు నిర్ణయించిన దానికి నేను అంగీకరిస్తూ గృహములో నీ అధికారమునకు సహకరించాలి అని నాకు అర్ధము అయింది అని నీ భర్తతో చెప్పాలి. భర్తగా నీకు 51% అధికారము, 51% భాద్యత కుటుంబము పట్ల దేవుడు నీకు పెట్టాడు అని చెప్పాలి. మరియు నీ భర్త నిన్ను ఎంతగానో ప్రేమిస్తున్నాడు, అవసరము అయితే మీ కోసము చనిపోతాడు కాబట్టి నీవు ఆయనకు దేవుడు ఇచ్చిన అధికారమును బట్టి గౌరవము ఇవ్వాలి. స్త్రీగా నీవు ఎంత అద్భుతమైన, శక్తిగల దానవైన, చురుకైన దనావైన, నీవు డబ్బు సంపాదించ కలిగిన దానవైన కానీ నీ భర్తకు నీవు లోబడితే దేవుడు నిర్ణయించిన విధానములో నీ కుటుంబానికి ఆశీర్వాద కారణముగా ఉంటావు.

చాలా మంది స్త్రీలు, పురుషునిగా వ్యవహరించ లేని వాడిని వివాహమాడి ఉండవచ్చు, ఒకవేళ మీ భర్త ఒక చిన్న పిల్లాడిలా లేక పాడైపోయిన యవ్వనస్తుడిలా, చంచలమైన వాడుగా ఉండవచ్చు. నాకు తెలిసిన ఒక స్త్రీ "నాకు ముగ్గురు పిల్లలు ఉన్నారు: నా కొడుకు నా కూతురు నా భర్త" అని చెప్పడం నేను విన్నాను. ఇది ఎంత సిగ్గు కరమైన సంగతి. ఒకవేళ నీవు నీ భర్తను పిల్లవాడవుగా చూస్తే అయన పిల్లవాడు గానే ప్రవర్తిస్తాడు. ఒకవేళ ఎదిగిన పురుషునిగా చూస్తే అయన పురుషుని లాగే ఉంటాడు. కాబట్టి నీ భర్తలో ఒకవేళ పురుష లక్షణములు లేకపోయినా ఆయనను పురుషునిగా నీవు

చూసినట్లయితే అయన పురుషుడుగా ప్రవర్తించడానికి కొంత సమయం పట్టవచ్చు కానీ కచ్చితంగా నీవు నమ్మినట్లుగా మారుతాడు.

**2. జ్ఞానముగా నిర్ణయం తీసుకొనుట.**

ఒకవేళ నీ భర్త గృహములో నాయకునిగా ఉంటే నాయకుని గానే నాయకత్వము వహించనిమ్ము అయితే నిర్ణయాలు అన్ని కలసి తీసుకోవాలి. దేవుడు తన కొరకు సృజించిన స్త్రీని అడగకుండా కేవలము అవివేకపు భర్త మాత్రమే నిర్ణయాన్ని తీసుకుంటాడు. ఒకవేళ ఇద్దరికి ఒక విషయంపై అనుకూలత లేనప్పుడు మాత్రమే ఎవరో ఒకరు త్వరగా నిర్ణయం తీసుకున్నప్పుడు నీవు నాయకత్వము వహిస్తున్నావు, కాబట్టి నీవు తీసుకున్న నిర్ణయానికి నేను సహకరిస్తాను అని చెప్పాలి. ఈ విధంగా నీవు చెప్పడం వలన ప్రతిసారీ నిర్ణయం తీసుకునేటప్పుడు నీ భర్త నిన్ను సంప్రదించడం నీకు ఆశ్చర్యం కలిగిస్తుంది.

ఎప్పుడైతే నిర్ణయం అన్నేటువంటిది చేయబడుతుందో, అయన తీసుకున్న నిర్ణయాన్ని బట్టి మంచి జరిగితే ప్రశంసించు చెడు జరిగితే క్షమించు. ఆ విధముగా ఇద్దరు కలిసి భవిష్యత్ కొరకు జరిగిన దానిని బట్టి పాఠములు నేర్చుకొనవలెను. జరిగిన దానిని నీవు ఆయనకు గుర్తుచేయ అవసరం లేదు గాని నీవు చెప్పినా వినకుండా తీసుకున్న నిర్ణయంను బట్టి ఇలా జరిగింది అని ఆయనకై అయన గుర్తుంచుకోనివ్వు. అయితే నీవు గుర్తించు కోవలసినది ఏమిటి అంటే “నేను చెప్పాను కదా” అని ప్రతిసారీ చెప్పకుండా ఉంటే అయన నిన్ను ఎక్కువగా ప్రేమిస్తాడు.

**3. ఆయనను నీకు హీరోగా చేసుకో.**

నీ జీవితంలో మీ గృహములో పిల్లల దగ్గర, బంధుమిత్రుల దగ్గర,ఇంకా అనేకమైన విషయాలలో నీ కొరకు చేయవలసినవి, నిన్ను అపాయము నుండి తప్పించాలని, నీకు సహాయము చేయలయాని నీ భర్త అనుకుంటాడు. కాబట్టి ఆయనను నీకు లేక నీ జీవితానికి హీరోగా చేసుకో.

మీరు అనవచ్చు ఆగండి నాకు అవసరమైనవి అన్ని నేను చేసుకోగలను! అవును మీరు చేసుకోగలరు ఎందుకు అంటే మీరు బలవంతులు, స్వతంత్రులు, జ్ఞానము కలిగినవారు, అన్ని విధాలుగా నేర్పరులు, అని నాకు తెలుసు కాని మీ గురించి మీ భర్త నీకంటే ముందుగా ఆలోచిస్తారు. నీ గురించి నీవు ఆయనకు చెప్పవలసింది ఏమి లేదు గాని ఆ విధముగా ఆయనకు లోబడుట వలన నీకు పైవాడవుగా నీ భర్తను చేసి ప్రోత్సహిస్తూ, నమ్మకం కలిపిస్తూ, అయన మీ కొరకు చేయగల పనులను చేయనిస్తూ, నీకు హీరోగా చేసుకొని అయన నీకు చేసిన దానిని బట్టి ముఖ్యముగా నీ పిల్లలకు వారి తండ్రి ఎంత పెద్ద హీరోనో వారు గుర్తించేలా నీవు చేయాలి.


©2020 Dr. Vance Hardisty

**4. సలహా కొరకు చూచుట.**

ఇది ఇప్పటికే జవాబు దొరికిన విషయము. ఇది భార్య భర్తల మధ్య సంబంధాన్ని పెంచుకునే విధానము. దీనికి జవాబు నీకు తెలిసినా గాని ఇలా గాని చేసినట్లు అయితే నీవు ఊహించని మార్పును చూడగలవు. ఇది నీకు సహాయము చేసిన చేయకపోయినా దీనిని వినడం వలన నీకు లాభం ఉంది. (సామెతలు 27:17) ఇనుము చేత ఇనుము పదునగునట్లు ఒకడు తన చెలికానికి వివేకము పుట్టించును. నీవు అయన మాట వింటూ ఆయనకు కృతజ్ఞాతలు చెబుతూ అయన ఇచ్చే సలహాలకు చేవియొగ్గుతూ ఇనుము చేతనే పదును అయ్యేలాగా నీవు చేయవలెను.

**5. ప్రేమను బాగా చూపించండి**

> ప్రార్ధన చేయుటకు మీకు సావకాశము కలుగునట్లు కొంతకాలము వరకు ఉభయుల సమ్మతి చొప్పుననే తప్ప, ఒకరినొకరు ఎడబాయకుడి. మీరు మనస్సు నిలువలేక పోయినప్పుడు సాతాను మిమ్మును శోదింపకుండునట్లు తిరిగి కలిసికొనుడి. (1 కోరింధి 7:5)

మాకు వివాహమైన రోజున నా భార్య దగ్గరకు తన స్నేహితులు వచ్చి "మేము ఒక మాట చెప్తాము దానిని పాటించమని – ప్రేమను బాగా పంచు" అని చెప్పారు. నా భార్య ఇప్పటికీ అలాగే తన ప్రేమను పంచుతూ ఉంది . ఆ విధంగా మేము మా సంతోషమును గొప్పగా పంచుకుంటూ పోతున్నాము. వివాహములో లైంగిక సంబంధం గురించి ఒక భాగం మొత్తము చేస్తే బాగుండేది కానీ ఇక్కడ మనము ఎక్కువ సమయము దాని గురించి మాట్లాడుకోము. గాని ఒక విషయం మాత్రము నిజము అది ఎంటి అంటే పురుషునికి సంబంధించి నంత వరకు ఇది శరీరికమైనది. లైంగికము ద్వారా పురుషునికి శారిరక ప్రశాంతత దొరుకుతుంది. చాలా మంది స్త్రీలకు ఈ విషయము తెలియక తమ భర్తను అర్ధం చేసుకొనుటకు కష్టపడుతూ ఉంటారు. ఏ భార్య అయితే తన భర్తకి అవసరమైన రీతిలో తన ప్రేమను పంచదో అమె తన భర్తను ప్రేమించకుండ, గౌరవించకుండ, తన భార్య దగ్గరనే తనకు దొరికే ఆనందమును తాను బిగపడుతుంది.

భార్యగా తన భర్త యొక్క లైంగిక అవసరమును గుర్తించి తన ప్రేమను సరిగా పంచుతుందో, ఆమె ఊహించని విధంగా భాహుమతులను పొందుతుంది. నీ భర్త యొక్క లైంగిక కోరికను అవసరతను గుర్తించి శారీరక మరియు భావోద్వేగ, రెండు స్థాయిల యొక్క అవసరమును తిరుస్తావో, అప్పుడు నీ భర్త నీ భావోద్వేగ అవసరాలను తన ప్రేమతో దయతో తీరుస్తాడు. ఎప్పుడైతే స్త్రీ లైంగికంగా తన భర్తకు దగ్గర అవుతుందో అప్పుడు పురుషుడు కూడా ఆ దగ్గర తనమును ఆశ్వాదిస్తాడు. ఎప్పుడయితే స్త్రీ తన భర్త శరీర అవసరమును గుర్తిస్తుందొ అప్పుడు ఆమె యొక్క భావోద్వేగ మరియు ఆత్మను బట్టబయలు చేస్తుంది. ఏ పురుషుడు అయితే తన భార్య యొక్క భావోద్వేగ మరియు ఆత్మ యొక్క అవసరాలను చూస్తాడో అయన తిరిగి తన శరీరమును సరిగా చుసుకుంటాడు.


©2020 Dr. Vance Hardisty

డాక్టర్. లౌరశ్చెల్ల సింగర్ లైంగికం అనేది శిక్ష కాదు అని చెప్పిన విషయమును నా భార్య ఇప్పటికీ గుర్తుపెట్టుకుంది. స్త్రీ తన భర్త యొక్క లైంగిక అవసరతను, ప్రేమగా తీర్చినప్పుడు ఆమె కూడా భావ ప్రాప్తిని తిరిగి పొందగలదు. ఇది మంచి సంగతి.



## భార్య ఇతరులకు ఏమి చెప్పాలి.

మీలో ఎవరైనా అడగవచ్చు ఎందుకు ఇది స్త్రీల కోసమే వ్రాసారు, పురుషులకు కాకుండా అని. అయితే ఎందుకు వ్రాసాను అంటే కొంతమంది పురుషులు వారి భార్యల గురించి వారు చేసే మంచి చెడులను మాట్లాడు కోవడం జరుగుతుంది. నిజానికి వారు అలా మాట్లాడకూడదు కానీ చాలా మంది స్త్రీలు వారి స్నేహితులతో వారి భర్తల గురించి కొంచము మాత్రమే చెపుతుంటారు. ఆ విధంగా మాట్లాడేటప్పుడు మీ మనసులో మీ భర్తల గురించి చెప్పేటప్పుడు మీరు  గుర్తుపెట్టకోవలసిన సూచనలుగా ఇవి మీకు ఉంటాయి.

ఈ భాగము చివరన కొన్ని చేయకూడనివి కూడా ఉన్నాయి. వాటిని దయచేసి పాటించడం మరచిపోవద్దు.

***<u>దైవ భక్తి గల స్త్రీ నమ్మకమైనదిగా ఉంటుంది.</u>***

నీ భర్త నీ గురించి ఎటువంటి ప్రశ్న లేకుండా నా భార్య నా గురించి మంచే ఇతరులతో చెపుతుంది అని నమ్మేవాడుగా నీవు ఉండాలి. ఒకవేళ మీకు ఏదైనా గొడవైన ఏదైనా విషయములో తప్పిపోయిన కూడా నీవు మంచిగానే అయన గురించి చెప్తావు అని నమ్మిక నీ భర్తకు నీవు కలిగించాలి. ఎందుకు అంటే నీ భర్త వారి స్నేహితులను మరల కలిసినప్పుడు నీవు ఒకవేళ చెడుగా గాని చెప్పుంటే నీ భర్త యొక్క పరువును వారి దగ్గర లేకుండా చేసిన దానవి అవుతావు. అందుకని నీవు ఇతరులతో మీ భర్త గురించి మాట్లాడినప్పుడు అయన గురించి అన్ని మంచి విషయాలే చెప్పాలి గాని చెడు విషయాలు చెప్పకూడదు.

***<u>దైవ భక్తి గల స్త్రీ భద్రత కల్పిస్తుంది.</u>***

నీవు ఇతరులతో మాట్లాడేటప్పుడు నీ భర్త నీ వాడని గుర్తు పెట్టుకోవాలి. అయన పరిపూర్ణుడు కాకపోవచ్చు కానీ తన జీవితాన్ని నీ కోసము సమర్పించిన వాడు. కాబట్టి ఆయనను రక్షించవలసిన, భద్ర పరచవలసిన, భాద్యత నీకు ఉంది. ఎవరైనా కానీ నీ భర్తను తక్కువగా చేసి చూసినప్పుడు, నీవు దయగా, ప్రేమగా, బలముగా వారిని సరిచేస్తూ నీ భర్తకు భద్రత కల్పించాలి. ఒకవేళ వారు మాట్లాడేది

 ©2020 Dr. Vance Hardisty

నిజమే అయితే నీవు వారితో ఏకీభవించి అంతకంటే గొప్పగా చేసిన విషయాలను గురించి వారితో చెప్పవలెను.

***దైవ భక్తి గల స్త్రీ అభినందిస్తుంది.***

నీ భర్త నీ కోసము, నీ పిల్లల కోసము ఏమేమి చేసాడో నీకు తెలుసు కాబట్టి అయన గురించి నీ పిల్లలకు, నీ స్నేహితులకు నీ బంధువులకు గొప్పగా చెప్పాలి.

**భార్యగా చేయకూడని పనులు**

***రెండవ ఆలోచన***

- అది ఎలా చేయాలో నీకు తెలుసు.
- నీ భర్త నీకు గిన్నెలు కడగటంలో సహాయం చేస్తున్నాడు, అయితే అది సరిగా అయన చేయడం లేదు.
- నిన్ను బయటకు తీసుకు వెళ్తున్నాడు అయితే సరైన దారిలో పోవడం లేదు.
- పిల్లలతో మాట్లాడుతున్నాడు అయితే సరిగా మాట్లాడటం లేదు.
- నీవు ఆయనను సరిచేయాలి.
- ప్రతిరోజు,
- ఇలా చేయడం వలన నీవు ఆయనను పాడుచేస్తున్నావు.

ఈ విషయాలలో నీవు నీ భర్తతో మాట్లాడి సలహా ఇవ్వ వలెను. ముఖ్యముగా నీ భర్త దగ్గర నీవు సలహా కోరినట్లు అయితే కచ్చితంగా నీవు రెండవ ఆలోచన లేకుండా సరిచేయవలసిన విషయము ఏమైనా ఉంటే పైన చెప్పిన విధముగా నీ సలహాను తెలియజేసీ సరిచేయవలేను. కడిగిన గిన్నెలు శుభ్రంగా ఉన్న లేకపోయినా నీవు నీ భర్తను నమ్ముతున్నావా, లేదు అనే విషయము నీవు ఇచ్చిన సలహాను బట్టి ఉంటుంది.

**నియంత్రణ చేయడం**

ముందుగా నీ భర్తకు చెప్పకుండా ఏదైనా చేయడం అనేది స్త్రీకంటే పురుషునికి అవమాన కరమైనది. నీవు ఒకవేళ నీ భర్తను నియంత్రణ చేయాలి అంటే మీరు ఇద్దరు ముందుగానే చర్చించుకొని మీ వ్యాపారము గాని గృహ సంబంధమైన విషయాలు గాని నువ్వు చేయాలి అని నీ భర్త కోరుకుంటూ ఉంటే అది మంచిది. అయితే నీ భర్త కంటే నీవు బాగా చేయగలవు మరియు, త్వరగా చేయగలవు అని నీ భర్తను నీవు నియంత్రించాలి అని అనుకుంటే అది నీ వివాహానికి హాని చేసేదిగా ఉంటుంది.

 ©2020 Dr. Vance Hardisty

నేను నా భార్య ఇద్దరము వ్యక్తిగతంగా నియంత్రించుకుంటాము. అది వివాహ భంధమును సరిగా ఉంచవచ్చు లేక పాడుచేయవచ్చు. అయితే మేము మాకు మధ్యలో వచ్చే ప్రతి సమస్యను కూర్చొని వాటి గురించి చర్చించుకొని పరిష్కరించుకుంటాము. మరియు దేనిని ఎవరు వారి శక్తి కొలది చేయగలరో నిర్ణయించుకొని ఆ విధానములో కొనసాగుతూ ఉంటాము. అప్పటికి సమస్య వస్తూ ఉంటే ఇద్దరమూ కలిసి దానిని నియంత్రించుకుంటాము.

## పిల్లలు

ఒకవేళ నీకు ఏదైనా ఇబ్బంది నీ భర్త ద్వారా కలిగి నప్పుడు పిల్లలను ఆయుధంగా వాడుకొని భర్తల పై ప్రయోగిస్తూ ఉండడం ఎంతో సులభంగా చేసే పని. ఎప్పుడైతే మీరు కోపంగా, వేసారిపోయినప్పుడు, బాధకు గుర్హైనప్పుడు ఇలా జరుగుతుంది. అది పిల్లల ముందు మీ భర్త యొక్క తప్పులను గురించి చెప్పడం. ఇది చాలా, మీ పిల్లల జీవితాలను మరియు మీ వివాహమును విడదీసేందుకు ఉండే భయంకరమైన చెడ్డ ఉపాయముగా ఉంటుంది. ఎప్పుడైతే నీవు ఇలా చేస్తావో నీ భర్త తనను తాను కాపాడుకోలేని విధంగా నీ భర్తను పొడిచినధానివి అవుతావు. మరియు పిల్లల ముందు నీ భర్త యొక్క తప్పులను బట్టబయలు చేయడం వలన నీ భర్తకు నీకు మధ్యలో పెద్ద అగాధము సృష్టించుకున్న దానివి అవుతావు. ఈ ప్రయాణంలో పిల్లలు కూడా గాయపడుతారు. ఎందుకు అంటే నీవు నీ భర్తను విమర్శిస్తునప్పుడు నీ పిల్లలు వారి తండ్రిని ఎలా కపాడలో వారికి తెలియదు. తద్వారా వారి తండ్రి యెడల వారికి ఉన్న గౌరవమును పాడుచేస్తుంది. ఇలా అయితేనే భర్తను నీ దారికి తెచ్చుకోవచ్చు అని నీవు అనుకుంటే ఇది జీవిత కాలపు గాయముగా మీ పిల్లల దృష్టిలో అపార్దానికి చోటు ఇచ్చిన దానవి అవుతావు.

## శరీరపు భాష

ఒకవేళ నీ భర్త నిన్ను కష్టపెట్టి ఉంటే మాటలతో కాకుండా నీ శరీరపు కదలికలతో భాదను తెలియజేయాలి అని చూస్తూ ఉంటావు. అంటే ముఖ కవళికలు, చేతులు ముడుచుకోవడం, పాదాలతో తట్టడం, శరీరమును దూరంగా ఉంచడం లాంటివి. ఇవన్నీ "నీవు భయంకరమైన భర్తవు లేక తండ్రివి" అని చెప్పేల ఉంటాయి. ఇలా చేయడము ఒక బలమైన ఆయుధము అని నీవు అనుకుంటావు, అయితే ఇది నీ వివాహము నాశనం చేసేదిగా ఉంటుంది.

## కంఠ స్వరము

దీని గురించి ఎక్కువగా చెప్పనవసరం లేదు. మీకు తెలుసు ఇది బాధాకరమైన , అవమానకరమైన, అలక్ష్యపు ఆయుధంగా కంఠ స్వరము ఉంటుంది.


©2020 Dr. Vance Hardisty

**ఇతరులకు చాడీలు చెప్పడం.**

నీ స్నేహితులకు నీ విసిగింపుల గురించి చెప్పవద్దు. అలా చెప్పడం వలన నీ భర్త యొక్క గౌరవము పోతుంది మరియు వారు దాని గురించి మాట్లాడకుండా ఉండరు. నీవు చెప్పే ఫిర్యాదులు నీ ద్వారా బయటకు ఊదబడి, నీవు అప్పటి పరిస్తిని బట్టి నీ స్నేహితులకు చెప్పిన వాటిని గాలిలొ వారి ద్వారా ఇతరా స్నేహితులకు చేరుతుంటాయి. అప్పుడు వారు వారి స్నేహితులకు చెప్తారు అలా మీ భర్త యొక్క గౌరవాన్ని ఎప్పటికీ బాగు చేయలేని గాయములుగా చెస్తుంది. ఇందు నిమిత్తమే చాడీలు చెప్పడము దేవుడు ద్వేషిస్తూ ఉన్నాడు. “నీ భర్తకు నీకు మధ్యలో గొడవ జరిగింది అని నీవు నీ స్నేహితులకు చెపితే తరువాత వారములో నీ సంఘములో వారు నీ భర్త నిన్ను కొట్టి ఇంటినుండి బయటకు గెంటేసాడు అని అనుకుంటారు”. ఇది ఒక పాత సామెత.

చివరిగా మీలో కొంతమందికి పురుష స్నేహితులు మీరు పనిచేసే దగ్గర ఒకవేళ ఉంటే ఎప్పుడు కూడా వారితో నీకు నీ భర్తకు ఉన్న సమస్య గురించి బయటపెట్టవద్దు. వారు వినాల్సిన విషయాలు కేవలము నీ భర్త యొక్క మంచిసే కానీ చెడును కాదు.

## గౌరవము యొక్క ఫలితము.

1. నీ భర్త అత్యంత బలవంతుడుగా దృడ నిశ్చయము గలవాడుగా తయారువుతాడు.
2. అయన తన పురుషత్వములో ఆదరణను పొందుతుంటాడు, ఒకవేళ అయన ఈ సదస్సుకు హాజరుఅయ్యి ఉంటే భర్తగా తాను దయగా ఉండడము, ప్రేమను ఫంచె విషయాలపై తన మనసును ఉంచుతాడు.
3. నీవు అయన గురించి చూసుకుంటావు కాబట్టి అయన తన అహమును కాపాడు కొనుటలో మరియు తాను ఇంటికి నాయకుడు అనే విషయములో ఎప్పటికి బాధ పడడు.
4. నీవు నీ భర్తను గౌరవించే, ఇష్టపడే, ప్రోత్సహించే మరియు ప్రేమించే విధానమును బట్టి ఆ విధంగా నీ కొరకు ఉండటానికి ప్రయత్నిస్తాడు.

## షరతులు

***నిందించడం*** - నిందించడం అనేది ఎప్పటికీ సరిచేయ లేనిది. కాబట్టి, నీవు గాని నీ పిల్లలు గాని శారీరకంగా లేక భావోద్వేగ పూరితంగా నీ భర్తను నిందించక కూర్చొని మాట్లాడుకొని సహాయము చేసే భద్రపరిచే విధానమును వెతకవలేను.

 ©2020 Dr. Vance Hardisty

***వ్యభిచారము- .*** ఒకవేళ నీ భర్త మీ వివాహ బంధమును పాడు చేసి ఉంటే నీకు రెండు దైవ సంబంధమైన అవకాశాలు ఉన్నాయి. ఒకటి నీ వివాహమును తిరిగి కట్టుకోవడం లేక రెండవది విడాకులు తీసుకొని విడిపోవడం.

***సలహా-*** వివాహములలో సమస్యలు నిందలు లాంటివి సర్వ సాదారణముగా వస్తుంటాయి. అయిన గాని మీరు వాటికి పరిష్కారము కనుగోనలేరు, అయితే నీకు ఉన్న సమస్యలను బట్టి నీ స్నేహితులతో ఫిర్యాదులు చేయక పెద్దలతో మాట్లాడి నీకంటే విశ్వాసంలో ముందంజలో ఉన్న స్త్రీలతో కూడా మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలి. నీకు నిజముగా సమస్యకు పరిష్కారం కావాలి అంటే పైచెప్పిన విధంగా చేయాలి గాని నీ భర్త యొక్క తప్పులను సమాజానికి తెలిసేలా చెప్పకూడదు.

***నిర్లక్ష్యం*** - ఇక్కడ నేను నీకు జరిగిన నిర్లక్ష్యం గురించి మాట్లాడం లేదు గాని నీవు నీ భర్తను నిర్లక్ష్యం చేసేదాన్ని గురించి మాట్లాడుతూ ఉన్నాను. ఒకవేళ ఇప్పటికీ సంవత్సరాలుగా నీవు భర్తను గౌరవించి ఉండకపోతే ఇప్పుడు నీవు గౌరవించాలి అని నిర్ణయించుకుంటే దానికి అయన స్పందించాలి అని తిరిగి కొరుకోవద్దు. నీవు నిజంగా మారవూ అని నిన్ను పూర్తిగా నమ్మే వరకు నీవు గౌరవిస్తూ ఉండాలి. మరియు ఆయనకు అవసరమైనవన్ని ఇస్తూ, అన్నిటి కంటే పైగా ఉంచుతూ ఉంటే, నీ మీద అయన యొక్క నమ్మకాన్ని పొందుకుంటావు. అప్పుడు నీవు ఆయనకు ఇచ్చిన వాటి అన్నిటికి నీకు అవసరమైన రీతిలో తిరిగి అయన నుండి పొందుకుంటావు.

## ప్రభావితమైన సంభాషణ

ఈ ఘర్షణను ఎలా తట్టుకోవాలో అనే అంశంపై సంపూర్ణమైన భాగము నా దగ్గర ఉంది. అయితే ముఖ్యమైన విషయాలను మాత్రమే ఇందులో మనము చూస్తాము.

వాక్యము: అటువలెనే పురుషులారా, జీవమను కృపావరములో మీ భార్యలు మీతో పాలివారైయున్నారని యెరిగి, ఎక్కువ బలహీనమైన ఘటమని భార్యను సన్మానించి, మీ ప్రార్థనలకు అభ్యంతరము కలుగ కుండునట్లు, జ్ఞానము చొప్పున వారితో కాపురము చేయుడి. (1 పేతురు 3:7)

అయన సృజించిన వాడు ఆదినుండి వారిని పురుషునిగా స్త్రినిగాను సృజించెననీయు, ఇందు నిమిత్తము పురుషుడు తల్లితండ్రులను విడిచి తన భార్యను హత్తుకొనును, వారిద్దరును ఏకశరిరముగా ఉందురని చెప్పే ననియు మీరు చదువలేదా? (మత్తయి 19:4-5)

 ©2020 Dr. Vance Hardisty

ఇది మన అందరికీ తెలిసినదే కాబట్టి దీనిని గురించి మరి యొకసారి చూస్తున్నాము. స్త్రీకి పురుషునికి మధ్య చాలా తేడా ఉంది. ఈ ప్రక్రియ గురించి వారు ఆలోచన చేసి లోకమును క్రొత్తగా చూస్తారు. అయితే అదే విధముగా ఈ భార్య భర్తల యొక్క సంభాషణ ప్రక్రియ కూడా ఉంటుంది.

సంఘ కాపరులుగా సంభాషణ యొక్క పునాదులు మీకు తెలుసు. కాబట్టి ఆ పునాదులను మీ శ్రోతలకే కాదు మీ భార్య భర్తలు ఇరువురికి కూడా వర్తిస్తుంది.

**సంభాషణ యొక్క ఉద్దేశ్యము?**

ఇది విని అర్దం చేసుకోడానికి చాలా సర్వ సాధారణముగా ఉంటుంది. ఇవి రెండు లేకుండా ఏది జరుగదు. ఇది విని అర్దం చేసుకున్న తరువాత మీరు ఇంకా ఏమైనా విషయాలు దీనికి తోడు కలపాలి అనిపిస్తే కలపవచ్చు.

**పని**

సంఘ కపారులముగా మనము, మన సంఘములో నున్న కొందరు చదువులేని వారు, తప్పిపోయిన వారు, బీదలు, ఐశ్వర్య వంతులు మరియు పాపులు ఈ విధంగా రకరకాల నేపథ్యలనుండి వచ్చిన వారు ఉంటారు గనుక వారితో కొంత దయతో మాట్లాడుతాము. ఎందుకు అంటే మనము వారిని అర్దం చేసుకోవాలి కాబట్టి. వారితో మాట్లాడేటప్పుడు వారి విను స్థితిని బట్టి మన యొక్క సంభాషణను మాటలను కంఠస్వరం వారికి అనుకూలముగా సంఘములో కూర్చున్న వారికి క్రీస్తుని తెలుసుకోవలసిన అవసరము ఉన్న దానిని బట్టి, వారు దేవునికి దగ్గరగా నడచులాగున మనము వారితో సంభాషిస్తాము.

మరి మన జీవిత భాగస్వాములతో సంభాషించడానికి దయకలిగి నూతన సత్యములను నూతన ఆలోచనలను వారితో పంచుకోవడానికి సమయము వెచ్చిస్తున్నామా?

 ©2020 Dr. Vance Hardisty

**సమస్య**

నిజానికి సమస్యతోనే  మనము ఎప్పుడు అగిపోతాము. మనకి అప్పటికే తెలిసిన పనుల ద్వారా మన పరిస్తితులను సరిచేసుకోము వాటిని మన పరిస్తితులకు అన్వయించుకోము. తరచుగా దంపతులు ఇద్దరు ఒకరిని ఒకరు ఆరోపణలు చేసుకుంటూ అర్థం చేసుకోవలసిన విధానములో అర్థం చేసుకోరు. అయితే అది సంభాషణ యొక్క పునాదుల ప్రకారముగ సంభాషించుకొకపోవడమే కారణముగా కనబడుతుంది. ఇక్కడ కొన్ని మనము చేసే తప్పిదాలను చూద్దాము.

***ఊహలు* - .** మనము మన భాగస్వామి మనలని అర్థం చేసుకోవాలి  అప్పుడే మనం అర్థం చేసుకోవాలి అని అనుకుంటాము. అయితే ఇది నిజాయితీగా  చేస్తున్న తప్పు. నీవు ఎవరితో అయిన సంవత్సరాలుగా జీవిస్తూంటే వారిని గురించి నీకు తెలిసి ఉంటుంది. ఎప్పుడైతే నీవు సరైన విధానములో సంభాషణ చేయడం లేదనే విషయానికి వస్తే నీవు నీ భాగస్వామిని వారి భావోద్వేగాలను ఆలోచనలను నిజముగా అర్థం చేసుకున్నావో లేదో సరిచేసి చూసుకొనవలెను.

***సిద్ధపాటు* -** నా భార్య నా జీవిత భాగస్వామి కాబట్టి, ఒకరిని ఒకరం అర్థం చేసుకుంటాము అని అనుకుంటాం. కాబట్టి సంభాషించడానికి ఏమి సిద్ధపాటు చేసుకొము. దానికి ఫలితముగా ఆమె లేక అయన ఏ పరిస్థితులలో గుండా పోతున్నారో వారి భావోద్వేగాలు ఎలా ఉన్నాయో వారి భయాలు మరియు బాదలు మొదలగునవి మనకి తెలియవు.

***భావోద్వేగాలు లేక అనుభూతుల* -.** మనము మన జీవిత భాగస్వామి మీద కొప్పపడిన లేక చిరాకు పడిన వారితో మామూలుగా గడిపే సమయము కంటే తక్కువ సమయము ఏదో ఒక బయట వ్యక్తితో మాట్లాడుతున్నట్లు అంటాము. మన మాటలు కఠినమైనవిగా ఉంటాయి. మన గురించి మనము ఆలోచించుకుంటాము. జీవితాంతము మనతో ఉండడానికి మనము ప్రేమతో వాగ్దానము చేసిన ఎదుటి వ్యక్తి గురించి ఆలోచన చేయము.

***కేంద్రీకృతం*.-** మనము ఎదుటి వ్యక్తి అవసరాలను పట్టించుకోకుండ మన గురించి మన అవసరాల గురించి చూసుకుంటాము. పురుషులారా మీ భార్యలకు మీ ప్రేమ కావాలి. ఆమె మిమల్ని గౌరవించాకుండ ఉండడానికి ప్రయత్నం చేయడం లేదు. స్త్రీలరా మీ భర్తకు గౌరవం కావాలి, వారు మిమ్ముకను ప్రేమించకుండా ఉండడానికి చూడడం లేదు. అయితే అది కేవలము బాధ మరియు చిరాకుల వలననే వస్తుంది.

ఈ తప్పిదములను దుష్టుడు ఆయుధముగా వాడుకొని మీ పరిచర్యలు శాసిస్తూ, గాయపరుస్తు, ఎదుగుదల లేకుండా చేస్తున్నాడు. దయలేని ప్రేమలేని, దీర్ఘశాంతము లేని, మంచితనము లేని, దైవసేవకునిగా దైవసేవకురలిగా, జీవిత భాగస్వామిగా, స్త్రీ పురుషులు గా, మీ


©2020 Dr. Vance Hardisty

సంఘమునకు మొట్ట మొదట సారి వచ్చిన వారి దృష్టిలో మీరు మిగిలిపోకుండా ఈ తప్పిదములు మీ మధ్యలోకి రాకుండా చుచుకొనుడి.

**పరిష్కారము**

1. ఆగండి. నిజముగా ఆగండి. మీరు కోపములో లేక చిరాకులో ఉన్నపుడు మాట్లాడటానికి ప్రయత్నించవద్దు.
2. *ఆలోచించి మరియు ప్రార్థించండి.*
3. మీ *భాగస్వామి మీద మనసు పెట్టండి* .ప్రభావితమైన సంభాషణ ఎదుటి వ్యక్తి యొక్క అవసరాల మీద ఆధారపడి ఉంటుంది. ఆ అవసరాలను తీర్చు నిమ్మిత్తము వారి భావాలను అర్ధం చేసుకొని నీవు చెప్పినది వారు ఎలా తీసుకుంటారో ఆలోచించి చేయాలి. ప్రతి ఒక్కరికి ఎదుటి వారు ఏమి చెప్తారో దానిని గుర్తించడం భాధ్యతై ఉన్నది. భర్త యొక్క సంభాషణ, అయనకు గౌరవముతో కూడి ఉంటుంది. భార్య యొక్క సంభాషణ ఆమెకు ప్రేమ కొరకైన అవసరతతో కూడి ఉంటుంది.

ఎప్పుడైతే పరిస్థితులు తారు మారు అవుతాయో అప్పుడు ఎవరో ఒకరు తగ్గించుకొని వెనక అడుగు వేసి పరిపక్వతలో ఉండి “నన్ను క్షమించు నేను నిన్ను కావాలి అని భాదపెట్టలేదు”. నేను ఏమి చెప్పాలి అనుకున్నానో అది చెప్పలేక నేను చెప్పే విధానము నిన్ను భాదపరిచిందా” అని అడుగవలెను.

**సంభాషణలో పురుషుల యొక్క వైఫల్యం**

స్త్రీలరా, పురుషులు సాదారణముగా స్త్రీల వలె వాస్తవం దాచి మాట్లాడరు గాని ఏది చెప్పాలి సరిగా అదే చెప్తారు. కాబట్టి వారితో మాట్లాడేటప్పుడు సరిగా ఏది దాచుకోకుండా మీకు ఏది కావాలో అది అది చెప్పాలి. అలా ఎప్పుడైతే ప్రేమగా సరియైన శరీరపు భాషతో, సరియైన స్వరముతో చెప్తావో అది మీరు మీ పురుషులను గౌరవించినట్లు అర్ధాన్ని ఇస్తుంది మరియు పురుషులు మిమ్ములను ఎంతగానో మెచ్చుకుంటారు.

ఒకవేళ పురుషుడు “నేను ఎలా కనబడుతునన్నాను” అని అడుగుతున్నాడు అంటే అయన “చాలా బాగున్నాడు అని, నువ్వు నాతో ఉన్నావు అని అందరికీ తెలుసు. ఆ విధంగా అందరికీ నిన్ను నేను చూపించవచ్చు అని సరిగా చెప్తే వినాలి అనుకుంటాడు.

ఒకవేళ పురుషుడు తన ప్రసంగం తరువాత నేను” ఎలా ప్రసంగించాను”? అని అడిగితే. “నేను నిన్ను బట్టి చాలా సంతోషిస్తున్నాను, బాగా చెప్పారు! లేక నువ్వు బాగా చెప్పావు గాని ఆ మూడవ పాయింట్ అంత బాగా రాలేదు గాని అంతకు మించి మిగిలినది అంతా బాగానే ఉంది” అని ఉన్నది


©2020 Dr. Vance Hardisty

ఉన్నట్లు చెప్పాలి. మీరు రెండవ భాగములో చూచినట్లు అయితే మీరు చెప్పినదానికి రెండు విధాలైన వివరణ మీ భర్త కోరకైన గౌరవముతో నిండి యున్నది.

మీ జవాబు కోసము కొంత మంది పురుషులు సరిచేసుకోవడానికి ప్రశ్నలు అడుగుతూ ఉంటారు, ఆ విధంగా మీరు మీ సంభాషణ ప్రక్రియ మొదలు పెట్టవచ్చు.

**సంభాషణలో స్త్రీల యొక్క వైఫల్యం.**

పురుషులరా, స్త్రీలకు వారిపై మీకున్న ప్రేమ అంతా మీ మాటలలో కనబడాలి అని కోరుకుంటారు. అంటే నీవు ఎప్పుడు కూడా మీ మాటలు నిజాలుగా వారికొరకే అన్నట్టుగా, కష్టమైన విషయం కూడా వారికి అర్ధమవు రీతిలో వారు తప్ప ఇంకెవరూ లేరు అన్నట్టుగా మీరు చెప్పే మాటల విధానము ఉండాలి. మీరు నిజాన్ని వారికి చెప్పేటప్పుడు మీ మాటలు ప్రేమతో పెర్చబడిన విధంగా ఉండాలి. మరియు ఏదైతే చెప్తునారో అదే అర్ధం అందులో ఉండేలాగా చూసుకోవాలి. కొన్ని సార్లు ఇలా చెప్పడానికి కొంత సమయము పడుతుంది అయిన కూడా నీవు చెప్పాలి అనుకునేది స్పష్టముగా ఉంటుంది. మీ భార్య మరల మరల మీరు చెప్తే వినాలి అని కోరుకుంటూ ఉంటుంది. నీవు చెప్పే ప్రతి మాట యొక్క స్వరము, శరీరపు భాష ఆమెను ప్రేమిస్తున్నాను అని చెప్పేదిగా ఉండాలి.

స్త్రీలు కూడా "నేను ఎలా కనబడుతునన్నాను?" అని అడిగినప్పుడు . మీ జవాబు నేను నిన్ను చూసిన దినముకంటే ఇప్పుడు చాలా అందముగా ఉన్నావు, ఈ చీర మరియు రంగు నీకు సరిగ్గా నొప్పింది. ఇతర స్త్రీలు నీ గురించి నువ్వు అద్భుతంగా ఉన్నావు అని అనుకుంటారు. మరియు నీవు నా భార్య అని అందరూ అనుకునేలా నీవు ఎప్పుడు నా పక్కనే ఉండు" అనేలా ఉండాలి. అప్పుడు ఆమె"నిజంగా నీవు అలా అనుకుంటూన్నావా?" అని అడుగుతుంది .సగటు పురుషుడు "నేను అప్పుడే చెప్పాను గదా?" అని అంటాడు. కానీ తెలివైన పురుషుడు "ఓ కచ్చితంగా! ఈ చీర నీకు చాలా భ్రమ్మాండంగా ఉంది మరియు పొగుడుతూ నేను ఎంతో ఆశీర్వాద వంతుడను అని అంటాడు". అప్పుడు ఆమె "ఓ ఊరకనే అలా చెప్తున్నావు" అని అంటుంది. కానీ పురుషుడు అంటాడు లేదు నా ప్రియ సఖి నేను నిజంగానే చెప్తున్నాను నీవు అద్భుతంగా ఉన్నావు మరియు రోజు రోజుకి నేను నీ ప్రేమలో పడిపోతున్నాను అని చెప్తాడు. ఇలా కొంత సంభాషణ జరిగిన తరువాత అక్కడ నుండి వెళ్ళిపోవడానికి మీరు సిదపడుతారు.

స్త్రీ ఏదైనా ఒక ప్రదర్శన చేసిన తరువాత "నేను ఎలా చేశాను?" అని అడిగితే, తెలివైన పురుషుడు బంగారం "నేను నిన్ను ఎంతగానో ప్రేమిస్తున్నాను ఈరోజు అలా చాలా గొప్ప పని చేసావు!" అని అంటాడు. అప్పుడు ఆమె "నిజంగా? ఏమి మంచి పని చేశాను అని అనిపించింది నీకు?" అని అంటుంది. అప్పుడు తెలివైన పురుషుడు " నీ ప్రదర్శనలో మొదటి భాగములో నీవు ఒక చిన్న పిల్లను గురించి మాట్లాడిన విషయము నాకు చాలా నచ్చింది. అయితే ఎఫేసీ 3వ అధ్యాయములో మూడవ పాయింట్ ప్రేక్షకులకు బాగా చేరింది". అప్పుడు ఆమె అవునా నిజమా "నీకు ఎలా తెలుసు?" అని అంటుంది అప్పుడు తెలివైన పురుషుడు " నేను ఒక సహోదరీ నీవు చెప్తున్న విషయాలు రాసుకోవడం

మరియు తన భర్త వైపు చూసి తల ఊపడము, ఇంక్కొక సహోదరుడు నీవు చెప్పే దానికి బాగుంది అని నవ్వడము నేను చూసాను" అని చెప్తాడు.

ఈ విధంగా ఈ సంభాషణ ఒక 15 నిమిషాలు కొనసాగుతుంది. పురుషులరా, వారి సంభాషణలో ప్రతిదీ వివరణగా చూసాము కదా. సరిగ్గా ఇలాగే స్త్రీల యొక్క సంభాషణ ఉంటుంది. కాబట్టి పురుషులరా, వారికి కావలసినది ఏమిటో తెలుసుకోవడం, దానిని తెచ్చి ఇవ్వడం నీ భాద్యత.

**సంభాషణ యొక్క అవసరతలు**

మీ భాగస్వామికి సరిపోయే విషయాలను సంభాషణ యొక్క అవసరాలను మీకు ఇవ్వబోతున్నాను. నీవు ఈ విధంగా మాట్లాడే ప్రతిసారీ, చాలా త్వరగా, నీవు అలా ఎప్పటికీ ఆలోచన చేయలేవు, అనే విధంగా మీ సంభాషణ ఉంటే మీ భార్య భర్తల ఇద్దరి మధ్యలో ఉన్న అపార్ధములను తీసివేసుకొని మీ వివాహమును సరిచేసుకోవడానికి ఇది ఉపయోగ పడుతుంది.

1. **నీ భాగస్వామి గురించి తెలుసుకోండి.**

***పరిశోధన.***- ఆమెకు లేదా ఆయనకు ఏది ఇష్టమో తెలుసుకోవడానికి ప్రయత్నించండి. మీ భాగస్వామి ఏది ఆలోచిస్తుందో ఏది ముఖ్యమో తెలుసుకోవడానికి ప్రయత్నం చేయాలి గాని ప్రశ్నలు లాంటివి అడిగి వారి ద్వారా వారి ఇష్టాలను, వారి ఆహారపు అలవాట్లను, వారికి ఇష్టమైన సంగీతము, వారి అనుదిన పనులు, రంగులు, ప్రదేశాలు, తెలుసుకోవడానికి ప్రయత్నించకుండా నీ భాగస్వామి గురించిన నైపుణ్యతను, సాధించాలి.

***విను***. నీ భాగస్వామికి ఏవి నచ్చుతాయి ఎది ముఖ్యమో నీకు చెప్పవచ్చు లేక మీ చుట్టూ ఉండే వారికి చెప్తూ ఉండవచ్చు అయితే ఆమె చెప్పునది కేవలము పెండ్లి చేసుకున్నావు కాబట్టి వారు చెప్పునది వినాలని అనుకోకుండా వారు చెప్పేది నిజము కాబట్టి వినాలి. ఇదే నీవు దేవుని యెదుట పెద్దల యెదుట నేను నిన్ను ప్రేమిస్తాను అని ప్రమాణము చేశారు కాబట్టి వారు చెప్పు వారి హృదయములో ఆలోచనలను వారికి దగ్గరగా వెళ్లి వినవలెను.

***వారు ఏ భాషను ఉపయోగిస్తారు?.*** ఇది ఎదో అన్య భాషా కాదు అని చాలా మంది చెప్పడము వింటూ ఉంటాము. ఏదైనా ఒక విషయము గురించి సమయము వెచ్చిస్తారా? అప్పటికి అప్పుడే సూటిగా విషయము దగ్గరకు వస్తారా? స్త్రీ పురుషుల యొక్క సంభాషణ ఎలా ఉంటుందో నేను గమనించాను అయితే అది 100% సరియినది కాదు. అయితే మీ భాగస్వామి ఎలా మీతో సంభాషించాలి అని కోరుకుంటారో మీరు కనుగొనాలి. దైవ సంబంధమైన మరియు మహిమాయుతమైన వివాహానికి 11 మెట్లు అనే ఈ వివాహము యొక్క పూర్తి సదస్సులో మీ భాగస్వాముల ప్రేమ సంభాషణలు ఎలా ఉండాలో వివరముగా చెప్పాను.

 ©2020 Dr. Vance Hardisty

***నీవు ఏది చెప్పాలి అనుకుంటున్నావో తెలుసుకొనుట***. నీవు ఒకవేళ ముఖ్యమైన విషయము మాట్లాడాలి అనుకుంటూ ఉంటే ఒకవేళ అది నీ భాగస్వామి నిన్ను విసిగించిన సంగతి కావచ్చు అయితే నీవు ఆమెతో మాట్లాడునప్పుడు నీవు మాట్లాడునది నీ భాగస్వామి వినునట్లు మీ సంభాషణ యొక్క ఉద్దేశ్యం ఏమిటో? ముందు తెలుసుకొనుము.నీవు చెప్పేది నీ భార్య కేవలము వినాలి అనుకుంటున్నావా లేక నీ భర్త చేసేది మార్చుకోవాలి అనుకుంటున్నావా? అనేది మీ సంభాషణ యొక్క ఉద్దేశ్యము ఎలా మాట్లాడాలి, ఏమి మాట్లాడాలి అనేది ఆధారపడి ఉంటుంది.

***సమయానుకూలంగా మాట్లాడుట***. చాలా సమయాలు మీ భాగస్వామి మీతో బాగా మాట్లాడే సమయాలే ఉంటాయి. అయితే కొన్ని సార్లు మాత్రము వారు కోపములో చిరాకులో ఏదో పనిలో నిమగ్నమై అలసి పోయి ఆకలి తోనో లేక ఇంకేదో కారణము చేత మీరు చెప్పే మాట వినే స్థితిలో ఉండరు. నీవు బయటికి లేక చర్చికి వెళ్తూ తలుపు దగ్గర నిలుబడి ముఖ్యమైన విషయము గురించి మాట్లాడకూడదు. ఇలా చేయడం చాలా మందికి అలవాటుగా ఉండవచ్చు, గాని ఇలా అసందర్భంగా మాట్లాడే విధానము వలన నీ భాగస్వామి యొక్క భావోద్వేగాలు గాయపడే పరిస్థితి రావచ్చు మరియు మీరు చేయాలి అనుకున్నా పనులు సరిగా చేసుకోలేక పోవచ్చు.

**2. అశబ్దాలను గుర్తించుట.**

దంపతులుగా మనము మాట్లాడినప్పుడు మన శబ్దము ఎలా ఉంది అని గమనించకుండా మాట్లాడుతాము. అయితే మీరు చెప్పే మాటల కంటే శబ్దము ఎక్కువగా సంభాషిసస్తుంది. మీ భాగస్వామి యొక్క అశబ్దము మీరు చెప్పుచున్నది వింటున్నారా లేదా అనేది తెలియజేస్తుంది.

***శరీరము*** -. కాలు మీద కాలు వేసుకుని చేతులు ముడుచుకొని కూర్చోడం అంటే వారు వినడానికి సిద్ధంగా లేరు అని అర్ధము. అని మనందరికీ తెలుసు. అయితే మీ కళ్ళు ఎక్కడో చూస్తూ ఉన్నట్లు ఉంటే? అంటే వారికి ఏమి చెప్పాలి అని లేదు మరియు వినాలి అని కూడా లేదు అని అర్ధము. అయిన మనము చెప్తూనే ఉంటే ఏమి ఉపయోగం ఉండదు అని తెలుసుకోవాలి.

**స్వరము** -. మన కంఠస్వరములో ప్రేమ, కరుణ, అవమానము, చిరాకు లాంటివి అన్ని కలిసి మనము చెప్పాలి అనుకునే మాటలు నిండి ఉంటాయి.


©2020 Dr. Vance Hardisty

## రచనలు ఉదహరించబడిన పేజీ

## Works Cited


Eggerichs, Emerson. "About Us" Love and Respect, loveandrespect.com/about-us. Accessed 3 June 2020.

Eggerichs, Emerson. Love and Respect. Thomas Nelson, 2004.

Gottman, John Ph.D. Why Marriages Succeed or Fail: and How You Can Make Yours Last. Simon & Schuster, 1995.

Guzik, David. "1 Peter 3 – Submission And Suffering" Enduring Word, enduringword.com/bible-commentary/1-peter-3/. Accessed 3 June 2020

LaPierre, Scott. Marriage God's Way. Charis Family Publishing, 2016.



©2020 Dr. Vance Hardisty

We pray that this publication has been a blessing to you.

Please visit our website, www.vancehardisty.com. Here you will find other helpful teaching materials on marriage, family, parenting, and godly living.

 ©2020 Dr. Vance Hardisty